ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం 06.01.2026 | సంపుటి :12 సంచిక : 168 | పేజీలు :12 వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370
హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్








# మధ్యవర్తిత్వంతో ముందుకెళ్లండి

- పోలవరం - నల్లమల సాగర్‌పై సుప్రీంలో వాదనలు
- విచారణ 12కి వాయిదా వేసిన ధర్మాసనం
- అందరి అభిప్రాయాలతోనే విచారణ కొనసాగిస్తాం:సీజేఐ

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**పోలవరం – నల్లమల సాగర్ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఏపీ ఉల్లంఘనలకు పాల్పడటానికి సిద్ధమైందనేది ఆరోపణ అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. కమిటీ ఏర్పాటు చేశారని మీరే చెబుతున్నారని, అన్ని విషయాలపై నివేదిక ఇవ్వనీయండని తెలంగాణ తరఫు న్యాయవాది అభిషేక్ సింఘ్వీకి సుప్రీంకోర్టు సూచించింది. సివిల్ సూట్‌లో జోక్యం చేసుకుని నిలుపుదల చేసే అధికారం సుప్రీంకోర్టుకు ఉందా? అని సీజేఐ ప్రశ్నించారు. ఈ సందర్భంగా తమకు మధ్యంతర ఉపశమనం కల్పించాలని సింఘ్వీ కోరారు. "ఏపీ ప్రభుత్వం వరద జలాలే వాడుకుంటామని చెబుతోంది. కేటాయింపులకు విరుద్ధంగా నీటి వినియోగం సాధ్యపడదు. ఇందుకు సంబంధించి అనేక విషయాలు ముడిపడి ఉంటాయి. విభజన తర్వాత కొత్తగా ఏర్పడిన రాష్ట్రం తెలంగాణ. ప్రాజెక్టులు అన్నీ ఇప్పుడు నిర్మాణంలో ఉన్నాయి. పిటిషన్ దాఖలు తర్వాత కేంద్రం కమిటీని నియమించింది" అని సింఘ్వీ వాదనలు వినిపించారు. ఏపీ కేవలం ప్రాజెక్టు నివేదిక కోసమే టెండర్లు పిలవాలని చూస్తోందని సీజేఐ అన్నారు. జాతీయ ప్రాజెక్టుల విషయంలో కేంద్రానికి న్యాయ పరిధి ఉంటుందన్నారు. మధ్యవర్తిత్వం ద్వారా ఎందుకు పరిష్కరించుకోకూడదని సూచించారు.


### అభ్యంతరం ఎందుకు?

ఆంధ్రప్రదేశ్ తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. "భవిష్యత్తులో చేపట్టే ప్రాజెక్టు నివేదికపై అభ్యంతరం ఏంటి? నా ఇల్లు – నేను కట్టుకోవాలనుకుంటే మీకు అభ్యంతరం ఏంటి? నా భూభాగంలో చేపట్టే ప్రాజెక్టు నివేదిక తయారు చేసుకుంటే అభ్యంతరం ఎందుకో? సీమలో కరవు ప్రాంతానికి నీటిని తీసుకెళ్లడానికే ప్రాజెక్టు ప్రతిపాదన. ఎక్కడా.. ఏ ఉత్తర్వులు, తీర్పులు ఉల్లంఘనలు ఈ ప్రాజెక్టులో లేవు" అని రోహత్గి వాదించారు. పరివాహక ప్రాంత రాష్ట్రాల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని

మిగతా 2లో..

## కలిసిమెలిసి ముందుకు సాగాలి

- ఏపీ, తెలంగాణ మధ్య విభేదాలు సరికాదు
- కాళేశ్వరం కట్టినా మేమెప్పుడూ అడ్డుచెప్పలేదు
- ఎన్టీఆర్ వచ్చాకనే ముఖ్యమైన ప్రాజెక్టులు వచ్చాయి
- వృథా జలాలను ఒడిసిపట్టి ఉపయోగిస్తేనే మేలు
- కల్వకుర్తి లిఫ్ట్, ఏఎమ్మార్ ఎత్తిపోతల, నెట్టెంపాడు నేనే పూర్తి చేశా
- ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు వెల్లడి



2లో..



## ఆర్టీసీ బస్సులో సీఎం

సీఎం రేవంత్ రెడ్డి ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. శాసనసభ సమావేశాల అనంతరం అసెంబ్లీ నుంచి బంజారాహిల్స్‌లోని ప్రసాద్ ల్యాబ్స్ వరకు మంత్రులతో కలిసి ఆయన బస్సులో ప్రయాణం చేశారు. ప్రసాద్ ల్యాబ్స్‌లో ప్రత్యేకంగా ప్రదర్శించిన 'ఫులే' సినిమాను మంత్రులు, సీనియర్ నేతలతో కలిసి సీఎం వీక్షించారు.

## గోదావరి నీటివాటా
# మా జన్మహక్కు

### మా హక్కుల కోసం అన్ని ఫోరమ్‌లలో నిలదీస్తాం

- పోలవరం-నల్లమలను ముమ్మాటికీ అడ్డుకుంటాం
- గోదావరి జల వివాద ట్రిబ్యునల్ నిబంధనలను ఉల్లంఘించడమే
- సీడబ్ల్యూసీ, జీఆర్ఎంబీ,పర్యావరణ, అటవీ, కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖలకు లేఖలు రాశాం
- హరీశ్‌రావు చూపించిన లేఖను సీడబ్ల్యూసీ ఆమోదించలేదు
- శాసనసభలో జరిగిన మీడియా చిట్-చాట్ కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్(జనంసాక్షి):**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఎట్టి పరిస్థితుల్లోను అంగీకరించే ప్రసక్తేలేదని, ఖచ్చితంగా అడ్డుకుని తీరుతామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తేల్చిచెప్పారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదనలు ముమ్మాటికి గోదావరి జల వివాద ట్రిబ్యునల్ 1980 అవార్డ్ తో పాటు అంతరాష్ట్ర జల నిబంధనలు ఉల్లంఘించడమే నని ఆయన స్పష్టం చేశారు.సోమవారం రోజున ఆయన రాష్ట్ర శాసనసభలో జరిగిన మీడియా చిట్-చాట్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమిస్తూ మాజీ మంత్రి హరీష్ రావు చూపిస్తున్న లేఖ సి.డబ్ల్యూ.సి అంతర్గతంగా సమాచారం కోసం పంపిన లేఖ మాత్రమే నని,ఎంత మాత్రం సి.డబ్ల్యు.సి ఆమోదించినట్లు కాదని ఆయన స్పష్టం చేశారు.తెలంగాణా రాష్ట్ర జల హక్కులపై ప్రజల్లో గందరగోళం సృష్టించేందుకు బి.ఆర్.ఎస్ పార్టీ పూనుకుందని ఆ పార్టీ నాయకులు చేస్తున్న ఆరోపణలు అర్ధరహితమని ఆయన కొట్టి పారేశారు.

మిగతా 2లో..

## సభ పెట్టుమన్నదీ మీరే..
# పారిపోయిందీ మీరే

- బీఆర్ఎస్ బహిష్కరణపై మంత్రి శ్రీధర్‌బాబు ఎద్దేవా.. నిలదీస్తామని చెప్పి.. సభ నుంచి జారుకున్నారు
- ముఖ్యమైన అంశాలపై చర్చల సమయంలో బీఆర్ఎస్ సభ్యుల గైర్హాజరీ సరికాదు: మంత్రి శ్రీధర్‌బాబు



**హైదరాబాద్(జనంసాక్షి):** ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీ స్తామని బీఆర్ఎస్ నాయకులు ఎందుకు అసెంబ్లీ నుంచి జారుకున్నారని శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని నిలదీ స్తామని బీరాలు పలికిన ఎమ్మెల్యేలు.. ఇప్పుడు సభ నుంచి తోకముడిచారని ఎద్దేవా చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సభాపతిని అవమానపరిచేలా వ్యవహరించిన బీఆర్ఎస్ సభ్యులపై చర్యలు తీసుకోవాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు విజ్ఞప్తి చేశారు. బీఏసీ సమావేశంలో యక్ష ప్రశ్నలు వేసిన ఆ పార్టీ నాయకులు.. ఇప్పుడు అసలు కనిపించట్లేద న్నారు."శాసన సభలో ముఖ్యమైన అంశాలపై చర్చ జరిగే సమయంలో ప్రధాన ప్రతిపక్ష సభ్యులు గైర్హాజరు కావడం సరికాదు. వాస్తవాలను ప్రజల ముందు ఉంచేందుకే ప్రభుత్వం సభలో కృష్ణా జలాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఏర్పాటు చేసింది. దీనిపై అభ్యంతరాలు ఉంటే సభలో చెప్పాలి కానీ, బయట చెప్పడం సమంజసం కాదు"అని మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు.

### సభను ఎన్ని రోజులు నడపాలనేది స్పీకర్ పరిధిలోని అంశం : భట్టి

2లో..

### ముఖ్యమంత్రి సభను తప్పుదోవ పట్టించారు

సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిర్యాదు

## మిగిలింది మరో 17 మంది మావోయిస్టులే..

**వారు లొంగిపోతే మావోయిస్టు రహిత రాష్ట్రంగా తెలంగాణ : డీజీపీ శివధర్‌రెడ్డి**

**హైదరాబాద్(జనంసాక్షి):**ప్రస్తుతం మావోయిస్టు పార్టీలో తెలంగాణ వాళ్లు 17 మంది ఉన్నారని, వారంతా లొంగిపోతే మావోయిస్టు రహిత రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తుందని డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. 17 మందిలో కేంద్ర కమిటీలో నలుగురు, రాష్ట్ర కమిటీలో ఐదుగురు, డివిజన్ కమిటీలో ఆరుగురు, అండర్‌గ్రౌండ్‌లో ఒకరితో పాటు మరొకరు ఉన్నారని వెల్లడించారు. వారిలోఐదుగురు మహిళలున్నట్లు తెలిపారు. 17 మంది

మిగతా 2లో..



## బీఆర్ఎస్ పాలనంతా అవినీతిమయం

- ప్రాజెక్టులు,కలెక్టరేట్ల నిర్మాణం,అమరవీరుల స్థూపం, అంబేడ్కర్ విగ్రహం, సెక్రటేరియట్‌లలో అవినీతి జరిగింది
- ప్రశ్నిస్తే..కారణం లేకుండా బయటకు పంపారు
- నిండు సభలో కన్నీళ్లు పెట్టుకున్న ఎమ్మెల్సీ కవిత
- ఇదే తన చివరి ప్రసంగం అంటూ మండలిలో భావోద్వేగం
- వ్యక్తిగా వెళుతున్నా..శక్తిగా తిరిగి వస్తానని ధీమా
- కొత్త రాజకీయ వేదిక రాబోతోందంటూ కొత్త పార్టీపై ప్రకటన



**హైదరాబాద్(జనంసాక్షి):**బిఆర్ఎస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్‌పై కక్షతో బిజెపి నన్ను జైలులో పెట్టించిందని ఆరోపించారు. శాసనమండలిలో ఇదే తన చివరి ప్రసంగం అంటూ మాట్లాడిన ఎమ్మెల్సీ కవిత.. సంచలన కామెంట్స్ చేశారు. ఒక వ్యక్తిగా బయటకు వెళ్తున్నానని.. బలమైన శక్తిగా మళ్లీ చట్ట సభల్లోకి వస్తానంటూ కవిత శపథం చేశారు. తన రాజీనామాను ఆమోదించాలంటూ మండలి ఛైర్మన్‌కు కవిత విజ్ఞప్తి చేశారు. సెప్టెంబర్ 3న ఛైర్మన్ ఫార్మాట్‌లో రాజీనామా చేశానని తెలిపారు. సోమవారం నాడు తెలంగాణ శాసనమండలి సమావేశాలకు కవిత హాజరై మాట్లాడారు.

వార్త 12 లో

## కేసీఆర్ బిడ్డగానే నీకు గౌరవం

- కవిత ఆరోపణలను ఖండించిన బీఆర్ఎస్
- ఆమెను ఎవరో వెనక నుంచి నడిపిస్తున్నారు
- మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత విమర్శలు



**హైదరాబాద్(జనంసాక్షి):**బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్సీ కవిత వ్యవహారం ఇప్పుడు తీవ్ర రాజకీయ దుమారం రేపుతోంది. కవిత ఇటీవల చేసిన వ్యాఖ్యలపై ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత ఘాటుగా స్పందించారు. కవిత మాటలు బీఆర్ఎస్ పార్టీకి పెను ఇబ్బందిగా మారాయని, ఆమె ఎవరో వెనుక ఉండి ఆడిస్తుంటే కీలుబొమ్మగా మారి ఇలా మాట్లాడుతున్నారని ఆరోపించారు. ముఖ్యంగా కేసీఆర్ ని కంటతడి పెట్టిస్తూ, ఆయనను మానసిక క్షోభకు గురి చేస్తున్న వైనాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని సునీత స్పష్టం చేశారు. పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యేలందరూ అసెంబ్లీని బహిష్కరిస్తే,

మిగతా 2లో..



### కవిత కొత్త పార్టీ వల్ల మాకు నష్టమేమీలేదు

తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు

2లో..



## హరీశ్‌కు భారీ ఊరట

**ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభుత్వ పిటీషన్‌ను కొట్టివేసిన సుప్రీం**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావుకు సుప్రీం కోర్టులో భారీ ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన ఎస్ఎల్పీని సుప్రీం ధర్మాసనం డిస్మిస్ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావును విచారించేందుకు అనుమతి ఇవ్వాలంటూ సుప్రీం కోర్టులో తెలంగాణ సర్కార్

మిగతా 2లో..

## నేను సంతోషంగా లేనని
# మోదీకి తెలుసు

### వారు రష్యాతో వ్యాపారం కొనసాగిస్తే సుంకాలు మరింత పెంచుతాం

**భారత్‌ను మరోసారి హెచ్చరించిన ట్రంప్**

**వాషింగ్టన్(జనంసాక్షి):**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌ను లక్ష్యంగా చేసుకొని మరోసారి సుంకాలను పెంచే అవకాశం ఉంది. ఈమేరకు ఆయన హెచ్చరికలు జారీ చేస్తూ వ్యాఖ్యానించినట్లు ఓ ఆంగ్ల మీడియా సంస్థ పేర్కొంది. వెనెజువెలా అధ్యక్షుడు మదురో విషయంలో తర్వాత చేపట్టబోయే చర్యలను పేర్కొంటున్న వేళ ఈ వ్యాఖ్యలు చేశారు. " ప్రధాని మోదీ మంచి వ్యక్తి. నేను సంతోషంగా లేనన్న విషయం ఆయనకు తెలుసు. నన్ను సంతోషపెట్టడం చాలా ముఖ్యం. వారు (రష్యాతో) వ్యాపారం కొనసాగిస్తే.. మనం సుంకాలను చాలా వేగంగా పెంచుతాము" అన్న ఆడియో క్లిప్‌ను శ్వేతసౌధం ఎక్స్ ఖాతాలో షేర్ చేసింది. ఇక "రష్యా చమురు అంశంలో భారత్ మాకు సాయం చేయకపోతే.. మేము సుంకాలు పెంచుతాము"


మిగతా 2లో..



### టారిఫ్‌లు తగ్గించాలని ట్రంప్‌కు చెప్పమని భారత్ అడిగింది

అమెరికా సెనెటర్ వివాదాస్పద వ్యాఖ్యలు

2లో..



చెప్పినట్లు చేయకపోతే
### మీకూ మదురో గతే పడుతుంది

వెనిజువెలా తాత్కాలిక అధ్యక్షురాలికి ట్రంప్ హెచ్చరికలు

2లో..

వెనెజువెలాపై అమెరికా దాడిలో
### 40మంది పౌరుల మృతి

విద్యుత్ వ్యవస్థ దెబ్బతినడంతో పలుచోట్ల అంధకారం

వెనెజువెలా అధికార వర్గాలు వెల్లడి




## అమెరికా ఏకపక్ష వేధింపులు ఎక్కువయ్యాయి

- ఏ దేశానికీ ప్రపంచ పోలీస్‌గా, అంతర్జాతీయ న్యాయమూర్తిగా వ్యవహరించేందుకు అధికారం లేదు
- మదురో నిర్బంధంపై చైనా ఆగ్రహం



**కరాకస్(జనంసాక్షి):**వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్యను అమెరికా నిర్బంధించడంపై చైనా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది ఇలాంటి ఏకపక్ష వేధింపులు ఈ మధ్యకాలంలో ఎక్కువయ్యాయని అగ్రరాజ్యంపై మండిపడింది. ప్రపంచ పోలీస్ లేదా అంతర్జాతీయ న్యాయమూర్తిగా వ్యవహరించేందుకు ఏ దేశానికీ అధికారం లేదని పేర్కొంది." ప్రస్తుతం అంతర్జాతీయంగా పరిస్థితులు అస్థిరంగా ఉన్నాయి. వెనెజువెలా పరిణామాలపై అంతర్జాతీయ సమాజం దృష్టిసారించింది. బలప్రయోగాన్ని చైనా ఎప్పుడూ

మిగతా 2లో..

జేడీవాన్స్ ఇంటిపై
### కాల్పుల కలకలం

అప్రమత్తమై నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

2లో..

అమెరికాలో రోడ్డు ప్రమాదం..
### భారతీయ దంపతుల మృతి

2లో..

పీవోకేను భారత్‌లో
### విలీనం చేయాలి

బ్రిటన్ ఎంపీ

2లో..

### అప్పు తీర్చమన్నందుకు అంతమొందించాడు

నిఖిత గోడిశాల హత్య కేసులో అర్జున్ శర్మను అరెస్టు చేసిన పోలీసులు

9లో..

## మధ్యవర్తిత్వంతో ముందుకెళ్లండి

ఈ సందర్భంగా సీజేఐ సూచించారు. అయితే, ఈ ప్రాజెక్టు వల్ల ఏ ఒక్క రాష్ట్రానికి నష్టం జరగదని ముకుల్ రోహత్గి వాదించారు. తెలంగాణ మాత్రం గోదావరిపై వందల ప్రాజెక్టుల నిర్మిస్తోందని ఏపీ తరఫున మరొక న్యాయవాది జగదీప్ గుప్తా వాదనలు వినిపించారు. ఇరు వాదనలు విన్న సుప్రీంకోర్టు తదుపరి విచారణను ఈ నెల 12కు వాయిదా వేసింది. అందరి అభిప్రాయాలతోనే తదుపరి విచారణ కొనసాగిస్తామని సీజేఐ వెల్లడించారు.

## కేసీఆర్ బిడ్డగానే నీకు గౌరవం

కవిత మాత్రం భిన్నంగా వ్యవహరించడం వెనుక ఉన్న మతలబు ఏమిటని ఆమె నిలదీశారు. కవిత తన ఎమ్మెల్సీ పదవికి చేసిన రాజీనామా కేవలం ఒక నాటకమని, ఆమె మనస్ఫూర్తిగా ఆ పని చేయలేదని సునీత ఎద్దేవా చేశారు. ఒకవేళ నిజంగానే పదవి అవసరం లేదనుకుంటే కౌన్సిల్ సమావేశాలకు ఎందుకు హాజరయ్యారని ప్రశ్నించారు. అసలు పార్టీలో స్వేచ్ఛ లేకపోతే కవిత ఇన్ని పదవులు ఎలా పొందగలిగారని, ఓడిపోయినప్పటికీ కేసీఆర్ ఆమెకు ఎమ్మెల్సీగా గౌరవప్రదమైన అవకాశం కల్పించిన విషయాన్ని మర్చిపోకూడదని హితవు పలికారు. పార్టీలో కవితకు ఉన్నంత చనువు మరెవరికీ లేదని, అలాంటిది ఇప్పుడు పార్టీని డ్యామేజ్ చేసేలా మాట్లాడటం కూర్చున్న కొమ్మను నరుక్కున్న చందంగా ఉందని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర సమితిని బీఆర్ఎస్ పార్టీగా మార్చడం ఇష్టం లేదంటున్న కవిత, మరి తన సొంత సంస్థ అయిన తెలంగాణ జాగృతిని 'భారత జాగృతి'గా ఎలా మార్చారని సునీత నిలదీశారు. ఇది ఆమె ద్వంద్వ వైఖరికి నిదర్శనమని, కంకణం కట్టుకుని మరీ బీఆర్ఎస్ పార్టీని ఆగం చేయాలని కవిత చూస్తున్నారని ఆరోపించారు. లిక్కర్ కేసులో కవిత ఇరుక్కున్నప్పుడు హరీష్ రావు , కేటీఆర్ వారానికి నాలుగు సార్లు ఢిల్లీకి తిరిగి ఆమె కోసం ఎంతో శ్రమించారని, కానీ ఇప్పుడు ఆమె మాత్రం పార్టీకి వెన్నుపోటు పొడిచేలా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలకు కనీస సమయం ఇవ్వని ప్రభుత్వం, కవితకు మాత్రం అంత సమయం ఎలా కేటాయించిందో చూస్తుంటే ఆమెను ఎవరు నడిపిస్తున్నారో స్పష్టంగా అర్థమవుతోందని, ఇకపై ఆమె ఆటలు సాగవని గొంగిడి సునీత హెచ్చరించారు.

## కవిత కొత్త పార్టీ వల్ల మాకు నష్టమేమీలేదు


**తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు**

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ జాగృతి రాజకీయ పార్టీగా మారుతుందని ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు స్పందించారు. ఎవరైనా పార్టీలు పెట్టుకోవచ్చని అన్నారు. కేఏ పాల్ కూడా పార్టీ పెట్టారని చెప్పారు. ఆమె ఆత్మగౌరవం ఎలా దెబ్బతిందో అది వారి కుటుంబ అంశమని, ఆమె పార్టీ పెట్టడం వల్ల మాకు వచ్చే నష్టం ఏమీ లేదని అన్నారు. ప్రజలు భాజపా వైపు చూస్తున్నారని చెప్పారు.వీబీ జీ రామ్‌ను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడాన్ని రామ్‌చందర్‌రావు వ్యతిరేకించారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఎవరికీ మంచి జరగలేదన్నారు. వివిధ రాష్ట్రాల్లో ఉపాధి హామీ పథకంలో రూ.వేల కోట్ల అవినీతి జరిగిందని చెప్పారు. పారదర్శకత లేని స్కీమ్‌లే కాంగ్రెస్ ఉండాలని కోరుకుంటుందని విమర్శించారు.

### టారిఫ్‌లు తగ్గించాలని ట్రంప్‌కు చెప్పమని

## భారత్ అడిగింది

**అమెరికా సెనెటర్ వివాదాస్పద వ్యాఖ్యలు**



**వాషింగ్టన్(జనంసాక్షి):** టారిఫ్‌లు తగ్గించాలని భారత్ తమను కోరిందంటూ అమెరికా సెనెటర్ లిండ్సీ గ్రాహమ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు దాదాపు నెల క్రితం భారత రాయబారి వినయ్‌మోహన్ క్వాత్రాతో జరిగిన సంభాషణ గురించి వెల్లడించారు. రష్యా చమురు దిగుమతులను భారత్ తగ్గించుకుందని క్వాత్రా చెప్పినట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు చెప్పి, 25 శాతం సుంకం తగ్గించేలా చూడాలని భారత రాయబారి కోరారంటూ అనుచితంగా మాట్లాడారు. గత నెల భారత రాయబారి క్వాత్రా నివాసానికి గ్రాహమ్ వెళ్లారు. ఆ సమయంలోనే తమ మధ్య టారిఫ్ అంశం చర్చకు వచ్చినట్లు సెనెటర్ తెలిపారు. లిండ్సీ గ్రాహమ్ మీడియాతో ఈ విషయం చెప్తున్నప్పుడు ఆయన వెంట ట్రంప్ కూడా ఉన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాల నుంచి అగ్రరాజ్యం చేసుకొనే దిగుమతులపై 500 శాతం పన్నుతో 'ఆర్థిక బంకర్ బస్టర్' జారవిడుస్తామంటూ గ్రాహమ్ గతంలో హెచ్చరికలు చేసిన సంగతి తెలిసిందే. కాగా.. సుంకాలు పెంచుతానని ట్రంప్ హెచ్చరించిన నేపథ్యంలోనే గ్రాహమ్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. "ప్రధాని మోదీ మంచి వ్యక్తి. నేను సంతోషంగా లేనన్న విషయం ఆయనకు తెలుసు. నన్ను సంతోషపెట్టడం చాలా ముఖ్యం. వారు (రష్యాతో) వ్యాపారం కొనసాగిస్తే.. మనం సుంకాలను చాలా వేగంగా పెంచుతాము" అని ఆయన హెచ్చరికల ఆడియో క్లిప్‌ను శ్వేతసౌధం ఎక్స్ ఖాతాలో షేర్ చేసింది.

### కాలుష్యంపై పోరుకు

## 'సముద్ర ప్రతాప్'..

### ప్రారంభించిన రాజ్‌నాథ్‌సింగ్

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** 'సముద్ర ప్రతాప్ నౌకను సోమవారం రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జలప్రవేశం చేయించారు. గోవా షిప్‌యార్డ్‌లో ఈ కార్యక్రమం జరిగింది. దీనిని ఇప్పటికే భారత తీరగస్తీ దళానికి (ఇండియన్ కోస్ట్‌గార్డ్) అప్పగించిన సంగతి తెలిసిందే. కాలుష్య నియంత్రణకు ఉపయోగపడేలా గోవా షిప్‌యార్డ్ లిమిటెడ్ ఈ నౌకను నిర్మించింది. సముద్ర జలాల్లో కాలుష్యాన్ని.. ముఖ్యంగా చమురు వ్యర్థాలను నిర్మూలించి జలచరాలను కాపాడేందుకు దోహదపడే అధునాతన సాంకేతికత ఇందులో ఉంది."ఈ నౌక మన సంకల్పానికి నిదర్శనం. సాగరాల్లో కాలుష్య నియంత్రణపై దృష్టి సారించి దీనిని తీర్చిదిద్దారు. దీంతోపాటు తీర గస్తీ, సముద్ర భద్రతను బలోపేతం చేయడంలో ఇది కీలకంగా వ్యవహరిస్తుందని భావిస్తున్నాను. ఇందులో 60 శాతానికిపైగా స్వదేశీ పరికరాలను వినియోగించాం. దేశ స్వావలంబన దిశగా ఇదొక కీలక ముందడుగు" అని రాజ్‌నాథ్ సింగ్ అభిప్రాయపడ్డారు.



# గోదావరి నీటివాటా మా జన్మహక్కు

పోలవరం-నల్లమల ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం జీ. ఆర్.యం.బి,పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ లతో పాటు కేంద్ర జల కమిషన్ ,కేంద్ర పర్యావరణ,అటవీ మంత్రిత్వ శాఖ,కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖలకు లేఖలు రాసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.తెలంగాణా ప్రభుత్వ అభిప్రాయంతోవీపైన పేర్కొన్న సంస్థలన్నీ ఏకీభవించాయని ఆయన పేర్కొన్నారు.డిసెంబర్ 4 న కేంద్ర జల సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖనే ఇందుకు నిదర్శనమన్నారు.అంతటితో ఆగకుండా భారత సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో న్యాయ పోరాటం చేస్తున్నామని ఆయన వెల్లడించారు.ఇదే ప్రాజెక్టును ఒక్క తెలంగాణా రాష్ట్రం మాత్రమే కాకుండా మహారాష్ట్ర,కర్ణాటక రాష్ట్రాలు కుడా ఆక్షేపిస్తున్నాయని ఆయన తెలిపారు.ఈ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో పోరాటం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణా ప్రాంత ప్రయోజనాలను కాపాడడంతో పాటు గట్టి వాదనలు వినిపించేందుకు సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్విని నియమించిందని ఆయన పేర్కొన్నారు.అయితే ఈ రోజు జరగాల్సిన వాదనలు వచ్చే సోమవారం రోజుకు వాయిదా పడ్డాయని రిట్ పిటిషన్ ను సూట్ పిటిషన్ గా మార్చి దాఖలు చేయాలని సూచించినట్లు ఆయన వెల్లడించారు.వచ్చే సోమవారం జరగనున్న వాదనలకు స్వయంగా తాను హాజరు అవుతానని,మళ్ళీ స్టే ఆర్డర్ కోరతామని ఆయన తెలిపారు.ఇదే విషయమై రానున్న రెండు రోజుల్లో న్యాయవాదులతో ప్రత్యేకంగా మరో సమావేశం నిర్వహించి తెలంగాణా రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణకు అనుసరించాల్సిన వ్యూహాన్ని రూపొందిస్తామన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులను నిలువరించడంలో విజయం సాధించమన్నారు.తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మిాదటనే రాయలసీమ ఎత్తిపోతల పథకానికి బ్రేక్ పడిన విషయాన్ని తెలంగాణా సమాజం గుర్తించుకోవాలన్నారు.కొత్తగా ఏర్పడ్డ తెలంగాణా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బి.ఆర్.ఎస్ పాలకులు జల వనరుల నిర్వహణలో ఘోరంగా విఫల మయ్యారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. బి.ఆర్.ఎస్ పాలనలో మాటలకు చేతలకు ఎక్కడ పొంతన లేదని ఆయన విమర్శించారుజూరాల నుండి పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని శ్రీశైలంకు, తుమ్మిడిహట్టి నుండి మెడిగడ్డకు కాళేశ్వరం ఎత్తిపోతల పథకం కింద తుమ్మిడిహట్టి ప్రాజెక్టును రీ-,డిజైన్ చేయడం వంటి నిర్ణయాలు తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ తరాల మీద మోయలేని భారాన్ని బి ఆర్ ఎస్ పాలకులు మోపారని దుయ్యబట్టారు.

## కలిసిమెలిసి ముందుకు సాగాలి

**గుంటూరు(జనంసాక్షి):** తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు ఉండకూడదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. ప్రపంచంలో తెలుగు జాతి నెంబర్ వన్‌గా ఉండాలని వ్యాఖ్యానించారు. దీనికి తాను కట్టుబడి ఉన్నానని పేర్కొన్నారు. తెలుగు జాతి నెంబర్ వన్‌గా ఉండాలంటే... మనలో ఐకమత్యంగా ఉండాలని చెప్పుకొచ్చారు. తెలుగు ప్రజలకు రెండు రాష్ట్రాలు ఉన్నా... తెలుగే మాతృభాష అని తెలిపారు. రెండు రాష్ట్రాలు కలిసి ఉంటే ఎన్నో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ సీఎం అయ్యాకే... సాగర్ జలాలను ఉపయోగించుకునేలా ఎస్ఎల్బీసీ, ఎస్ఆర్బీసీ ప్రాజెక్టులు తెచ్చారని ప్రస్తావించారు. సోమవారం గుంటూరు జిల్లాలో జరిగిన తెలుగు మహాసభ లో పాల్గొని ప్రసంగించారు సీఎం చంద్రబాబు. కల్వకుర్తి లిఫ్ట్, ఏఎమ్మార్ ఎత్తిపోతల, నెట్టెంపాడు వంటి ప్రాజెక్టులను తాను పూర్తి చేశానని స్పష్టం చేశారు. కృష్ణా డెల్టా మోడరైజేషన్ పేరుతో నీటిని పొదుపు చేసి... ఆ నీటిని తెలంగాణకు కేటాయించి బీమా లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేశామని వెల్లడించారు. గోదావరి నదిపై గుత్ప, అలీసాగర్, దేవాదుల ఎత్తిపోతల వంటి పథకాలను చేపట్టామని వివరించారు. ఆంధ్ర ప్రాంతంలో చాగల్‌నాడు, పుష్కర, తాటిపూడి వంటి లిఫ్ట్ ప్రాజెక్టులు తీసుకువచ్చామని తెలిపారు. పట్టిసీమ ప్రాజెక్టుతో కృష్ణా డెల్టాకు నీరిచ్చామని అన్నారు. విభజన తర్వాత కేంద్ర ప్రభుత్వం పోలవరానికి ప్రత్యేక నిధులు ఇచ్చిందని వివరించారు, ప్రత్యేక చట్టం రూపొందించిందని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు.గతేడాది సుమారు కృష్ణా, గోదావరి నదుల నుంచి 6,282 టీఎంసీల నీరు సముద్రంలోకి వెళ్లాయని ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరి నీళ్లు పుష్కలంగా ఉన్నాయని అన్నారు. గోదావరి నీళ్లను తెలంగాణ వాడుకున్నా తాను ఏనాడు అడ్డు చెప్పలేదని స్పష్టం చేశారు. విభజన తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినా అభ్యంతరం చెప్పలేదని అన్నారు. ప్రతి ఏడాది గోదావరి నుంచి సముద్రంలోకి మూడువేల టీఎంసీల నీళ్లు వృథాగా పోతున్నాయని చెప్పుకొచ్చారు. కృష్ణా-గోదావరి నదులు అనుసంధానం జరుగుతుందని వెల్లడించారు. ఏపీలోని నదులన్నింటినీ అనుసంధానించాలని సూచించారు. తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు ఉండకూడదని అన్నారు. ఇది రాజకీయ వేదిక కాదు కాబట్టి... అన్ని మాట్లాడటం లేదని అన్నారు..ఐక్యత గురించే తాను మాట్లాడతానని చెప్పుకొచ్చారు. నీటి విషయంలోనైనా, సహకారం విషయంలోనైనా తెలుగువారంతా కలిసి ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టినప్పుడు తాను అడ్డుపడలేదని అన్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు కాదు.. సమైక్యత అవసరమని చెప్పుకొచ్చారు. నీటి విషయంతో పాటు ఇతర అంశాల్లో తెలుగువారు కలిసే ఉండాలని సూచించారు. గంగా-కావేరి కలవాలని.. దేశంలో నీటి సమస్య పూర్తిగా తీరాలని.. అదే తన కోరిక అని చెప్పుకొచ్చారు. గోదావరి-పెన్నా నదుల అనుసంధానం కావాలని అన్నారు. గోదావరి నీటిని తెలంగాణ వాడుకుంటే ఎప్పుడూ అడ్డుచెప్పలేదని వ్యాఖ్యానించారు. కృష్ణా డెల్టా అభివృద్ధి పేరుతో నీటిని తెలంగాణకు అందించామని వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో తన హయాంలో.. తెలంగాణలో ఎన్నో సాగునీటి ప్రాజెక్టులు చేపట్టామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## పీవోకేను భారత్‌లో విలీనం చేయాలి:

**లండన్(జనంసాక్షి):** జమ్మూ కశ్మీర్‌పై బ్రిటన్ ఎంపీ బాబ్ బ్లాక్‌మన్ కీలక వ్యాఖ్యలు చేశారు. పీవోకేను భారత్‌లో విలీనం చేయాలని భారత ప్రభుత్వానికి సూచించారు. కశ్మీర్‌ను పాక్ ఆక్రమించడాన్ని తాను గతంలోనూ వ్యతిరేకించానని.. ఎప్పటికీ వ్యతిరేకిస్తూనే ఉంటానన్నారు. ఆర్టికల్ 370 రద్దును ఇప్పుడు కాకుండా 1992లో కశ్మీరీ పండితుల వలసల కన్నా ముందే చేపట్టాల్సిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. జైపూర్‌లో జరిగిన హై టీ కార్యక్రమంలో బ్రిటన్ ఎంపీ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. అక్రమంగా ఆక్రమించడమే కాకుండా.. పీవోకే ప్రాంతంలో పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని విస్తరిస్తుండం సరైన చర్య కాదని బాబ్ బ్లాక్‌మన్ అన్నారు. గతేడాది పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. కొన్నేళ్లుగా జమ్మూ కశ్మీర్‌లో పరిస్థితులు మెరుగుపడుతుండడంతో అక్కడ శాంతి నెలకొందని తాను భావించానని.. కానీ పహల్గాం దాడితో ఉగ్ర సమస్య మళ్లీ వెలుగులోకి వచ్చిందన్నారు. భారత సరిహద్దుల్లో ఉగ్రవాదాన్ని విస్తరిస్తే ఇరుదేశాల మధ్య కొనసాగుతున్న కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘనకు గురయ్యే అవకాశం ఉంటుందని.. పాక్‌ను హెచ్చరించారు.

## అమెరికా ఏకపక్ష వేధింపులు ఎక్కువయ్యాయి

వ్యతిరేకిస్తుంది. ఓ దేశం తమ ఇష్టాలను ఇంకో దేశంపై బలవంతంగా రుద్దకూడదు. ఏ దేశమైనా ప్రపంచ పోలీసు పాత్రను పోషించలేదు. అంతర్జాతీయ న్యాయమూర్తినంటూ తమను తాము సమర్థించుకోడం సరికాదు. అంతర్జాతీయ చట్టాలు దేశాల సార్వభౌమత్వాన్ని రక్షించాలి. అన్నిదేశాల సార్వభౌమత్వాన్ని గౌరవించినప్పుడే ప్రపంచ శాంతి సాధ్యమవుతుంది" అని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ వెల్లడించారు. గత రెండు దశాబ్దాలుగా వెనెజువెలాకు అతి పెద్ద చమురు కొనుగోలుదారుగా చైనా ఉంది.

## నేను సంతోషంగా లేనని మోదీకి తెలుసు

అని ట్రంప్ పేర్కొన్నట్లు రాయిటర్స్ వెల్లడించింది.భారత్-అమెరికా మధ్య వాణిజ్య చర్చలు జరుగుతున్న వేళ టారిఫ్‌లు పెంచుతానని ట్రంప్ బెదిరింపులు రావడం గమనార్హం. కొన్ని నెలల కిందట ప్రధాని మోదీ తనతో మాట్లాడుతూ రష్యా నుంచి చమురు కొనుగోళ్లను ఆపేస్తానని హామీ ఇచ్చినట్లు ప్రకటించి ట్రంప్ సంచలనం సృష్టించారు.

## హరీశ్‌కు భారీ ఊరట

పిటిషన్ దాఖలు చేసింది. ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు. అయితే గతంలోనే తన ఫోన్‌ను ట్యాప్ చేయించారంటూ మాజీ మంత్రి హరీష్ రావుపై రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై ఎఫ్ఐఆర్ కూడా నమోదు అయ్యింది. దీన్ని సవాల్ చేస్తూ హరీష్ రావు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా.. సరైన ఆధారాలు లేనందున ఈ కేసును కొట్టివేస్తూ హైకోర్టు తీర్పునిచ్చింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై సోమవారం సుప్రీంలో విచారణ జరుగగా.. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పులో జోక్యం చేసుకోబోమని జస్టిస్ బీవీ నాగరత్న ధర్మాసనం తేల్చిచెప్పింది. ఎస్ఎల్పీలో జోక్యం చేసుకునేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. రాధాకిషన్‌రావు, హరీశ్‌రావులకు వ్యతిరేకంగా ప్రభుత్వం వేసిన పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ వ్యవహారంలో గతంలో దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసినట్లు జస్టిస్ బీవీ నాగరత్న ధర్మాసనం గుర్తుచేసింది. రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఆదేశాల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హరీశ్‌రావు, రాధాకిషన్ రావు ఫోన్ ట్యాపింగ్ చేశారని సిద్దిపేటకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ 2024లో పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు కూడా చేపట్టారు. అయితే ఈ ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలని హరీశ్‌రావు అదే ఏడాది డిసెంబర్ 4న హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన ధర్మాసనం.. ఆ ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేస్తూ గత ఏడాది మార్చి 20వ తేదీన ఆదేశాలిచ్చింది. చక్రధర్ గౌడ్ ఫిర్యాదు ఆధారంగా నమోదైన ఎఫ్ఐఆర్‌పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ జూన్ 18న సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

## మిగిలింది మరో 17 మంది మావోయిస్టులే..

మావోయిస్టులపై మొత్తం రూ.2.25 కోట్ల రివార్డు ఉందన్నారు. వారంతా లొంగిపోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. ఆపరేషన్ కగార్ గడువులోపే తెలంగాణ మావోయిస్టు రహిత రాష్ట్రం అవుతుందని చెప్పారు.

## సభ ఎన్ని రోజులు నడపాలనేది స్పీకర్ పరిధిలోని అంశం:భట్టి

**హైదరాబాద్(జనంసాక్షి):** బీఏసీలో అన్ని అంశాలపై చర్చించాలని భారత రాష్ట్ర సమితి పట్టుబట్టిందని, వారి కోరిక మేరకు అన్ని అంశాలపై చర్చ పెడుతున్నట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. అయితే, పాలమూరు - రంగారెడ్డిపై చర్చ పెడితే బీఆర్ఎస్ నాయకులు అసెంబ్లీ భయపడిపోయారని భట్టి విమర్శించారు. ఇబ్బంది అయిన రోజున వాకౌట్ చేశారంటే ఫర్వాలేదు కానీ.. మిగతా రోజులు ఎందుకు సభకు రాలేదని ప్రశ్నించారు. ఉపాధి హామీ పథకంపై చర్చ బీఆర్ఎస్‌కు ముఖ్యం కాదా? అని ఎద్దేవా చేశారు. సభ ఎన్ని రోజులు నడపాలనేది స్పీకర్ పరిధిలోని అంశమని తెలిపారు. బీఏసీకి చెందిన ఏ నిర్ణయమైనా స్పీకర్ పరిధిలోనే ఉంటుందన్నారు. మండలిలో ఎమ్మెల్సీ కవిత భావోద్వేగానికి లోనైంది నిజమేనని, ఆమె ఏం మాట్లాడారో రికార్డు అయ్యాయని తెలిపారు.

## సభను తప్పుదోవ పట్టించారు

**సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిర్యాదు**

**హైదరాబాద్(జనంసాక్షి):** సీఎం రేవంత్‌రెడ్డిపై భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు. నదీ జలాలపై చర్చ సమయంలో సభను తప్పుదోవ పట్టించారని పేర్కొంటూ సభాహక్కుల ఉల్లంఘన కింద ఫిర్యాదు చేశారు. అపెక్స్ కౌన్సిల్ సమావేశం మినిట్స్, రాయలసీమ ఎత్తిపోతల పనుల నిలిపివేత, కృష్ణా జలాల్లో తాత్కాలిక ఒప్పందంపై సీఎం రేవంత్‌రెడ్డి తప్పుదోవ పట్టించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. స్పీకర్ సూచన మేరకు ఎమ్మెల్యేలు శాసనసభ కార్యదర్శికి నోటీసులు అందజేశారు.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం.. భారతీయ దంపతుల మృతి

**యలమంచిలి(జనంసాక్షి):** అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తెలుగు దంపతులు మృతి చెందారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన భార్యాభర్తలు కొటికలపూడి కృష్ణ కిశోర్ (టిన్ను) (45), ఆశ (40) వాషింగ్టన్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. వారి కుమార్తె, కుమారుడికి తీవ్రగాయాలయ్యాయి. ఈ మేరకు వారి కుటుంబసభ్యులకు సమాచారం అందింది.కృష్ణ కిశోర్ దశాబ్ద కాలానికి పైగా అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. ఆ దంపతులు 10 రోజుల క్రితం పాలకొల్లు వచ్చి తిరిగి వెళ్లారు. మార్గంమధ్యలో దుబాయ్‌లో న్యూఇయర్ వేడుకల్లో పాల్గొన్నారు. వీరి మృతితో పాలకొల్లులో విషాదఛాయలు అలముకున్నాయి.

## చెప్పినట్లు చేయకపోతే మీకూ మదురో గతే పడుతుంది

**వెనిజువెలా తాత్కాలిక అధ్యక్షురాలికి ట్రంప్ హెచ్చరికలు**

**వాషింగ్టన్(జనంసాక్షి):** వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గట్టి హెచ్చరికలు చేశారు. అగ్రరాజ్యం మాట వినకుంటే ఆమె భారీ మూల్యం చెల్లించు కోవాల్సి వస్తుందని వార్నింగ్ ఇచ్చారు. ఓ మీడియా పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. నికోలస్ మదురోను అమెరికా నిర్బంధించడంతో ఉపాధ్యక్షురాలిగా ఉన్న డెల్సీ రోడ్రిగ్జ్ తాత్కాలిక అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఆమె నియామకంపై ట్రంప్ స్పందిస్తూ.. వెనెజువెలాలో ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు అమెరికా చేయాలనుకుంటున్న పనులను చేసేందుకు డెల్సీ సుముఖంగా ఉందన్నారు. అయితే, తాత్కాలిక అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆమె అమెరికా చర్యలను విమర్శించారు. మదురోను నిర్బంధించడం సరికాదని, ఆయనను వెంటనే వదిలేయాలని డిమాండ్ చేశారు.డెల్సీ స్పందనపై ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'దీన్ని మేం సహించబోం. ఆమె సరైన నిర్ణయాలు తీసుకోకపోతే మదురో కంటే ఘోరమైన గతి పడుతుంది. వెనెజువెలాపై మా నియంత్రణకు ఆమె అంగీకరించాల్సిందే. అప్పుడే ఆ దేశాన్ని మేం పునర్నిర్మించగలం. మేం కోరుకున్నది ఆమె చేస్తే.. వెనెజువెలాలో మా బలగాలను మోహరించబోం అని ట్రంప్ హెచ్చరించారు. మరోవైపు వెనెజువెలాతో కలిసి పని చేసేందుకు అమెరికా ప్రభుత్వానికి డెల్సీ ఆహ్వానం పంపించారు. 'శాంతిస్థాపనకు మేం కట్టుబడి ఉన్నాం. వెలుపలి నుంచి ఎలాంటి ముప్పు లేకుండా అంతర్జాతీయ సహకారంతో గౌరవప్రదంగా జీవించాలని మా దేశం కోరుకుంటోంది. ప్రతి దేశంలో శాంతియుత పరిస్థితులు ఉన్నప్పుడే ప్రపంచశాంతి నెలకొంటుందని మేం విశ్వసిస్తున్నాం. అమెరికాతో పాటు అన్ని దేశాలతో మర్యాదపూర్వక, సమతుల్య సంబంధాలు నెలకొల్పడానికి మేం ప్రాధాన్యమిస్తాం. మా దేశ పురోగతి కోసం మాతో కలిసి పని చేసేందుకు అమెరికాను ఆహ్వానిస్తున్నాం' అని ఆమె తన సోషల్ మీడియాలో సుదీర్ఘ పోస్ట్ చేశారు.

## వెనెజువెలాపై అమెరికా దాడిలో 40మంది పౌరుల మృతి

- విద్యుత్ వ్యవస్థ దెబ్బతినడంతో పలుచోట్ల అంధకారం
- వెనెజువెలా అధికార వర్గాలు వెల్లడి

**వాషింగ్టన్(జనంసాక్షి):** వెనెజువెలాపై అమెరికా సైన్యం చేసిన దాడిలో కనీసం 40 మంది ప్రాణాలు కోల్పోయినట్లుగా వెనెజువెలాకు చెందిన ఓ సీనియర్ అధికారి వెల్లడించారు. మృతుల్లో సైనికులతో పాటు సాధారణ పౌరులు కూడా ఉన్నారని చెప్పారు. వెనెజువెలాపై భారీ దాడి అనంతరం అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన సతీమణి సిలియా ఫ్లోరెస్‌ను అదుపులోకి తీసుకున్నట్లుగా పేర్కొన్నారు. కాగా, వెనెజువెలాపై చేసిన దాడిలో తమవైపు ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. కేవలం కొద్దిమంది మాత్రమే గాయపడ్డారని తెలిపారు. ఇది అత్యంత సంక్లిష్టమైన ఆపరేషన్ అని పేర్కొన్నారు. మనవైపు ప్రాణనష్టం లేకుండా ఇంత పెద్ద ఆపరేషన్ పూర్తి కావడం ఆశ్చర్యకరమని వ్యాఖ్యానించారు. ఈ దాడిలో అనేక విమానాలు, హెలికాప్టర్లు, ఫైటర్ జెట్లు పాల్గొన్నాయని వెల్లడించారు. సాధారణంగా చొరబడలేని ప్రాంతాల్లోకి ప్రవేశించి, ఈ క్లిష్టమైన ఆపరేషన్ నిర్వహించామని చెప్పారు. వెనెజువెలా ప్రజలకు స్వేచ్ఛ కల్పించడమే అమెరికా లక్ష్యమని ట్రంప్ స్పష్టం చేశారు.వెనెజువెలా దేశంపై దాడి చేసి అధ్యక్షుడు నికొలస్ మదురో, అతని భార్య సిలియా అగ్రరాజ్యం అమెరికా బందీగా పట్టుకుని న్యూయార్క్ నగరానికి తీసుకుపోయిన క్రమంలో ఆ దేశ రాజధాని కారకాస్, పొరుగున ఉన్న నగరాల్లో తీవ్ర భయం, ఆందోళన పరిస్థితులు నెలకొన్నాయి. ఆహారం కోసం పెద్దయెత్తున ప్రజలు బారులు తీరారు. పలు చోట్ల అంధకారం అలముకుంది. ప్రజా రవాణా వ్యవస్థ స్తంభించింది. ఏ క్షణంలో ఏం జరుగుతుందో అన్న భయంతో చాలామంది ఇండ్లకే పరిమితమై పోయారు. చాలా సూపర్‌మార్కెట్లు మూతపడ్డాయి. తెరిచి ఉంచిన చిన్నచిన్న దుకాణాల వద్ద 500-600 మంది బారులు తీరారు. ముఖ్యంగా ముందు జాగ్రత్తగా బ్రెడ్ దుకాణాల వద్ద జనం పెద్దయెత్తున చేరుకున్నారు. అలాగే మందుల షాపుల వద్ద కూడా ప్రజలు ఎక్కువగా కన్పించారు. ఔషధాలతో పాటు అక్కడ అమ్మే కేన్‌డ్ ఫుడ్‌ను వారు కొనుగోలు చేయడం కన్పించింది. ప్రజలు తమ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల చార్జింగ్ కోసం ఎగబడ్డారు. కాగా, అక్కడ స్వల్ప సంఖ్యలో ఉన్న భారతీయ కమ్యూనిటీ కోసం భారత ఎంబసీ ఒక వాట్సాప్ గ్రూప్‌ను సృష్టించింది. దాని ద్వారా భారతీయులకు ఎప్పటికప్పుడు సూచనలు, ఆదేశాలు అందజేస్తున్నది. మెరికా దాడుల్లో పవర్ గ్రిడ్స్ దెబ్బ తినడంతో పలు ప్రాంతాల్లో విద్యుత్తు లేక అంధకారం అలముకుంది. కమ్యూనికేషన్ వ్యవస్థకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అమెరికా దళాలు కారకాస్ ఎయిర్‌పోర్టుపై కూడా దాడి చేయడంతో రాజధాని నుంచి 100 కి.మీ వరకు ఎలాంటి వైమానిక ప్రయాణ సౌకర్యం లేకుండా పోయిందని భారత సంతతికి చెందిన సునీల్ మల్హోత్రా అనే స్థానికుడు తెలిపారు. ప్రజలు ఆహారం కోసం అల్లాడుతున్నారని, షాపుల వద్ద పెద్దపెద్ద క్యూలు ఏర్పడ్డాయని, పౌరుల్లో భయం, అనిశ్చితి, ఆందోళన నెలకొందని చెప్పారు. ఫ్యూర్టే ట్యూయనా వద్ద అధిక నష్టం వాటిల్లిందన్నారు.కాగా, విద్యుత్తు స్తంభాల నుంచి అక్రమంగా వైర్లను లాగి కొందరు ఫోన్లకు చార్జింగ్ చేసే వ్యాపారం ప్రారంభించారు. ప్రస్తుత పరిస్థితులపై స్థానిక సంస్థలు కానీ, ప్రభుత్వం కానీ ప్రజలకు ఎలాంటి ప్రకటనలు, సూచనలు చేయలేదు. అధికారులు కూడా పూర్తి అనిశ్చితి పరిస్థితుల్లో ఉన్నారు. అయితే అక్కడక్కడ పోలీసులు పరిస్థితులను నియంత్రించడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో పౌరులు బయటకు రావడానికే భయపడుతున్నారని మల్హోత్రా తెలిపారు.

## జేడీవాన్స్ ఇంటిపై కాల్పుల కలకలం

**అప్రమత్తమై నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**వాషింగ్టన్(జనంసాక్షి):** అమెరికా ఉపాధ్యక్షుడు జేడీవాన్స్ ఇంటిపై కాల్పుల కలకలం రేపుతున్నాయి. ఒహియో రాష్ట్రం సిన్సినాటిలోని జేడీ వాన్స్ నివాసంపై అగంతకుడు కాల్పులు జరిపారు.ఈ కాల్పుల్లో జేడీ వాన్స్ ఇంటి అద్దాలు ధ్వంసమయ్యాయి. కాల్పులతో అప్రమత్తమైన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నాయి. అయితే ఈ కాల్పులు జరిగిన సమయంలో జేడీవాన్స్ దంపతులు ఇంట్లో లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది.ఈ ఘటన తర్వాత వాన్స్ నివాసం చుట్టూ భద్రతను పెంచారు. సీక్రెట్ సర్వీస్, ఎఫ్‌బీఐ బృందాలు కూడా దర్యాప్తు ప్రారంభించాయి. స్థానిక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 'జేడీ వాన్స్‌ను లక్ష్యంగా చేసిన దాడి కావచ్చని' పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై జేడీ వాన్స్ కార్యాలయం ఇప్పటివరకు అధికారిక ప్రకటన చేయలేదు.అమెరికా ఉపాధ్యక్షుడి నివాసంపై కాల్పులు జరగడం దేశవ్యాప్తంగా ఆందోళన కలిగించింది. ఇది రాజకీయ ప్రేరేపిత దాడి కావచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. రాబోయే ఎన్నికల నేపథ్యంలో ఈ ఘటన చర్చాంశనీయంగా మారింది. ఈ ఏడాది అమెరికాలో మధ్యంతర ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో అమెరికా కాంగ్రెస్ (సెనేట్, హౌస్), గవర్నర్ ఎన్నికలు, రాష్ట్ర శాసన సభలు వంటి కీలక పదవులు ఖాళీ అవుతాయి.







# బాలు పురస్కారాల ప్రదానం

- పాల్గొన్న ఎమ్మెల్సీ మధు సుధనాచారి , ఉప్పల శ్రీనివాస్ గుప్త

హైదరాబాద్ (జనంసాక్షి) : తెలంగాణ సారస్వత పరిషత్, బోగ్గులకుంట, ఆబిడ్స్, హైదరాబాద్ లో ఫౌండర్ సెక్రటరీ సురేందర్, అధ్యక్షురాలు పుష్ప లత ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర సాహిత్య, సాంస్కృతిక రంగానికి చిరస్మరణీయుడైన ప్రముఖ రచయిత, కథనాయకుడు బాలు 92వ జయంతి సందర్భంగా పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ మధుసూదన్ చారితో కలిసి టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలు గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ మధు సుధనా చారి మాట్లాడుతూ ప్రముఖ దర్శకులు, రచయిత, సంగీత దర్శకులు చిత్రకారులు, ప్రకృతి ఆరాధకులు వంశీకి బాపు పురస్కారం ప్రదానం లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ బాలు తెలుగు సాహిత్యం, నాటక రంగం, రచనా రంగాల్లో చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని కొనియాడారు. వారి రచనలు తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. 26 సినిమాలో నటించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు హైమవతి భీమన్న ఉత్తమ ఉపాధ్యాయిని, గాయని ప్రత్యేక ఆహ్వానితులు ప్రముఖ నటి వై. విజయ, ప్రత్యేక ఆహ్వానితులు ప్రముఖ నటులు శివాజీ రాజా, యాంకర్ లాస్య ప్రియ, నదనూరు కృష్ణవేణి శతకోపన్ తదితరులు పాల్గొన్నారు.



# సంపద నెక్స్ట్ జెన్ వెంచర్ కూల్చివేత

- కొందుర్గులో అక్రమాలపై కదలిన జిల్లా అధికార యంత్రాంగం
- జనంసాక్షి ఎఫెక్ట్


జనంసాక్షి
సంపద నెక్స్ట్ జెన్ వెంచర్ అక్రమాల పుట్ట

జనంసాక్షి (కొందుర్గు) : రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలకేంద్రంలో గుట్టుచప్పుడు కాకుండా ఎచ్ఎండిఎ అనుమతి అంటూ కొంత మంది రియల్టర్లు అక్రమంగా సంపద నెక్స్ట్ జెన్ ఇన్ఫ్రా పేరుతో నిర్మిస్తున్న వెంచర్‌ను సోమవారం జిల్లా అధికారులు డీఎల్ పిఓ కూల్చివేశారు. కొందుర్గు కొందుర్గు శివారులోని సుమారు 22 ఎకరాల్లో గత మూడు నెలలుగా అక్రమంగా వెంచర్ నిర్మాణం చేస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా వెంచర్ నిర్మాణం చేస్తున్న విషయం అధికారుల దృష్టికి వెళ్లడంతో పలుమార్లు పంచాయతీ కార్యదర్శి సురేష్ నోటీసులు జారీ చేసిన యాజమాన్యం స్పందించలేదు. జనంసాక్షి అక్రమాలపై వార్త కథనం ప్రచురించడంతో కదిలిన రంగారెడ్డి జిల్లా అధికారులు డీఎల్ పిఓ ,ఎం పి ఒ జేసీబీ సహాయంతో ఆ నిర్మాణాలను నేలమట్టం చేశారు. కార్యక్రమంలో డీఎల్ పిఓ మల్లారెడ్డి ఎంపీవో విజయ్ కుమార్, గ్రామ సర్పంచ్ చౌదప్పగారి ప్రభాకర్, కార్యదర్శి సురేష్ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# సాహితీ ఇన్‌ఫ్రాటెక్ మోసం 3వేల కోట్లు

- ప్రీ లాంచ్ పేరుతో ప్రజలకు కుచ్చుటోపీ



హైదరాబాద్, జనవరి5 (జనంసాక్షి) : రియల్ ఎస్టేట్ పేరిట భారీ మోసానికి పాల్పడ్డ సాహితీ ఇన్‌ఫ్రాటెక్ వెంచర్స్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. సెంట్రల్ క్రైమ్ స్టేషన్ పోలీసులు నాలుగో విచారణ అనంతరం మొత్తం రూ. 3000 కోట్ల రూపాయల స్కామ్‌గా దీనిని తేల్చారు. ప్రీ లాంచ్ ఆఫర్ పేరుతో అతి తక్కువ ధరకు ఫ్లాట్లు, ఫ్లాట్లు ఇస్తామంటూ వేలాది మంది కష్టార్జితం నుంచి డబ్బులు వసూలు చేసి మోసం చేశారు సాహితీ యాజమాన్యం. ఈ కేసులో మొత్తం 64 కేసులు నమోదయ్యాయి. ముఖ్యంగా అమీన్‌పూర్‌లోని శర్వాణి ఎలైట్ ప్రాజెక్టుకు సంబంధించి 17 కేసులు ఉన్నాయి. ఈ 17 కేసుల్లో రూ. 500 కోట్లు పైగా వసూలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. కంపెనీ యాజమాన్యంలోని సాహితీ లక్ష్మీనారాయణ వసూలు చేసిన డబ్బులను సొంత ప్రయోజనాలకు ఉపయోగించారని ఆరోపణలు ఉన్నాయి. మొత్తం 13 మంది నిందితులపై అభియోగాలు నమోదు చేసిన సీసీఎస్ టీం, పలు కేసుల్లో ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. ఈ స్కాం వల్ల వేలాది మంది మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా నష్టపోయాయి. బాధితులు గతంలో ధర్నాలు, నిరసనలు చేశారు. పోలీసుల విచారణ కొనసాగుతోంది. మిగతా కేసుల్లోనూ త్వరలో ఛార్జ్‌షీట్ దాఖలు చేస్తామని అధికారులు తెలిపారు.

# మాతృభాష పరిరక్షణ మనందరి బాధ్యత

- ఇంగ్లీష్ మోజులో అమ్మభాషను మరవరాదు
- సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ

గుంటూరు, జనవరి 5 (జనంసాక్షి) : మాతృభాష పరిరక్షణ మనందరి బాధ్యత అని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. మన భాషను మనమే కలిసి రక్షించుకోవాలన్నారు. ఇందుకోసం దీర్ఘకాల పోరాటం చేయాలని, ఈ ఉద్యమంలో పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి రావాలని జస్టిస్ ఎన్వీ రమణ పిలుపునిచ్చారు. గుంటూరులో జరుగుతోన్న మూడో ప్రపంచ తెలుగు మహాసభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలుగు భాషతో మనకు సామాజిక బంధం, సాంస్కృతిక అనుబంధం ఉంది. ప్రస్తుతం ఆంగ్లభాష మాట్లాడితేనే గొప్ప అనే పరిస్థితి ఉంది. మన సాహిత్యాన్ని మనమే తక్కువ చేసుకుంటున్నాం. సంస్కృతి, చరిత్ర, నాగరికతను మనమే బలోపేతం చేసుకోవాలి. భాష అంతరిస్తే ఆ జాతి అంతరించినట్లేనని భావించాలి. తెలుగును రక్షించుకోవడం మన మౌలిక బాధ్యత, సాంస్కృతిక అవసరం. మన విద్యా విధానం వల్లే తెలుగు భాషకు కష్టాలు వచ్చాయి. మాతృభాష రాకుంటే మన పద్యం, గేయం, సాహిత్యాన్ని ఆస్వాదించలేం. మన సామెతలు, చతురోక్తులు మరిచిపోకూడదు. అభివృద్ధి చెందిన దేశాలన్నీ వారి భాషల్లోనే పనులు చేసుకుంటున్నాయి. చైనా, రష్యా, జపాన్, జర్మనీని చూసి అందరూ నేర్చుకోవాలి. ఆంగ్ల భాష వల్లే ఉద్యోగాలు వస్తా యన్న అపోహలు వీడాలి' అని అన్నారు.

# డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి చట్టబద్ధత

- తెలంగాణ యూనివర్సిటీల చట్ట సవరణ బిల్లు-2026కు శాసనసభ ఆమోదం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరఫున సభలో బిల్లును ప్రవేశపెట్టిన మంత్రి దామోదర్ రాజనర్సింహ
- గతేడాది డిసెంబర్‌లో యూనివర్సిటీని ప్రారంభించిన సీఎం
- నేడు పూర్తిస్థాయి చట్టపరమైన గుర్తింపు
- రూ. 500 కోట్లతో అభివృద్ధి, 310 ఎకరాల్లో విస్తరణ



హైదరాబాద్ (జనంసాక్షి) : ఖనిజ సంపదకు నెలవైన కొత్తగూడెం ప్రాంతాన్ని విద్యా హబ్‌గా మార్చే లక్ష్యంతో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతేడాది డిసెంబర్‌లో ప్రారంభించిన డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి శాశ్వత ప్రాతిపదికన చట్టబద్ధత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ఈ మేరకు 'తెలంగాణ యూనివర్సిటీల చట్టం-1991'ని సవరిస్తూ రూపొందించిన బిల్లును ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి రేవంత్ రెడ్డి గారి తరఫున, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సోమవారం శాసనసభలో ప్రవేశపెట్టారు. 1978లో స్థాపించిన కొత్తగూడెం స్కూల్ ఆఫ్ మైన్స్ (తర్వాతి కాలంలో ఇంజనీరింగ్ కాలేజీ)ని అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. డిసెంబర్ 2025లో సీఎం చేతుల మీదుగా ప్రారంభమైన ఈ వర్సిటీకి, తాజా చట్ట సవరణ ద్వారా పూర్తి అటానమీ (స్వయంప్రతిపత్తి) లభిస్తుంది. దేశ ఆర్థిక సంస్కరణల పితామహుడు, మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ సేవలకు నివాళిగా ఈ యూనివర్సిటీకి ఆయన పేరు పెట్టారు. యూనివర్సిటీ అభివృద్ధికి వచ్చే రెండేళ్లలో రూ. 500 కోట్లు కేటాయించుకుంటామని తెలిపారు. యూనివర్సిటీ విస్తరణ కోసం 310 ఎకరాల భూమి అందుబాటులో ఉందని, ప్రపంచంలో ఎర్త్ సైన్సెస్ కోసం ప్రత్యేక వర్సిటీలు ఉండడం చాలా అరుదని పేర్కొన్నారు. సింగరేణి గనులు, గోదావరి నది, అటవీ సంపద ఉన్న కొత్తగూడెం ప్రాంతం విద్యార్థులకు ఒక లివింగ్ లాబొరేటరీగా మారుతుంది. క్షేత్రస్థాయి పరిశీలనతో కూడిన విద్య ఇక్కడ సాధ్యమవుతుందని, ప్రస్తుతం ఉన్న బీటెక్ కోర్సులతో పాటు, కొత్తగా బీఎస్సీ (జియాలజీ, ఎన్విరాన్మెంటల్ సైన్స్), ఎంఎస్సీ కోర్సులను ప్రవేశపెట్టుకున్నామని, ఈ చట్టబద్ధత వల్ల యూనివర్సిటీకి సొంతంగా కరికులమ్ రూపొందించుకునే స్వేచ్ఛ, యూజీసీ నిధులు, మరియు అంతర్జాతీయ సంస్థలతో ఒప్పందాలు (వీశీఖం) కుదుర్చుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. సింగరేణి ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, తెలంగాణను మైనింగ్, జియాలజీ రంగాల్లో గ్లోబల్ లీడర్‌గా నిలబెట్టేందుకే ఈ యూనివర్సిటీని స్థాపించినట్లు మంత్రి దామోదర రాజనర్సింహ సభకు వివరించారు.

# రాష్ట్రస్థాయికి అథ్లెట్స్ ఎంపిక

- మేడ్చల్ జిల్లా అథ్లెట్స్ సబ్ జూనియర్స్ రాష్ట్ర స్థాయికి ఎంపిక





హైదరాబాద్ (జనంసాక్షి) : తెలంగాణ అథ్లెటిక్ అసోసియేషన్, మేడ్చల్ మల్కాజిగిరి అథ్లెటిక్ అసోసియేషన్ సంయుక్తంగా జరిపిన సబ్ జూనియర్ టోర్నమెంట్ కం సెలెక్షన్ ప్రొఫెసర్ జయశంకర్ పబ్లిక్ పార్క్ ఐడిఏ చర్లపల్లిలో ఆదివారం జరిగింది. వివిధ క్రీడా విభాగాలలో 200 కి పైగా అథ్లెట్స్ హాజరయ్యారు. ప్రతి ఈవెంట్లో ప్రథమ స్థానం వచ్చిన క్రీడాకారులు మేడ్చల్ మల్కాజిగిరి డిస్ట్రిక్ట్ రిప్రజెంట్ చేస్తూ రాష్ట్రస్థాయిలో పాల్గొన్నారు. ఈనెల రాష్ట్రస్థాయిలో 18న ఆదిలాబాద్ ఇంద్ర ప్రియదర్శిని స్టేడియంలో జరగనుంది. అండర్ 8 బాయ్స్ అండ్ గర్ల్స్ 60 మీటర్, 200 మీటర్స్ రన్నింగ్, స్టాండింగ్ లాంగ్ జంప్, అండర్ 10 బాయ్స్ ఒ గర్ల్స్ 60 మీటర్స్, 300మీటర్స్ రన్నింగ్, లాంగ్ జంప్, అండర్ 12 బాయ్స్ అండ్ గర్ల్స్ 60మీటర్స్, 400మీటర్స్ రన్నింగ్, లాంగ్ జంప్, షాట్‌పుట్ స్టాండింగ్ (బ్యాక్ త్రో). అండర్ 14 బాయ్స్ అండ్ గర్ల్స్ ట్రయాథ్లాన్ - ఏ, బీ, సీ, అండర్ 20 బాయ్స్ అండ్ గర్ల్స్ 100మీటర్స్, 400 మీటర్స్ రన్నింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన చైర్మన్ గోవిందరెడ్డి ఐపిఎల్, ట్రెజరర్ మల్లికార్జున్ రెడ్డి ఐపిఎల్. ఈ కార్యక్రమం ప్రొఫెసర్ జయశంకర్ పబ్లిక్ పార్క్ ఐడిఏ చర్లపల్లిలో ఎంతో ఆనందకరం ఇటువంటి క్రీడల్లో పిల్లలు వాళ్ళ నైపుణ్యాన్ని మరింత పెంచుకోవాలని పిల్లలు మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండాలని చదువుతోటే జీవితం కాదని క్రీడల్లో కూడా మంచి భవిష్యత్తు ఉందని చెబుతూ మేడ్చల్ డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీ బి ఇ స్టాన్లీ జోన్స్, జాయింట్ సెక్రటరీ రాజశేఖర్ ఆర్గనైజర్ అండ్ అథ్లెటిక్ కోచ్ తిరుమల ఆథ్లెటిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రభు, అథ్లెటిక్ కోచ్ తిరుమల టెక్నికల్ కమిటీ రాజు, దయాల్,అశోక్ కుమార్,మణికంఠ, మల్లికార్జున్ వ్యాయామ ఉపాధ్యాయులు భద్రం, సురేందర్, సతీష్ వివిధ పాఠశాల, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కొత్త సర్పంచ్‌లతో నేడు కెటిఆర్ ఆత్మీయ సమ్మేళనం

- దమ్ముంటే జడ్పీ ఎన్నికలు పెట్టాలని దయాకర్‌రావు డిమాండ్

జనగామ, జనవరి5 (జనంసాక్షి) : దమ్ముంటే జిల్లా పరిషత్ ఎన్నికలు పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సవాలు విసిరారు. అప్పుడే కేసీఆర్ పాలన బాగుందో, రేవంత్ పాలన బాగుందో తెలిపోతుందని స్పష్టం చేశారు. జనగామలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో పెంబర్తి నుంచి జనగామ చౌరస్తా మీదుగా సూర్యాపేట రోడ్డులోని ప్రభుతాంత కన్వెన్షన్ వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తారు. అనంతరం కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లతో కేటీఆర్ ఆత్మీయ సమావేశం కానున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏర్పాట్లను సోమవారం ఎర్రబె ల్లి దయాకర్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ.. నియోజ కవర్గంలో 50 శాతానికిపైగా సర్పంచ్‌లను గెలుచుకున్నామని గుర్తుచేశారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీల డైవర్షన్ కోసమే కేసీఆర్, హరీశ్‌రావుపై విమర్శలు చేస్తున్నారని ఎర్రబెల్లి దయాకర్‌రావు మండిపడ్డారు.

# అద్దె భవనాల నుంచి విముక్తి..

- అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా స్కూళ్లు
- రాష్ట్రవ్యాప్తంగా 105 నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ గురుకులాల ఏర్పాటు
- రాబోయే రెండేళ్లలో నిర్మాణాలు పూర్తి చేస్తాం : అసెంబ్లీలో మంత్రి దామోదర్ రాజనర్సింహా
- పీవీ నర్సింహారావు తెచ్చిన సర్వేల్ స్ఫూర్తితో ముందుకెళ్తున్నాం

హైదరాబాద్ (జనంసాక్షి) : సమాజ స్థితిగతులను మార్చగలిగే ఏకైక ఆయుధం విద్య మాత్రమేనని, అందుకే తమ ప్రభుత్వం విద్యాభివృద్ధిపై దృష్టి సారించిందని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా అన్నారు. రాష్ట్రంలో 5.60 లక్షల మంది విద్యార్థులు అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్నారని, ఇకపై ఆ పరిస్థితి ఉండబోదని మంత్రి తెలిపారు. పిల్లలకు అన్నికాల వసతులతో కూడిన పాఠశాలల్లో విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. 20 నుంచి 25 ఎకరాల సువిశాల ప్రాంగణంలో, సుమారు 200 కోట్ల రూపాయల వ్యయంతో ఒక్కో స్కూల్‌ను నిర్మిస్తున్నామన్నారు. రాబోయే రెండు సంవత్సరాల్లో నిర్మాణాలు పూర్తి చేస్తామన్నారు. ఈ మేరకు సోమవారం శాసనసభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పారు. కుల, మతాలకు అతీతంగా విద్యార్థులందరూ ఒకే చోట చదువుకునేలా, యంగ్ ఇండియా స్కూల్స్ ద్వారా నూతన ఒరవడికి నాంది పలికామన్నారు. సమాజంలో విద్య ద్వారానే ఆత్మస్థైర్యం, సంస్కారం వస్తాయని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 1971-72లో నాటి ముఖ్యమంత్రి పీవీ నర్సింహారావు సర్వేల్ లో తొలి రెసిడెన్షియల్ స్కూల్ ను ప్రారంభించి దేశానికే ఆదర్శంగా నిలిచారని, అక్కడి నుంచి ఎంతోమంది ఐఏఎస్, ఐపీఎస్ లు వచ్చారని గుర్తు చేశారు. ఆ తర్వాత 1984లో సోషల్ వెల్ఫేర్, 2001లో ట్రైబల్ వెల్ఫేర్, 2012లో బీసీ వెల్ఫేర్, రాష్ట్ర ఆవిర్భావం తర్వాత మైనారిటీ వెల్ఫేర్ స్కూళ్లు వచ్చాయన్నారు. అయితే, 2014-ఒ23 మధ్య సుమారు 642 స్కూళ్లు ఏర్పాటైనా.. వాటికి అవసరమైన భవనాలు, ఇతర మౌలిక వసతులు కల్పించలేదని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 1023 గురుకులాలు ఉండగా, కేవలం 400 మాత్రమే సొంత భవనాల్లో ఉన్నాయని, మిగిలిన 616 అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. యంగ్ ఇండియా స్కూల్స్ అందుబాటులోకి వస్తే, అద్దె భవనాలు, అసౌకర్యాల సమస్య ఉండబోదన్నారు. అకడమిక్ బ్లాక్, డార్మిటరీ, డైనింగ్ కమ్ కిచెన్, ప్రిన్సిపల్, టీచింగ్ స్టాఫ్ క్వార్టర్స్, మల్టీపర్పస్ హాల్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, లైబ్రరీ, ప్లే గ్రౌండ్ వంటి అంతర్జాతీయ స్థాయి వసతులు యంగ్ ఇండియా స్కూళ్లలో ఉంటాయన్నారు. మొత్తం 105 స్కూళ్లకు గాను ఇప్పటికే 76 స్కూళ్లకు టెండర్ల ప్రక్రియ పూర్తయ్యిందని, మిగిలిన వాటికి (ఆదిలాబాద్ సహా) త్వరలో టెండర్లు పిలుస్తామని మంత్రి తెలిపారు. ఉపాధ్యాయులు సర్వీసులో కనీసం 5 నుంచి 7 ఏళ్ల మారుమూల ప్రాంతాల్లో (రూరల్ సర్వీస్) పనిచేసేలా నిబంధనలు తేవాలన్న సభ్యుల సూచనను పరిశీలిస్తామని మంత్రి చెప్పారు. ఉస్మానియా యూనివర్సిటీకి వెయ్యి కోట్లు కేటాయించామని మంత్రి గుర్తు చేశారు.

# తెలంగాణలో విద్యావ్యవస్థ ఛిన్నాభిన్నం

- నాటి బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్ విధానాలే కారణం
- ఎబివిపి మహాసభల్లో కేంద్రమంత్రి బండి సంజయ్



హైదరాబాద్, జనవరి5 (జనంసాక్షి) : బీఆర్ ఎస్ పదేళ్ల పాలనలో, కాంగ్రెస్ రెండేళ్ల పాలన ఫలితంగా తెలంగాణలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ ఛిన్నాభిన్నమైందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో 6 వేల స్కూళ్ళు మూసివేస్తే కాంగ్రెస్ పాలనలో వాటిని తెరవకపోగా ఒక్క ఏడాదిలోనే 1500 స్కూళ్ళ మూసివేశారని చెప్పారు. ప్రతి విద్యార్థికి 5 లక్షల భరోసా కార్డు ఇస్తామని గాలికొదిలేశారని, ఫీజు రీయంబర్స్ మెంట్ రాక కాలేజీలు మూతపడుతున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రీయంబర్స్ మెంట్ కోసం తాము ఉద్యమిస్తున్నా కొన్ని కాలేజీ యాజమాన్యాలు మాత్రం ప్రభుత్వానికి భయపడి రాజీ పడుతున్నాయన్నారు. ఫీజు రీయంబర్స్ మెంట్ విషయంలో విద్యార్థులకు ఇబ్బంది పెడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. రాష్ట్రంలో విద్యా సమస్యలపై ఏబీవీపీ చేస్తున్న ఉద్యమాలకు అండగా ఉంటానని బండి సంజయ్ పిలుపునిచ్చారు. హైదరాబాద్ శంషాబాద్ లోని ఎస్సెస్సార్ కన్వెన్షన్ లో సోమవారం ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ హాజరయ్యారు. ఈ సభలకు రాష్ట్ర విద్యార్థి పరిషత్ అధ్యక్షులు హెచ్ సీయూ ప్రొఫెసర్ రావుల క్రిష్ణ, కార్యదర్శి రాంబాబు, కర్నె రామచందర్, గీతాసింగ్, భీమనపల్లి శ్రీకాంత్ హాజరైన ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా పానగల్ కు చెందిన సామాజిక కార్యకర్త, హెచ్‌ఐవీ బాధితులకు, వారి పిల్లలకు అనేక రకాలుగా సేవలందిస్తున్న భీమనపల్లి శ్రీకాంత్ కు 'జనమంచి గౌరీశంకర్ జీ యువ పురస్కార్ ను' కేంద్ర మంత్రి అందజేశారు. అనంతరం మహాసభలను ఉద్దేశించి బండి సంజయ్ ప్రసంగం చేశారు. ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభల సందర్భంగా 'జనమంచి గౌరీశంకర్ జీ యువ పురస్కార్ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉంది. జనమంచి గౌరీశంకర్ జీ వ్యక్తి. విద్యార్థులకు ఐకాన్. ఇంటిపేరును సార్థకం చేసుకున్న జనం మనిషి గౌరీజీ. ఏబీవీపీయే ఆయన జీవితం. బాల్యం నుండి చనిపోయేదాకా ఏబీవీపీకే సిద్ధాంతాలకే అంకితమైన నాయకుడు. ఉమ్మడి ఏపీలో విద్యార్థి పరిషత్ ను అంచెలంచెలుగా ఎదిగేలా చేసిన వ్యక్తి గౌరీజీ. విద్యార్థి నాయకులకు శిక్షణ కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చారు. క్యాపిటేషన్ ఫీజులకు వ్యతిరేకంగా, విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం అనేక రూపాల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించారు. 1983లో నక్సల్స్‌కు వ్యతిరేకంగా తొలి ఉద్యమం ప్రారంభించిన ఏబీవీపీ నాయకుడు గౌరీశంకర్ జీ. ఉగ్రవాదంపై కూడా విద్యార్థులను చైతన్యం చేశారు. ఆర్టికల్ 370 రద్దు, అయోధ్యలో రామ మందిర నిర్మాణం కోసం పోరాడారని బండి సంజయ్ గుర్తు చేశారు. ఫీజు రీయంబర్స్ మెంట్ కోసం మేం యుద్ధం చేస్తుంటే.. కాలేజీ యాజమాన్యాలు వెనకడుగు వేసి రాజీ పడుతున్నాయని ఇబ్బంది పెడుతున్నాయి. ఏబీవీపీ మద్దతిస్తే రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయంబర్స్ మెంట్ పై దిగొస్తుందని కాలేజీ యాజమాన్యాలే చెబుతున్నాయంటే? ఏబీవీపీ అంటే ఏమిటో అర్థం చేసుకోవాలి. దురదృష్టవశాత్తు ఏబీవీపీ చేసే ఉద్యమాలను సోషల్ మీడియా వెల్లడం లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఏడాది వ్యవధిలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ భర్తీ చేస్తామని చేయలేదు. ప్రకటించిన జాబ్ క్యాలెండర్ అమలు చేయడం లేదు. నిరుద్యోగులకు నెలకు రూ.4 వేల చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని ఇప్పటివరకు ఇవ్వలేదు. ప్రతి జిల్లాకు రెసిడెన్షియల్ స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి, సాంపుల్ ఇంప్లిమెంటేషన్ కే పరిమితమయ్యింది. ప్రైవేటు సెక్టారులోని ఉద్యోగాల్లో తెలంగాణ యువతకు 75 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి మాట తప్పిందని కేంద్రమంత్రి విమర్శించారు. విద్యా రంగంలో ఇన్ని సమస్యలున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగాన్ని మొత్తం భ్రష్టు పట్టిస్తోంది. గౌరీ శంకర్ జీ స్ఫూర్తితో పెద్ద ఎత్తున పోరాటాలకు సదరం బిగిస్తాల్సిందిగా ఈ రాష్ట్ర మహాసభల వేదికగా ఏబీవీపీ నాయకులను కోరుతున్నా. అని బండి సంజయ్ అన్నారు.

# మోదీ పాలన ఆశల నుంచి ఆధిపత్యానికి

*2014లో నరేంద్ర మోదీ (బీజేపీ) పాలన మొదలైనప్పుడు, చాలా మంది ప్రజల్లో ఆశతో కూడిన ఒక విశ్వాసం ఏర్పడింది, ఈ ప్రభుత్వం అవినీతి పాలనకు ముగింపు పెడుతుందనీ, ఉపాధి పెంచుతుందనీ, ధరలు తగ్గిస్తుందనీ, దేశాన్ని ఉత్పత్తిపరంగా ఆర్థికపథంలోకి తీసుకెళ్తుందనీనూ. కానీ, మోదీ "డెవలప్‌మెంటు మాట వుత్త రాజకీయ నినాదం మాత్రమే అయింది. ఆ మాట వెనుక పెట్టుబడిదారీ శక్తుల సొంతాస్తీ, లాభాలూ కనిపిస్తున్నాయి. పెద్ద కార్పొరేట్ సంస్థలూ, బ్యాంకింగ్ వ్యవస్థా, రియల్ ఎస్టేట్, మైనింగ్ మాఫియా ఈ ప్రభుత్వం ద్వారా కొత్త దారుల కోసం ఆశించాయి. పదేళ్ళ తర్వాత చూస్తే, ప్రజల జీవితం ఏ కోణంలోనూ మెరుగుపడలేదు. కానీ, పెట్టుబడి (కార్పొరేటర్లు) మాత్రం మరింతగా బలపడింది. ఈ పాలన, ప్రజాభివృద్ధి నమూనా కాదు. ఇది కార్పొరేట్ అనుకూల నమూనా.*

జనంసాక్షి

**నోట్ల రద్దు - దిగువ వర్గంపై ప్రయోగం :** 2016లో ప్రధాని, నరేంద్ర మోదీ 'నోట్ల రద్దు' ప్రకటించారు. ఇది ఆర్థిక శుద్ధి చర్యగా ప్రచారం చేశారు. నల్లధనం వెనక్కి వస్తుందనీ, ప్రతీ పౌరుని అక్కౌంట్లో 15 లక్షల రూపాయలు వేస్తామనీ దంకాకొట్టారు. కానీ, నిజానికి జరిగింది ఏమిటీ? కూలీల, చిన్న వ్యాపారుల, గ్రామీణ మార్కెట్ల మీద దాడి మాత్రమే జరిగింది. నగదు(క్యాష్) మీద నడిచే వ్యవస్థ, ఒక్క రాత్రిలోనే నిలిచిపోయింది. బ్యాంకుల ముందు రెండు మూడు కిలోమీటర్ల వరకూ జనాలు క్యూలు కట్టి, గంటల తరబడి నిలబడ్డారు. అష్టకష్టాలు అనుభవించారు. కోట్లాది మందికి పని లేకుండా పోయింది. తరువాత ఆర్బీఐ విడుదల చేసిన డేటా చూపిన నిజం, ఇంచుమించు చలామణీలో వున్న డబ్బు అంతా వెనక్కి వచ్చేసిందని. దానర్థం, నల్లధనం, అవినీతీ అలానే వుండి, ప్రజల బాధలూ, ఇబ్బందులూ మాత్రం మిగిలాయి. ఈ చర్య వల్ల పెద్ద బ్యాంకులూ, డిజిటల్ పేమెంట్ కంపెనీలూ, ఈ-కామర్స్ కార్పొరేట్లూ బలపడ్డాయి. సంపద దిగువ నుంచి పైకి ఎగబాకింది. కానీ, "నోట్ల రద్దు" ఒక పెద్ద తప్పుడు నిర్ణయంగా మాత్రం ప్రభుత్వం ఎప్పుడూ ఒప్పుకోలేదు!

**జీఎస్టీ - ఆర్థిక కేంద్రీకరణ :** జీఎస్టీ ఒక పన్ను సంస్కరణ కాదు. జీఎస్టీ రాష్ట్రాల ఆర్థిక స్వతంత్రతపై దెబ్బ, ఆర్థిక స్వేచ్ఛపై నియంత్రణ. చిన్న వ్యాపారుల మీద అకౌంటింగ్ భారం మోపింది. నియమాలు తరచుగా మారుస్తూ వుండింది. రాష్ట్రాలు, తమ ఆదాయంపై కేంద్రం దగ్గర చేయి చాచే స్థితికి వచ్చాయి. రాష్ట్రాలకు నష్టపరిహారాలు ఇవ్వడంలో జాప్యం చేసింది. కార్పొరేట్ చైన్ స్టోర్లు మార్కెట్‌ను ఆక్రమించాయి. ఇది రాజకీయ కేంద్రీకరణకు ఆర్థిక బాట వేసింది. ఫెడరలిజం బలహీనపడింది. కేంద్రం బలపడింది. 'జీఎస్టీ' కూడా తప్పుడు నిర్ణయమే, కానీ ఒప్పుకోలేదు!

**కార్మికచట్టాల మార్పులు - శ్రమ హక్కుల కోత :** మోదీ ప్రభుత్వం, నాలుగు కొత్త లేబర్ కోడ్స్ అమలుచేసి, పనిగంటలు పెంచింది. శ్రామికవర్గం ఎన్నో ఏళ్ల పోరాటాలతో సాధించుకున్న పనిగంటల్ని, చట్టంతో వెనక్కు తీసుకుపోయింది. యూనియన్ల శక్తిని తగ్గించింది. కాంట్రాక్ట్ పనిని విస్తరించింది. ఇవి పెట్టుబడిదారుల కోసం తయారుచేసిన చట్టాలు. శ్రామిక వ్యతిరేక చట్టాలు. కార్మికులు అస్థిరతకి గురయ్యారు.

**వ్యవసాయం - రైతులపై ప్రయోగాలు :** మూడు కొత్త వ్యవసాయ చట్టాలు ప్రవేశపెట్టి, రైతులను కార్పొరేట్ మార్కెట్ చేతుల్లో పెట్టే ప్రయత్నం చేసింది బీజేపీ ప్రభుత్వం. ధర (ఎంఎస్పీ) హామీ బలహీనపడింది. రైతుల దీర్ఘకాల పోరాటం తర్వాత ప్రభుత్వం వెనక్కి తగ్గింది. కానీ, ఈలోగా రైతుల జీవితం కుదేలైంది.

**కోవిడ్ - పాలన వైఫల్యం :** అకస్మాత్తుగా నాలుగు గంటల నోటీసుతో నరేంద్ర మోదీ 'లాక్‌డౌన్ల ప్రకటించారు. ఇది శాస్త్రీయ నిర్ణయం కాదు, అస్తవ్యస్తమైన నిర్ణయం. వలస కూలీలు రోడ్లపై వందల కిలోమీటర్ల పొడుగునా నడిచారు. హాస్పిటల్లో ఆక్సిజన్ కొరతతో వేలాది మంది చనిపోయారు. లక్షల సంఖ్యలో మృతులని శ్మశానాల్లో కాల్చేశారు. కానీ, మృతుల లెక్కను తగ్గించే ప్రయత్నం జరిగింది. ఇక్కడ ప్రజల జీవితం కాదు, ఇమేజ్ ముఖ్యం అయింది. పళ్ళేలు మోగించడం, దీపాలు వెలిగించడం పరిష్కారం కాదు. అవి రాజకీయ నాటకాలు. ఇది ప్రభుత్వ వైఫల్యాన్నీ, చేతగానితనాన్నీ రుజువు చేశాయి.

**ప్రైవేటీకరణ - ప్రజాసంపద అమ్మకం :** రైల్వే, బ్యాంకులూ, ఎయిర్ పోర్టులూ, ఓడరేవులూ, బొగ్గు గనులూ, పర్వత శ్రేణులూ, అన్నీ ప్రైవేట్ చేతుల్లోకి వెళ్లాయి. ప్రకృతి సంపదని ప్రభుత్వం ఆస్తిపరులకు అమ్మకానికి పెట్టేసింది. దాంతో, ధరలు పెరిగాయి. ఉపాధి తగ్గింది. లాభం, కార్పొరేట్ ఖాతాల్లోకి వెళ్లింది.




**పర్యావరణంపై దాడి - భూమి అమ్మకం :** గనులూ, రహదారులూ, ఎక్స్‌ప్రెస్‌వేలూ, ఇండస్ట్రియల్ కారిడార్లూ అంటూ అరణ్యాలు నరికి వేశారు, కొండల్ని మాయంచేశారు. పర్యావరణ అనుమతులను వేగంగా ఇచ్చారు. గిరిజన భూముల్ని కంపెనీలకు అప్పగించారు. ప్రజల జీవన వనరులు కూలిపోయాయి. నీరూ, గాలీ, నేల కాలుష్యాలు పెరిగాయి. ఇది అభివృద్ధి కాదు, దోపిడీ, ప్రకృతి సంపద దోపిడీ.

**వాయుకాలుష్యం - శ్వాస హక్కుపై దాడి :** ఉత్తర భారతం, ప్రపంచంలోనే అత్యంత కాలుష్యప్రాంతాల జాబితలోకి చేరింది. పిల్లల ఊపిరితిత్తులు దెబ్బతింటున్నాయి. ఇప్పటికే ఎంతోమంది ప్రజలు అనారోగ్యానికి గురై, చనిపోయారు. కానీ, ప్రభుత్వ చర్యలు ప్రచారానికి పరిమితమయ్యాయి. ప్రభుత్వపరంగా బడ్జెట్, నియంత్రణా, అమలూ అన్నీ బలహీనమయ్యాయి.

**నీటి కాలుష్యం - జీవన నీటిపై దాడి :** నదులు విషపు కాలువలుగా మారాయి. పట్టణాల మురుగు, నేరుగా నదుల్లోకి వెళ్తోంది. గంగానది శుద్ధి పేరుతో వేల కోట్ల రూపాయలు ఖర్చయ్యాయి. కానీ, నీటి నాణ్యత మెరుగు పడలేదు. గ్రామీణ ప్రజలు విషపు నీటిని తాగుతున్నారు. జబ్బులు పాలవుతున్నారు.

**స్మార్ట్ సిటీలు - పేదల బహిష్కరణ :** వంద స్మార్ట్ సిటీలు, 1 లక్ష 64 వేల కోట్ల రూపాయల ఖర్చు! 'స్మార్ట్ సిటీ' సాంకేతిక ప్రాజెక్ట్ కాదు, పెట్టుబడిదారీ రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్. నగర భూమిని కార్పొరేట్ మార్కెట్‌లోకి తేవడానికి తయారైన రాజకీయ ప్యాకేజీ. "డిజిటల్ గవర్నెన్స్, "ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటరు వంటి పదాలు ఆధునిక ముసుగులు మాత్రమే. వాస్తవంలో ఇవి భూమి ధరలను పెంచే ప్రణాళికలు. పేదల కాలనీలను తొలగించే ఆయుధాలు. పేదలను నగరాల పొలిమేరల్లోకి నెట్టేసే మార్గాలు. కార్పొరేట్ నిర్మాణ కంపెనీలకు లాభాల హైవేలు.

**ఇండోర్ ఘటన :** ఈ నమూనా లోపలి అసలు విషయాన్ని బయటపెట్టింది. దేశంలోనే అగ్రశ్రేణి స్మార్ట్ సిటీ అని చెప్పుకున్న నగరంలోనే మురుగు నీరు, తాగునీటిలోకి ప్రవేశించింది. ఇప్పటికే 14 మంది ప్రజలు చనిపోయారు. రెండు వందల మంది ఆసుపత్రుల పాలయ్యారు. వందలాది మంది జబ్బుపడి వున్నారు. "మానిటర్డ్ సిస్టము, "24 గంటల నిఘా" అన్న మాటలు పేపర్ మీదే మిగిలాయి. ఇది సాంకేతిక వైఫల్యం కాదు, పాలనా నిర్లక్ష్యం.

**స్త్రీలపై దాడులు - భద్రతా వైఫల్యం :** అత్యాచారాలూ, లైంగిక హింస కేసులూ పెరుగుతూనేవున్నాయి. న్యాయం జరగడం లేదు. రాజకీయ ఆశ్రయంతో నిందితులు తప్పించుకుంటున్నారు. ఇది చట్ట వైఫల్యం.

**నిరుద్యోగం - ఖాళీ చేతులు :** ఉపాధి పెరుగుదల ఆగిపోయింది. తయారీ రంగం నిలిచిపోయింది. యువత, కాంట్రాక్ట్ పనుల్లో ఇరుక్కుంది. ప్రభుత్వ ప్రకటనలు గణాంకాలను అలంకరించాయి.

**విద్య, ఆరోగ్యం - కుదింపు :** ప్రభుత్వ విద్యా సంస్థల నిధులు తగ్గిపోయాయి. ప్రైవేట్ విద్య ఖరీదైంది. ఎందరో పేద విద్యార్థులు విద్యకి దూరమయ్యారు. ప్రభుత్వ ఆసుపత్రులు నిధుల కొరతతో నడుస్తున్నాయి. ఆరోగ్య రంగం ప్రైవేట్ ఆధిపత్యంలోకి వెళ్లింది. ప్రైవేట్ ఆసుపత్రులు ఖరీదైన వ్యాపార కేంద్రాలుగా మారాయి. ఇది పేదల జీవన హక్కుపై దాడి.

**మీడియా, సంస్థలూ - జాతీయ భద్రత :** ప్రశ్నించే మీడియా గొంతు బలహీనపడింది. బడా పెట్టుబడిదారులు మీడియాని తమ గుప్పెట్లో పెట్టుకున్నారు. దర్యాప్తు సంస్థల్ని ప్రభుత్వం రాజకీయ ఆయుధాలుగా మార్చుకుంది. ఇది ప్రజాస్వామ్య ఖాళీతనాన్ని చూపిస్తోంది. ఈ ప్రభుత్వం జాతీయ భద్రతని కూడా బ్రాండింగ్‌గా మార్చేసింది. పుల్వామా, పహల్గాం వంటి విషాదాలను ఓటు రాజకీయానికి వాడుకుంది. ప్రశ్నలు అడిగే వారిని దేశద్రోహులుగా ముద్ర వేశారు. ఇవి భయ రాజకీయాలు, నియంత్రణ రాజకీయాలు. మిలటరీ చర్యల ద్వారా ప్రభుత్వం తన వైఫ్యల్యాల్ని కప్పిపుచ్చడానికి ప్రయత్నించింది.

"విశ్వగురు"గా మోదీ షో ఫ్లాప్ అయింది. డొనాల్డ్ ట్రంప్ వాణిజ్యంపై పెట్టే ఒత్తుళ్ళూ, భారత ఉ పాక్ యుద్ధం ఆపానని ట్రంప్ పదేపదే ప్రకటించడం, అధికశాతం పన్నులు విధించడం, వ్యాపార సంబంధాలు ఆగిపోవడం వంటివన్నీ కారణమయ్యాయి. పది సంవత్సరాల్లో స్మార్ట్ సిటీల పేరుతో, వివిధ రకాల పథకాల పేరుతో 22 లక్షల కోట్ల రూపాయలు ఖర్చయ్యాయని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. అందులో 7 లక్షల కోట్ల రూపాయలు ప్రధాని మోదీ ఫోటోల కోసం, ప్రకటనల కోసం ఖర్చయింది! ఈ డబ్బు ప్రజల పన్నుల నుంచి వచ్చిందే. 22 మంత్రిత్వశాఖలు, గత పది సంవత్సరాలలో పెట్టిన ఖర్చు అక్షరాల 27 లక్షలు! కానీ, నేల మీద మార్పు కనబడడం లేదు. నీరు శుభ్రంగా లేదు. గాలి శుభ్రంగా లేదు. రహదారులు భద్రంగా లేవు. ప్రభుత్వ ఆసుపత్రులు కిటకిటలాడుతున్నాయి. పాఠశాలలు ఉపాధ్యాయుల కోసం ఎదురు చూస్తున్నాయి. విద్యలో నాణ్యత లేదు. స్కూల్, కాలేజీ సిలబస్లు అశాస్త్రీయంగా తయారుచేస్తున్నారు. కానీ, హోర్డింగులు మాత్రం మెరిసిపోతున్నాయి.

**ఆర్థిక వాస్తవం :** విదేశీ వేదికలపై ఫోటోలూ, అవార్డులూ అంటూ ఒక కొత్త రకం 'రాజకీయ మార్కెటింగ్‌ని మోదీగారు ఆరంభించారు! కానీ, లోపల తయారీ రంగం కుదేలైంది. ఎఫ్‌డీఐ తగ్గింది. రూపాయి బలహీనమైంది. ధరలు పెరిగాయి. ఉపాధి పెరగలేదు. 80 కోట్ల మంది ఉచిత రేషన్ మీద ఆధారపడ్డారు. ప్రభుత్వానికి ఇవన్నీ అనవసరం! ఇది సంక్షేమ విజయమా? ఆర్థిక వైఫల్యానికి ప్యాచ్ వర్కా? "2047 విజను ఒక హోర్డింగ్లపై కనిపించే ఒక నినాదంగా మాత్రమే కాగలదు. దేశ భవిష్యత్తు ప్రజల చేతుల్లో కాదు, కార్పొరేట్ ఖాతాల్లోకి జారుతుంది. ఈ వాస్తవాన్ని చూడగలగడం మొదటి అడుగు. దాన్ని మార్చడం రెండో అడుగు. ఈ మొత్తం ప్రక్రియ ఒక విషయాన్ని స్పష్టం చేస్తోంది, అబద్ధాల ప్రచారాలతో, అపజయాలని మరిపించడంతో, విధేయుల మెచ్చుకోళ్లతో నిండివున్న ప్రజాస్వామ్యం నెమ్మదిగా కుళ్లిపోతుందని. సంస్థలు నిర్వీర్యం అవుతు న్నాయి. ప్రశ్న అడిగే గొంతులు బలహీనపడు తున్నాయి. 'ఎన్నికలు' ఉపాధీ, ఆరోగ్యం, విద్యా వంటి విషయాలపై కాకుండా భయమూ, గుర్తింపూ, నెహ్రూపై దాడులూ వంటివాటితో కూడిన రాజకీయాలపై నడుస్తున్నాయి. అసమ్మతి (బేధాభిప్రాయం) కూడా వీరికి బెదిరింపుగా కనిపిస్తుంది. ఈ పాలన, వ్యక్తి చుట్టూ తిరిగే పాలన. ఇది కార్పొరేట్ పెట్టుబడికి సేవచేసే పాలన. ఇది కార్పొరేట్ లాభాల కోసం నడిచే రాజ్యం. సంస్థలు బలహీనపడు తున్నాయి. ప్రజల జీవితాలు మరింత కఠినమవుతున్నాయి. ఇది వ్యక్తి వైఫల్యం కాదు, వ్యవస్థ వైఫల్యం. అందుకే, ప్రభుత్వం జరిగిన నష్టాలనీ, వైఫల్యాలనీ సరిచేయవలసింది పోయి, వాటిని తన స్మృతిపటం నించి పూర్తిగా తుడిచివేసే ప్రయత్నం చేస్తోంది! భవిష్యత్తు ప్రమాదంలో ఉంది. ఈ వ్యవస్థకు ప్రత్యామ్నాయం, ప్రజల రాజకీయ చైతన్యం మాత్రమే. అదే భవిష్యత్తు దారి. మార్క్సిస్టు దృక్కోణంలో ఇది క్లాసిక్ నమూనా. పెట్టుబడి, తన సంక్షోభాలను ప్రజల మీదికి నెట్టుతుంది. రాజ్యం, తన అధికారాన్ని కేంద్రీకరిస్తుంది. నాయకుడు, ఒక ప్రతీకగా మారతాడు. నిజం, ఒక అద్దంకిగా మారుతుంది. నటన, పాలన స్థానాన్ని ఆక్రమిస్తుంది.

ఆర్కే వెంకట్
8096480227
హైదరాబాద్

రాజకీయ నిర్లక్ష్యం పెరిగినప్పుడు..

# ప్రజాస్వామ్యం లోపలి నుంచి క్షణిస్తుంది

రాజ్యాంగ స్ఫూర్తి నైతికత కోల్పోయిన రాజకీయ వ్యవస్థ సమాజానికి పెనుముప్పుగా మారుతోందన్న వాస్తవం నేటి భారత రాజకీయ పరిస్థితుల్లో స్పష్టంగా కనిపిస్తోంది. ప్రజాస్వామ్యం అనేది కేవలం ఎన్నికలు జరిగే ప్రక్రియ మాత్రమే కాదు, అది విలువలపై నిలబడిన జీవన విధానం. రాజ్యాంగం ప్రజలకు హక్కులు ఇచ్చినట్లే పాలకులకు బాధ్యతలు కూడా విధించింది. కానీ ఆ బాధ్యతల పట్ల నిర్లక్ష్యం పెరిగినప్పుడు ప్రజాస్వామ్యం లోపలినుంచి క్షణించడం ప్రారంభమవుతుంది.

భారత రాజకీయ వ్యవస్థ పునాది 19వ శతాబ్దం చివరలోనే నైతిక విలువలతో రూపుదిద్దుకుంది. 1885 సంవత్సరంలో రాజకీయ చైతన్యం సంస్థాగత రూపం దాల్చిన నాటి నుంచి స్వాతంత్ర్యం వరకు రాజకీయాల్లో త్యాగం, సేవ, ప్రజా బాధ్యత ప్రధానంగా కనిపించాయి. వ్యక్తిగత లాభాలకంటే జాతీయ స్వేచ్ఛ, ప్రజా హితం ముఖ్య లక్ష్యాలుగా ఉండేవి. 1905 నుండి 1942 మధ్యకాలంలో సాగిన ఉద్యమాలు రాజకీయాలను ప్రజల జీవితాలతో ముడిపెట్టాయి. ఆ కాలంలో రాజకీయ కార్యకర్తలలో సుమారు 90% మంది స్వచ్ఛందంగా, పదవులు ఆశించకుండా పనిచేయడం రాజకీయ నైతికతకు ఉదాహరణగా నిలిచింది.

1947లో స్వాతంత్ర్యం అనంతరం 1950లో రాజ్యాంగం అమలులోకి రావడంతో దేశ పాలనకు స్పష్టమైన నైతిక దిశ ఏర్పడింది. న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి విలువలు రాజకీయ నిర్ణయాలకు ఆధారంగా నిలిచాయి. 1952లో జరిగిన తొలి సాధారణ ఎన్నికల్లో 45% ఓటింగ్ నమోదు కావడం ప్రజాస్వామ్యంపై ప్రజల విశ్వాసాన్ని ప్రతిబింబించింది. ఆ సమయంలో ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల్లో కేవలం 5% మందికే నేర ఆరోపణలు ఉండటం రాజకీయ నైతికత స్థాయిని సూచిస్తుంది. అయితే ఈ స్థితి ఎక్కువ కాలం కొనసాగలేదు. 1967 సంవత్సరానంతరం రాజకీయాల్లో అధికార కేంద్రీకరణ పెరిగింది. పార్టీ వ్యవస్థల్లో అంతర్గత ప్రజాస్వామ్యం క్రమంగా తగ్గింది. 1975లోని రాజకీయ పరిణామాలు ప్రజాస్వామ్య నైతికతపై తీవ్ర ప్రభావం చూపాయి. ఆ తరువాత ప్రజాస్వామ్యం పునరుద్ధరించబడిన ప్పటికీ, రాజకీయ విలువల పునరావాసం పూర్తిగా జరగలేదు.

జనంసాక్షి

1980 సంవత్సరాల నాటికి ఎన్నికల రాజకీయాల్లో ధనబలం కీలక పాత్ర పోషించడం మొదలైంది. 1970 సంవత్సరంలో ఒక పార్లమెంట్ స్థానానికి ఖర్చు సగటున 1 లక్షలు ఉంటే, 1990 సంవత్సరానికి అది 25 లక్షలకు పెరగడం రాజకీయాల్లో పెట్టుబడి ధోరణిని తీసుకొచ్చింది. రాజకీయాలు సేవాభావం నుంచి లావాదేవీల దిశగా మళ్లాయి. 1991 సంవత్సరానంతరం ఆర్థిక విధాన మార్పులతో రాజకీయ నిర్ణయాలపై ఆర్థిక శక్తుల ప్రభావం మరింత పెరిగింది. 2000 సంవత్సరానికి ఎన్నికల నిధుల్లో సుమారు 60% ప్రైవేటు వనరులపై ఆధారపడిన పరిస్థితి ఏర్పడింది. 2000 సంవత్సరానంతరం రాజకీయ నైతిక సంక్షోభం మరింత స్పష్టంగా బయటపడింది. 2004 సంవత్సరంలో నేర ఆరోపణలు ఉన్న అభ్యర్థుల శాతం 24%గా ఉండగా, 2019 సంవత్సరానికి అది 43%కు చేరింది. శాసనసభలు, పార్లమెంట్ పనితీరును పరిశీలిస్తే 1952 నుండి 1962 మధ్యకాలంలో సభ సమయం సుమారు 90% సమర్థంగా వినియోగించబడితే, 2010 నుండి 2020 మధ్యకాలంలో అది 60%కు పడిపోయింది. ప్రజా సమస్యలపై చర్చల స్థానంలో అంతరాయాలు రాజకీయ సంస్కృతిగా మారాయి.

రాజ్యాంగ స్ఫూర్తి కంటే పార్టీ ప్రయోజనాలు రాజకీయ నిర్ణయాలను నియంత్రిస్తున్నాయి. సామాజిక న్యాయం విధానంగా కాకుండా నినాదంగా పరిమితమవుతోంది. 2015 నుండి 2022 మధ్యకాలంలో సంక్షేమ పథకాల నిధుల్లో సుమారు 30% లక్ష్య వర్గాలకు చేరలేదన్న అంచనాలు రాజకీయ బాధ్యతారాహిత్యాన్ని స్పష్టంగా చూపుతున్నాయి. సంక్షేమ పథకాలు ప్రజా సేవ సాధనాలుగా కాకుండా ఎన్నికల సాధనాలుగా మారుతున్న పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది. ఈ నైతిక పతనం ప్రభావం సమాజంపై తీవ్రంగా పడుతోంది. యువతలో ప్రజాస్వామ్యంపై నిరాశ 1990 సంవత్సరంలో 15%గా ఉండగా, 2020 సంవత్సరానికి అది 40%కు పెరగడం ప్రమాదకర సంకేతం. రాజకీయాలపై విశ్వాసం తగ్గడంతో ప్రజలు ప్రశ్నించే పౌరులుగా కాకుండా మౌన వీక్షకులుగా మారుతున్నారు. ఆర్థిక అసమానతలు కూడా ఇదే దిశగా పెరుగుతున్నాయి. 1980 సంవత్సరంలో అత్యధిక ఆదాయం పొందే 10% ప్రజల వద్ద మొత్తం సంపదలో 30% ఉండగా, 2020 సంవత్సరానికి అది 55%కు చేరింది. పాలనా నిర్ణయాలు సామాన్యుల కంటే శక్తివంతుల పక్షన నిలుస్తున్నాయనే భావన బలపడుతోంది.

పార్టీ మార్పిడులు, రాజకీయ లావాదేవీలు ప్రజల మాండేటును అపహాస్యం చేస్తున్నాయి. 1985 నుండి 1995 మధ్యకాలంలో ఎన్నికైన ప్రతినిధుల్లో సుమారు 20% మంది పార్టీలు మార్చడం ప్రజాస్వామ్య విశ్వసనీయతను దెబ్బతీసింది. మీడియా పాత్ర కూడా రాజకీయ నైతికత పతనంలో భాగమైంది. 1990 సంవత్సరానికి ముందు విధానాలపై సాగిన చర్చలు, 2010 సంవత్సరానంతరం సుమారు 70% వ్యక్తిగత ఆరోపణలకే పరిమితమయ్యాయి. దీని వల్ల ప్రజా అవగాహన మరింత తగ్గింది. స్థానిక సంస్థల స్థాయిలోనూ నైతిక సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. 2005 నుండి 2020 మధ్యకాలంలో నిధుల దుర్వినియోగ కేసులు 3 రెట్లు పెరగడం ప్రజాస్వామ్యం అడుగుజాడల్లోనే బలహీనమవుతోందన్న సూచన. విద్యా వ్యవస్థలో పౌర శిక్షణకు కేటాయించిన సమయం 1980 సంవత్సరంలో 10%గా ఉండగా, 2020 సంవత్సరానికి అది 4%కు తగ్గడం భవిష్యత్ పౌరుల్లో రాజ్యాంగ అవగాహన తగ్గడానికి కారణమవుతోంది. రాజ్యాంగం కేవలం పాలకులకు మార్గదర్శకం కాదు, ప్రజలకు కూడా బాధ్యతను విధిస్తుంది. ప్రజలు ప్రశ్నించని రాజకీయ వ్యవస్థ జవాబుదారీగా ఉండదు. ప్రజాస్వామ్యం బతకాలంటే ప్రజలు చైతన్యవంతమైన పౌరులుగా మారాలి. రాజకీయాలు అధికార సాధనంగా కాకుండా ప్రజాసేవ మార్గంగా మారినప్పుడే రాజ్యాంగం జీవిస్తుంది. లేకపోతే రాజ్యాంగ స్ఫూర్తి నైతికత లేని రాజకీయ వ్యవస్థ సమాజాన్ని నెమ్మదిగా లోపలినుంచి ఖాళీ చేస్తుంది. రాజ్యాంగ విలువల పునరావిష్కరణే దేశ రాజకీయ భవిష్యత్తుకు ఏకైక భద్రమైన దారి.

2.ఈ పరిస్థితుల్లో రాజకీయ నైతికత పతనం కేవలం రాజకీయ వ్యవస్థకే పరిమితం కాకుండా సామాజిక జీవనంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతోంది. చట్టాలు ఉన్నప్పటికీ వాటి అమలుపై ప్రజల్లో నమ్మకం తగ్గుతోంది. చట్టం అందరికీ సమానమన్న భావన బలహీనపడినప్పుడు, సమాజంలో అసహనం పెరుగుతుంది. 2000 నుండి 2020 మధ్యకాలంలో రాజకీయ సంబంధిత నేరాల్లో శిక్ష పడిన కేసుల శాతం కేవలం 12% మాత్రమే ఉండటం న్యాయసమానత్వంపై ప్రజల విశ్వాసాన్ని తీవ్రంగా దెబ్బతీసింది. రాజకీయ నాయకత్వం నైతికంగా బలహీనపడినప్పుడు పరిపాలనా వ్యవస్థ కూడా అదే దిశగా జారిపోతుంది. అధికార యంత్రాంగంలో విధేయత కంటే విధేయత నటన పెరుగుతుంది. విధి నిర్వహణలో ధైర్యం తగ్గి, రాజకీయ ఆదేశాలకే ప్రాధాన్యం పెరుగుతుంది. దీని ప్రభావంగా ప్రజా సేవల నాణ్యత క్షణిస్తుంది. 2010 నుండి 2020 మధ్యకాలంలో ప్రజా ఫిర్యాదుల సంఖ్య సుమారు 2 రెట్లు పెరగడం పరిపాలనా వ్యవస్థపై ప్రజల అసంతృప్తిని స్పష్టంగా చూపుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయ నైతికత లోపం మరింత తీవ్రమైన రూపం దాలుస్తోంది. స్థానిక సంస్థలు ప్రజాస్వామ్యానికి పునాదులుగా ఉండాల్సిన చోట, వ్యక్తిగత ఆధిపత్యాలకు వేదికలుగా మారుతున్నాయి. 2005 నుండి 2020 మధ్యకాలంలో స్థానిక సంస్థల నిధుల దుర్వినియోగానికి సంబంధించిన విచారణలు 3 రెట్లు పెరగడం ఈ వాస్తవానికి నిదర్శనం. ప్రజలు ప్రత్యక్షంగా ఎదుర్కొనే పాలన స్థాయిలోనే నైతిక పతనం చోటుచేసుకుంటే, ప్రజాస్వామ్యం బలపడటం అసాధ్యం.

రాజకీయ నైతికత క్షణించడంతో సామాజిక విభజనలు మరింత లోతుగా మారుతున్నాయి. కులం, మతం, ప్రాంతం వంటి అంశాలు రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించబడుతున్నాయి. 1990లో సామాజిక ఉద్రిక్తతలతో సంబంధం ఉన్న రాజకీయ సంఘటనలు పరిమితంగా ఉండగా, 2020 సంవత్సరానికి అవి గణనీయంగా పెరిగినట్లు విశ్లేషణలు సూచిస్తున్నాయి. ఇది ప్రజల మధ్య విశ్వాసాన్ని విచ్ఛిన్నం చేస్తోంది. యువత రాజకీయాల పట్ల చూపుతున్న నిరాసక్తత కూడా ఇదే క్రమంలో పెరుగుతోంది. 18 నుండి 25 వయస్సు గల యువతలో రాజకీయ చర్చల్లో పాల్గొనే శాతం 2000 సంవత్సరంలో 45%గా ఉండగా, 2020 సంవత్సరానికి అది 25%కు పడిపోయింది. ఇది భవిష్యత్ నాయకత్వానికి తీవ్రమైన సంక్షభ సూచన. న్యాయవ్యవస్థ రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడే ప్రయత్నం చేస్తున్నప్పటికీ, రాజకీయ సంకల్పం లేకపోతే న్యాయ తీర్పులు కూడా పరిమిత ప్రభావానికే లోనవుతున్నాయి. 1995 నుండి 2015 మధ్యకాలంలో ప్రజాహిత వ్యాజ్యాలు 4 రెట్లు పెరిగినా, తీర్పుల అమలులో జాప్యం ప్రజల్లో నిరాశను పెంచింది. న్యాయం ఆలస్యమైతే అన్యాయమే అన్న భావన బలపడుతోంది. మీడియా ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా వ్యవహరించాల్సిన బాధ్యతను క్రమంగా కోల్పోతోంది. ప్రజా ప్రయోజనాలకన్నా రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యం పెరుగుతోంది. 2010 సంవత్సరానంతరం రాజకీయ వార్తల్లో విశ్లేషణ కంటే ఉత్కంఠ సృష్టించే అంశాల శాతం సుమారు 65%కు పెరిగినట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. ఇది ప్రజలను ఆలోచించే పౌరులుగా కాకుండా స్పందించే ప్రేక్షకులుగా మార్చుతోంది. ఈ మొత్తం పరిణామాలన్నీ ఒక విషయాన్ని స్పష్టంగా చెబుతున్నాయి. రాజ్యాంగ స్ఫూర్తి రాజకీయ వ్యవస్థలో జీవించి లేకపోతే, ప్రజాస్వామ్యం కేవలం ఎన్నికల యంత్రాంగంగా మిగులుతుంది. ప్రజల భాగస్వామ్యం తగ్గి, పాలకుల స్వేచ్ఛ పెరుగుతుంది. ఈ అసమతుల్యతే రాజకీయ పతనానికి మూలకారణం.

ఈ పరిస్థితి నుంచి బయటపడాలంటే రాజకీయ సంస్కరణలు కేవలం చట్టాల స్థాయిలో కాకుండా నైతిక స్థాయిలో జరగాలి. రాజకీయ పార్టీల్లో అంతర్గత ప్రజాస్వామ్యం తప్పనిసరి కావాలి. అభ్యర్థుల ఎంపికలో నైతిక ప్రమాణాలు అమలు చేయాలి. ఎన్నికల ఖర్చులపై కఠిన నియంత్రణలు విధించాలి. ప్రజల్లో రాజ్యాంగ అవగాహన పెంచే ఉద్యమాలు అవసరం. ప్రజాస్వామ్యం బతకాలంటే ప్రజలు కేవలం ఓటర్లు కాకుండా ప్రశ్నించే పౌరులుగా మారాలి. రాజ్యాంగం ఇచ్చిన హక్కులను ఉపయోగించడమే కాకుండా, విధించిన బాధ్యతలను కూడా స్వీకరించాలి. రాజకీయాలు అధికార సాధనంగా కాకుండా ప్రజాసేవ మార్గంగా మారినప్పుడే రాజ్యాంగం జీవిస్తుంది. నైతికత లేని రాజకీయ వ్యవస్థ కొనసాగితే సమాజం నెమ్మదిగా లోపలినుంచి ఖాళీ అవుతుంది. రాజ్యాంగ స్ఫూర్తి పునరావిష్కరణే ఈ దేశ ప్రజాస్వామ్యానికి, సామాజిక స్థిరత్వానికి, భవిష్యత్ భద్రతకు ఏకైక మార్గం.



డాక్టర్. రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయం

# ఆకాశయయానంలో ఆధిపత్యం

అదానీ సమూహం ఆపరేట్ చేస్తున్న విమానాశ్రయాలకు ట్రాఫిక్ ను పెంచాలన్న లక్ష్యంతో విదేశీ విమాన సంస్థలకు ఎక్కువ ఎగుమతి హక్కులు అనే కోరికను, మోదీ ప్రభుత్వ ఎదుట అదానీ గ్రూప్ ఒక వ్యూహాత్మక డిమాండ్ పెట్టారు. ఈ సూచనను తీసుకురావడానికి గ్రూప్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఫ్లైదుబాయ్ వంటి వాయుయాన సంస్థలకు మరిన్ని సీట్లను విడుదల చేయాలని, ఇందులో యుఎఇ, సౌదీ అరేబియా, ఖతార్, సింగపూర్, ఇండోనేషియా, మలేషియాలతో ద్వైపాక్షక ఒప్పందాలను వేగవంతం చేయాలని అదానీ గ్రూప్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ విధానం భారతదేశానికి చెందిన రెండు అతి పెద్ద ఎయిర్లైన్స్ సంస్థలు, మరియు విమానాశ్రయాలు పెట్టుబడిదారుల మధ్య భేదాభిప్రాయాలు ఏర్పడటానికి దారితీసింది.

**మూడు మూల శక్తుల మధ్య ఘర్షణ :** అదానీ గ్రూప్: భారతదేశంలోని ఎనిమిది ప్రైవేట్ విమానాశ్రయాలను ఆపరేట్ చేస్తూ, 2030 నాటికి టెర్మినల్స్, రన్వేలు, ప్రయాణికుల సదుపాయాల కోసం 11.1 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టాలని ఈ గ్రూప్ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ పెద్ద పెట్టుబడులకు సరిపడా ట్రాఫిక్ లభించాలని ఆసక్తి కలిగి ఉంది. ప్రయాణికులకు మరిన్ని ప్రత్యామ్నాయాలు, సౌకర్యాలు అందించడం భారతీయ విమానాశ్రయాలను ప్రపంచస్థాయి హబ్బులుగా మార్చడానికి కీలకంగా పని చేస్తామని అదానీ గ్రూప్ చెప్తుతుంది. ఇది కేవలం భారతీయ ఎయిర్లైన్స్‌కు పోటీకి సిద్ధంగా ఉన్నాయా ? లేదా ? అనే దానిపై ఆధారపడి ఉండకూడదని అదానీ గ్రూప్ (సమూహం) కేంద్ర (మోదీ) ప్రభుత్వానికి తెలిపింది.

జనంసాక్షి

**భారతీయ ఎయిర్లైన్స్ (ఎయిర్ ఇండియా, ఇండిగో):** వారి వ్యాపార ప్రయోజనాల కోసం విదేశీ ఎయిర్లైన్స్ ముందుకు రాకుండా కాపాడుకోవాలని ఆసక్తి కలిగి ఉన్నాయి. ప్రత్యేకించి పశ్చిమ ఆసియా ఎయిర్లైన్స్, వారి ప్రభుత్వాల నుంచి అపారమైన నగదు మద్దతు, రాయితీలతో పోటీ చేస్తే, అది అన్యాయమైన పోటీగా భావిస్తు న్నాయి. ఎయిర్ ఇండియా సీఈఓ క్యాంప్బెల్ విల్సన్, విదేశీ ఎయిర్లైన్స్ తీస్తుళ్లే 70 శాతం కంటే ఎక్కువ భారతీయ ప్రయాణికులు ఇతర దేశాలకు వెళ్లేవారని, ఆ ఆదాయం భారత సంస్థలకు దక్కకుండా పోతుందని వాదించారు. 2016 జాతీయ పౌర విమానయాన విధానం, భారతీయ ఎయిర్లైన్స్ తమ ఎగుమతి హక్కులలో 80 శాతం ఉపయోగించిన తర్వాతే అదనపు హక్కులు మంజూరు చేయాలని నియమం చేస్తుంది.

**ఇప్పుడు రెండు వైపులా ఉన్న ప్రమాదాలు:** విదేశీ ఎయిర్లైన్స్ వాటాలను పెంచితే, దుబాయ్, అబుదాబి, దోహా వంటి ప్రాంతాల్లో వాయు యాన మార్గాలు అధికంగా ఉండడం వల్ల, యూరప్, ఉత్తర అమెరికాకు వెళ్లే ప్రయాణికులు గల్ఫ్ ఎయిర్లైన్స్ వైపు మళ్లే అవకాశం ఉంది. దీనివల్ల భారత సంస్థల నేరుగా ప్రయాణికులను తీస్తుళ్లే విమానాలకు బలం తగ్గే ప్రమాదం ఉంది. ఆర్థికంగా బలంగా ఉన్న ఖతార్, యుఎఇ ఎయిర్లైన్స్ సరుకు ధరలను ఎక్కువగా తగ్గించి టిక్కెట్ల ధరలను తగ్గించగలవు. ఇది భారతీయ ఎయిర్లైన్స్ పట్ల పోటీని పెంచుతుంది. ఈ సందర్భంలో, భారతదేశం వరకు విమానాలు రావడం లేదు అయితే, దేశీయ ఎయిర్లైన్స్ పూర్తిగా అంతర్జాతీయ ప్రయాణికులను సేకరించే సంస్థలుగా మిగిలిపోవచ్చు.

**అదానీ విమానాశ్రయాల కోసం ప్రమాదం:** ప్రస్తుత విధానం కొనసాగితే, అదానీ సమూహం విమానాశ్రయాలకు చేస్తున్న విశేష పెట్టుబడులు ఎక్కువగా లాభం చేకూర్చకపోవచ్చు. ఎయిర్ ఇండియా, ఇండిగో లాంటి దేశీయ ఎయిర్లైన్స్ త్వరలో అంతర్జాతీయ విమానాలను విస్తరించే ప్రణాళికలను ప్రకటించకపోతే, విమానాశ్రయాలు మూల భాగంగా నిర్మించిన అధునాతన సౌకర్యాలు వృథ కావచ్చు. ఫలితంగా, విమానాశ్రయాల సామర్థ్యం పూర్తిగా ఉపయోగించకుండా, టిక్కెట్ల ధరలు పెరిగే ప్రమాదం ఉంది. అదానీ సమూహం వారి విమానాశ్రయాల ఆస్తులను వ్యర్థం చేస్తున్నట్లుగా భావిస్తుంది.

**విధాన నిర్ణయం :** ఇప్పటికే, డిప్లొమ్యాట్ పత్రిక నివేదిక ప్రకారం, ఇండిగో దేశీయ మార్కెట్లో 60 శాతం వాటాను కలిగి ఉంది మరియు 86 శాతం మార్కెట్ ఇండిగో, ఎయిర్ ఇండియా కలిసి నియంత్రిస్తున్నాయి. ఈ రెండు ప్రధాన సంస్థలు ప్రయాణికుల స్వేచ్ఛను పరిమితం చేసే ప్రవర్తనను కలిగి ఉంటే, ప్రయాణికులు సరసమైన ధరలు మరియు సదుపాయాల కోసం విదేశీ ఎయిర్లైన్స్ వైపు మళ్లే అవకాశం ఉంది.

**కాబట్టి, ప్రభుత్వం ముందు రెండు విధాన మార్గాలు:**

1. దేశీయ ఎయిర్లైన్స్ పెట్టుబడులను రక్షించడం కోసం ప్రస్తుత నియంత్రణలను కొనసాగించడం ద్వారా, ఎయిర్ ఇండియా, ఇండిగో వారి విమాన బృందాలను వాటి మార్గాలను విస్తరించే సమయం పొందే అవకాశం ఉంది. ఇది దీర్ఘకాలంలో దేశీయ ఎయిర్లైన్స్ మరియు విమానాశ్రయాల రెండింటికీ లాభదాయకంగా ఉంటుంది.
2. ప్రయాణికుల హితాలను ప్రోత్సహించడం కోసం విదేశీ ఎయిర్లైన్స్ వాటాలను పెంచడం వల్ల, ప్రయాణికులకు ఎక్కువ ప్రత్యామ్నాయాలు, సరసమైన ధరలు లభించే అవకాశం ఉంది. ఇది అదానీ విమానాశ్రయాలకు ట్రాఫిక్ పెంచడంలో సహాయపడుతుంది. అయితే, ఈ విధానం దేశీయ ఎయిర్లైన్స్ ఆర్థిక ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తే, పోటీ తగ్గి, చివరికి ప్రయాణికులకు హాని కలిగించవచ్చు.

**చివరిగా...నివేదిక ఏం చెపుతోంది?**

ఈ చర్చ ఒక సాధారణ వ్యాపార వివాదం కంటే ఎక్కువ. ఇది భారతదేశ ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వం, పెద్ద వ్యాపార సంస్థలు మరియు జాతీయ వ్యూహాత్మక ప్రయోజనాల మధ్య సంక్లిష్ట సంబంధాన్ని చిత్రీకరిస్తుంది. అదానీ సమూహం వాటా విమానాశ్రయాల నుంచి ఆదాయాన్ని పెంచాలనే ప్రయత్నంలో, ప్రభుత్వం దేశీయ ఎయిర్లైన్స్ ను రక్షంచాలనే ఉద్దేశ్యంతో వ్యతిరేక దిశలో నడుస్తోంది. ఈ సందర్భంలో, ప్రభుత్వ నిర్ణయం దేశీయ విమానయాన రంగం యొక్క భవిష్యత్తుపై ఎంతో ప్రభావం చూపుతుంది. ఈ వ్యాజ్యంలో, ప్రభుత్వం ఏ పక్షనికి మద్దతు ఇస్తుందో తెలియదు. సమగ్ర విమానయాన విధానాన్ని రూపొందించడం ముఖ్యమని భావిస్తుందా? విదేశీ ఎయిర్లైన్స్ ప్రవేశాన్ని మెరుగుపరచడం, దేశీయ ఎయిర్లైన్స్ పెట్టుబడులను రక్షంచడం, ప్రయాణికుల హితాలను పరిగణనలోకి తీసుకోవడం వంటి అన్ని అంశాలను సమతుల్యం చేయగల విధానాన్ని రూపొందించడం ప్రభుత్వ ధైర్యాన్ని మరియు దూరదృష్టిని ప్రతిబింబిస్తుంది.

ఈ సమస్యలను సమగ్రంగా పరిష్కరించడం ద్వారా మాత్రమే భారతదేశం దాని విమానయాన రంగం యొక్క పూర్తి సామర్థ్యాన్ని అందుకోగలదు. భారత దేశంలో దేశంలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ, ఆర్థిక పరిమాణామాల నేపథ్యంలో మోదీ ప్రభుత్వం తన మిత్రుడు అయిన అదానీ గ్రూప్ వైపే మొగ్గు చూపే అవకాశం ఎక్కువగా కనిపిస్తుంది.ఎందు కంటే భారత దేశంలో అన్ని ఆర్థిక వనరులపై, ప్రకృతి సంపద పై ఆధిపత్యం చెలాయించటానికి, అదానీ గ్రూప్ వేగవంతమైన అభివృద్ధి వెనుక అండగా నిలబడింది ప్రధాన మంత్రి హోదాలో పనిచేస్తున్న మోదీ కనుక సహజంగానే ఇలాంటి అభిప్రాయం కలుగుతుంది.అదానీ పురోభివృద్ధి కోసం ఎంతకైనా తెగించే లక్షణం మోదీ కి ఉన్నట్లు గత 11 ఏళ్ళ చరిత్ర సాక్ష్యం చెబుతుంది.



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496

# వెనుజులాపై అమెరికా దాడి చేయడం అంతర్జాతీయ నేరం

**హైదరాబాద్, జనవరి 5 (జనం సాక్షి) :** వెనిజులా దేశ సార్వభౌమాధికారాన్ని కాలరాస్తూ, ఆ దేశ అధ్యక్షుడైన నికోలస్ మధురో, ఆయన భార్య సిలియానాను అమెరికా బలగాలు నిర్బందించడాన్ని నిరసిస్తూ సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ... యుద్ధ విమానాలతో ఒక దేశ మిలటరీ హెడ్ క్వార్టర్స్‌పై దాడి చేసి, బెడ్‌రూమ్‌లో నిద్రిస్తున్న అధ్యక్ష దంపతులకు బేడీలు వేయడం అత్యంత హేయమైన చర్యఅని, ఒక స్వతంత్ర దేశ నేతను నిర్బంధించే సత్తా తమకే ఉందన్న అహంకారాన్ని అమెరికా ప్రదర్శిస్తోంది. వెనిజులాలోని చమురు నిల్వలను దోచుకోవడమే ట్రంప్ అసలు లక్ష్యం. ట్రంప్ బెదిరింపులకు భయపడి మోదీ ఏజెంట్‌లా వ్యవహరిస్తున్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని ఎదిరించి స్వాతంత్ర్యం పొందిన భారతదేశానికి ప్రధానిగా ఉండి, వెనిజులాలో జరుగుతున్న అన్యాయాన్ని ఖండిరచకపోవడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత్‌పై టారిఫ్‌లు విధిస్తామని బెదిరిస్తున్నా, మోడీని స్పందించకపోవడం దేశ ప్రతిష్టకు భంగకరమని ధ్వజమెత్తారు. వెనిజులా పరిస్థితే రేపు క్యూబా, కొలంబియా, చిలీ, బ్రెజిల్ వంటి దేశాలకు పడుతుందని అమెరికా హెచ్చరించడం ప్రపంచాన్ని భయపెట్టే చర్య అని అన్నారు. చైనా, రష్యాలను ఏమీ చేయలేక భారతదేశం పట్ల




అమెరికా మెతక వైఖరిని అవలంబిస్తోందని అన్నారు. పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య మాట్లాడుతూ.. ట్రంప్‌కు ముకుతాడు వేయకపోతే ప్రపంచానికే ప్రమాదమన్నారు. తమ దేశ చట్టాల ప్రకారం విచారిస్తామనడం అమెరికా దుందుడుకుతనానికి పరాకాష్ట. గతంలో ఏ భారత ప్రభుత్వం కూడా ఇలాంటి అరాచకాలను సహించలేదు. కానీ నేడు మోదీ, మరో తెల్లదొర ట్రంప్‌కు వ్యతిరేకంగా మాట్లాడలేకపోతున్నారు. 2017 - 2018 నుంచే ట్రంప్ తాను మొదటిసారి అధ్యక్షుడు అయినప్పటి నుంచే ఈ విషయం స్పష్టంగా చెప్తున్నాడు. అది ఇప్పుడు ఆచరణలోకి వచ్చింది. కరోనా కాలంలోనే మన దేశంలో ఉత్పత్తి అవుతున్నటువంటి మందులు కరోనాకు బాగా పనిచేస్తాయన్నప్పుడు మాకు పంపించాలని బహిరంగంగా చెప్పిన 48 గంటల్లో ఆ మందులు అమెరికాకు తరలించింది మోడీ ప్రభుత్వం. భారత్ పాకిస్తాన్ల మధ్య కాల్పులు జరుగుతున్న సమయంలో నేను బెదిరించడం వల్లనే ఇండియా గాని, పాకిస్తాన్ గాని కాల్పుల విరమణకు సిద్ధపడ్డాయి అని చెప్తే, 50 సార్లకు మించి చెప్పాడు.అయినా మోడీ నోరు మెదపలేదు. మధురోను తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేయాలని డిమాండ్‌చేశారు. కేంద్ర కమిటీ సభ్యురాలు టి జ్యోతి మాట్లాడుతూ... అమెరికా చర్య అత్యంత సిగ్గుమాలినది. ప్రపంచ దేశాలన్నీ తన గుప్పిట్లోకి తెచ్చుకోవాలనే అమెరికా ఆకాంక్షకు ఇది నిదర్శనం. వెనిజులా ప్రజలకు అండగా నిలబడాలి. మదురో దంపతులను బేషరతుగా విడుదల చేసే వరకు మా పోరాటం ఆగదని పేర్కొన్నారు. మాజీ శాసనసభ్యులు, పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ... డొనాల్డ్ ట్రంప్ తనను తాను ప్రపంచ హిట్లర్‌ను తలపిస్తున్నారు. న్యూయార్క్ మేయరే ఈ చర్యను ఖండిస్తుంటే, మోదీ మౌనంగా ఉండటం శోచనీయం. ప్రస్తుతం జరుగుతున్న తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో ఈ అక్రమ అరెస్టును ఖండిస్తూ ప్రభుత్వం తీర్మానం చేయాలి. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి సుదర్శన్, నున్నా నాగేశ్వరరావు, బండారు రవికుమార్, టి సాగర్, ఎండి అబ్బాస్, మల్లు లక్ష్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు , నగర కమిటీ కార్యదర్శి ఎం వెంకటేష్, నగర నాయకులు పాల్గొన్నారు.

## బాధితులకు భరోసా కల్పించడమే ప్రజావాణి లక్ష్యం

- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



**సంగారెడ్డి, జనవరి 5 (జనం సాక్షి) :** బాధితులకు భరోసా కల్పించడమే ప్రజావాణి లక్ష్యం అని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పేర్కొన్నారు. ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రాజావాణి కార్యక్రమాన్ని నిర్వహిచడం జరుగుతుందని ఎస్పీ తెలియపారు. ఈ సందర్భంగా సమస్యలతో జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదిదారుల నుండి స్వయంగా ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యను విని, సమస్యకు కారణమవుతున్న అంశాలపై సంబంధిత ఎస్.హెచ్.ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి కేసును పారదర్శకంగా దర్యాప్తు చేసి బాధితులకు భరోసా కల్పించాలని ఎస్పీ ఎస్.హెచ్.ఓలకు సూచించారు. ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. మీ సమస్యలు స్థానిక పోలీస్ స్టేషన్‌లలో పరిష్కారం కానప్పుడు ఎలాంటి ఒత్తిళ్లకు, ప్రలోభాలకు లోనుకాకుండా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమాన్ని ధైర్యంగా వినియోగించుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదును ప్రత్యేకంగా సమీక్షస్తూ, వాటి పురోగతిని పర్యవేక్షస్తూ, త్వరిత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

## పురాతన కట్టడాల పరిరక్షణ మన బాధ్యత



**కల్వకుర్తి, జనవరి 5 (జనం సాక్షి) :** కల్వకుర్తి పట్టణంలోని పురాతన ప్రసిద్ధ గచ్చుబావి శివాలయం మరియు కోనేరును ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిథిలావస్థ నుండి ప్రస్తుతం గొప్ప సంకల్పంతో కూడిన పునరుద్ధరణ పనులతో కొత్త రూపాన్ని సంతరించుకుని తరతరాల భక్తి విశ్వాసాలకు ప్రతీకగా నిలిస్తున్న శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం జరుగుతున్న పునరుద్ధరణ పనులను పరిశీలించారు.గత 50 రోజులుగా గచ్చుబావి శివాలయంలో జరుగుతున్న పునరుద్ధరణ పనులను పరిశీలిస్తున్నామని నన్ను ఈ మహత్తర కార్యంలో భాగస్వామ్యం చేస్తున్న అందరికి కృతజ్ఞతలు తెలుపుతూ ఆలయం మరియు కోనేరు అభివృద్ధికి తన వంతు సంపూర్ణ సహకారం అందిస్తానని తెలిపారు. పురాతన దేవాలయాల సంరక్షణతో పాటు ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కల్వకుర్తి గచ్చుబావి శివాలయాన్ని గొప్ప ఆధ్యాత్మిక పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దేలా అందరం కృషి చేద్దామని అన్నారు.గత 50 రోజులుగా స్వామి సేవలో భాగంగా గచ్చుబావి శివాలయ పునరుద్ధరణ పనులకు ముందుకు వస్తున్న కల్వకుర్తి ప్రజలకు మరియు యువతకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు, వారి సేవాభావం అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని తెలియజేశారు..ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులుఆలయాన్ని సందర్శించి,పునరుద్ధరణ పనులను తన గొప్ప సహకారాన్ని అందించడానికి ముందుకు వచ్చిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిని శాలువాతో సత్కరించిప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గచ్చుబావి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు స్థానిక నాయకులు,యువకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బాలికలు, మహిళల భద్రతే లక్ష్యం

- జిల్లా వ్యాప్తంగా షీ టీమ్ ప్రత్యేక అవగాహన

**గద్వాల నడిగడ్డ, జనవరి 5 (జనం సాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లాలో బాలికల భద్రతను ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని,జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గద్వాల షీ టీమ్ అవగాహన కార్యక్రమాలను ముమ్మరం చేశారు.ఈ క్రమంలో ఎర్రవల్లిలోని ఏకశిలా ఇంటర్నేషనల్ స్కూల్ లో విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఈవ్ టీజింగ్, మహిళలపై వేధింపులు,పబ్లిక్ ప్రదేశాలలో ఎదురయ్యే ప్రమాదాలు,వాటిని ఎలా గుర్తించాలి,వాటినుంచి ఎలా రక్షించుకోవాలి అనే అంశాలపై విద్యార్థులకు సవివరంగా వివరించారు. బస్ స్టాండ్లు,రైల్వే స్టేషన్లు, స్కూళ్లు,కళాశాలలు వంటి జనసంచార ప్రాంతాల్లో మహిళలను వేధించే వ్యక్తులను గుర్తించడంలో షీ టీమ్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. వేధింపులకు గురయ్యే సందర్భంలో విద్యార్థులు ఎటువంటి సంకోచం లేకుండా వెంటనే షీ టీమ్ హెల్ప్‌లైన్ 8712670312 ను సంప్రదించాలని అధికారులు సూచించారు. ఈ విధముగా కాల్ చేసిన వారి వివరాలు కూడా గోప్యంగా ఉంచుతాము అని తెలిపారు.ఫిర్యాదు వచ్చిన వెంటనే నిందితులపై చట్టపరమైన



చర్యలు తీసుకోబడతాయని, ఇప్పటికే పలువురిపై కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకున్నట్లు షీ టీమ్ తెలిపింది. జిల్లా పోలీస్ శాఖ బాలికలు,మహిళల భద్రత,గౌరవ పరిరక్షణను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని, ఇటువంటి అవగాహన కార్యక్రమాలు భవిష్యత్తులో మరింతగా విస్తరించనున్నట్లు అధికారులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఎస్సై తేజస్విని,హెడ్ కానిస్టేబుల్ శేషన్న, పి.సి.లు హనుమంతు, యశ్వంత్,దివ్య వాణి, ఏకశిలా ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ రామాంజనేయులు,స్టాఫ్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా ఉనికిపై కుట్రలు సహించం



**రాజేంద్రనగర్, జనవరి 5 (జనం సాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా భౌగోళిక ఉనికిని, రాజకీయ ప్రాముఖ్యతను దెబ్బతీసేలా తీసుకుంటున్న నిర్ణయాలను బీజేపీ తీవ్రంగా ఖండించింది. జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ నేతృత్వంలో బీజేపీ నేతలు రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావును కలిసి జిల్లా పరిణామాలను వివరించారు. జిహెచ్ఎంసి పునర్విభజన పేరుతో రాజేంద్రనగర్, మహేశ్వరం ప్రాంతాలను హైదరాబాద్ జిల్లాలో విలీనం చేయడం ద్వారా జిల్లా అస్తిత్వాన్ని దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆరోపించారు. ఈ నిర్ణయాల వల్ల స్థానిక ప్రజలకు అన్యాయం జరుగుతుందని, పరిపాలనా గందరగోళం, భద్రతా సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని బీజేపీ నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంజన్ కుమార్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ పి. మల్లేష్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, చేవెళ్ళ పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, కార్యదర్శి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ బసవేశ్వరుని ఆదర్శంగా తీసుకోవాలి



**మర్పల్లి, జనవరి 5 (జనం సాక్షి) :** బసవేశ్వరుని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని నడవాలని, గత ఎనిమిది వందల సంవత్సరాల క్రితమే కుల, వర్గ, లింగ, బేధాలు లేవని అందరూ సమానమేనని చాటి చెప్పారని మర్పల్లి గ్రామ సర్పంచ్ రామేశ్వర్, వీరశైవ లింగాయత్ మండల అధ్యక్షుడు వీర్ శెట్టి, గౌరవ అధ్యక్షులు శివ కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీ సంగమేశ్వర దేవాలయ ఆవరణలో 2026 నూతన క్యాలెండర్ గ్రామ సర్పంచ్ రామేశ్వర్, ఉప సర్పంచ్ కొప్పుల ప్రభు ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. కమిటీ సభ్యులు వారిని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రామేశ్వర్ మాట్లాడుతూ మనమందరం సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని అప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. మండల కేంద్రంలో వీరశైవ లింగాయత్తులకు భవన నిర్మాణం కొరకు స్థలం గురించి స్పీకర్ ప్రసాద్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లి కేటాయించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మొగిలి గుండ్ల సర్పంచ్ రాచన్న, తుమ్మలపల్లి సర్పంచ్ కర్నే రాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు విజయ్ కుమార్, ఉపాధ్యక్షుడు మరొకటి సంగమేశ్వర్, ప్రధాన కార్యదర్శి సిద్ధి రామప్ప, కోశాధికారి వీరిశెట్టి, సహాయ కార్యదర్శి సంగమేశ్వర్, తిరుపతి, చంద్రశేఖర్, సంగమేశ్వర్, నాగలింగం స్వామి, వినోద్ స్వామి, నర్సింలు, లడ్డు, రాకేష్, కార్తీక్, ఓంకారం, గ్రామాలనుండి వచ్చిన వేరే శివలింగారి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపుల అభ్యున్నతికి నిరంతర కృషి

- అధ్యక్షులు మీరంపల్లి ప్రభాకర్



**రాజేంద్రనగర్, జనవరి 5 (జనం సాక్షి) :** మున్నూరు కాపుల అభ్యున్నతి, సంక్షమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని సంఘం అధ్యక్షులు మీరంపల్లి ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపులు ఐక్యంగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నెల 11న మున్నూరు కాపుల నూతన కాలమాని ఆవిష్కరణ కార్యక్రమాన్ని భవాని ఫంక్షన్ హాల్‌లో నిర్వహించేందుకు నిర్ణయించామని, ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మున్నూరు కాపు సోదరులు పాల్గొనాలని ఆయన కోరారు.అదేవిధంగా మున్నూరు కాపుల సంక్షమాన్ని దృష్టిలో ఉంచుకుని కమ్యూనిటీ హాల్ నిర్మాణంపై కూడా సమావేశంలో చర్చించామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కోశాధికారి ఆకుల మహేష్, చైర్మన్ తిరుమల ఆంజనేయులు, ఉపాధ్యక్షులు ముత్యాల ఆంజనేయులు, మున్నూరు శ్రీశైలం, ఆర్గనైజింగ్ సెక్రటరీ దుర్కీ శివకుమార్, ఉప కోశాధికారి టోట ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు

- సంబంధిత శాఖలు సత్వర చర్యలు తీసుకోవాలి
- అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 5 (జనం సాక్షి) :** ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు జాప్యం లేకుండా పరిశీలించి, సత్వరమే పరిష్కరించాలని మేడ్చల్‌ఉమల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్‌ఉమల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియతో కలిసి అదనపు కలెక్టర్లు మొత్తం 109 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఎంతో వ్యయం, ప్రయాసలతో ప్రజలు తమ సమస్యలు పరిష్కారమవుతాయనే నమ్మకంతో ప్రజావాణికి వస్తారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత అధికారులందరిపై ఉందన్నారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును సీరియస్‌గా తీసుకుని వెంటనే చర్యలు చేపట్టాలని, ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని స్పష్టం చేశారు. అలాగే తిరస్కరించాల్సిన దరఖాస్తుల విషయంలో తిరస్కరణకు గల కారణాలను స్పష్టంగా, వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన



దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రజావాణి అర్జీలు పెండింగ్‌లో ఉండకుండా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్‌యుటిఎఫ్ 2026 క్యాలండర్ ఆవిష్కరణ



**మర్పల్లి, జనవరి 5 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) 2026 క్యాలెండర్ ను సోమవారం మండల ఎంపీడీవో శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఎంపీడీవో శ్రీనివాస్ కు టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి డైరీ ని అందించారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కే. రమేష్, జనరల్ సెక్రటరీ రవి, మహిళా ఉపాధ్యక్షురాలు ప్రభావతి, తదితరులు పాల్గొన్నారు.

# తర్కబద్ధమైన ఆలోచన పెరిగితేనే సమాజంలో మార్పు

- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి
- జన విజ్ఞాన వేదిక సైన్స్ క్యాలెండర్ ఆవిష్కరణ

**మేడ్చల్, జనవరి 5 (జనం సాక్షి) :** విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, తర్కబద్ధమైన ఆలోచన విధానం పెంపొందించడంలో జన విజ్ఞాన వేదికలాంటి సంస్థల పాత్ర అత్యంత కీలకం అని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రూపొందించిన సైన్స్ క్యాలెండర్ ను సోమవారం కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. శాస్త్రీయ దృక్పథం లేని సమాజం ముందుకు సాగదు. అంధ విశ్వాసాలు, మూఢనమ్మకాలు తొలగించాలంటే విజ్ఞానంపై అవగాహన పెరగాలి అని స్పష్టం చేశారు. విజ్ఞానం పుస్తకాలకే పరిమితం కాకుండా ప్రజల రోజువారీ జీవితంలో భాగం కావాలని, ముఖ్యంగా విద్యార్థుల్లో ప్రశ్నించేతత్వం, తర్కబద్ధమైన ఆలోచన



పెరిగితేనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. సైన్స్ క్యాలెండర్‌లోని అంశాలు చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరికీ విజ్ఞాన సందేశం ఇచ్చేలా ఉన్నాయి. ఇలాంటి ప్రయత్నాలు సమాజాన్ని చైతన్యవంతం చేస్తాయి అని కలెక్టర్ తెలిపారు. ప్రజల్లో శాస్త్రీయ చైతన్యం కోసం జన విజ్ఞాన వేదిక చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని ప్రశంసించారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ.. ప్రజల్లో శాస్త్రీయ దృక్పథన్ని పెంపొందించడమే జన విజ్ఞాన వేదిక ప్రధాన లక్ష్యం. అంధ విశ్వాసాలు, మూఢనమ్మకాలపై పోరాటానికి విజ్ఞానమే ఆయుధం అని అన్నారు. సైన్స్ క్యాలెండర్‌ను కేవలం తేదీల కోసం కాకుండా, ప్రతి రోజు ఒక విజ్ఞాన ఆలోచన, ఒక తర్కబద్ధమైన సందేశం ప్రజలకు చేరాలనే ఉద్దేశంతో రూపొందించామని తెలిపారు. పిల్లలు ప్రశ్నించాలి, ఆలోచించాలి. ప్రశ్నించని సమాజం ముందుకు సాగదని పేర్కొన్నారు. అందుకే విద్యార్థులు, యువతను కేంద్రంగా చేసుకొని కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక చెకుముకి ఎడిటర్ ఆనంద్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.శ్రీనివాస్, మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తోట శ్రీనివాస్, ఎస్సై. బురాన్, సీనియర్ నాయకులు మల్లయ్య చారి, శంకర్, సిహెచ్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి www.janamsakshi.org | మంగళవారం 06 జనవరి 2026

# మండలంలో జరిగే ప్రజావాణి మరింత బలోపేతం చేస్తాం

● మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**రేగోడ్, జనవరి 5 (జనం సాక్షి) :** ప్రజల దూర భారాన్ని, ప్రజల సమయాన్ని తగ్గించడం కోసమే మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం రేగోడు మండలంలో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మండల కేంద్రాల్లో ప్రజావాణిని మరింత బలోపేతం చేస్తామని, ప్రత్యేక అధికారిని నియమిస్తామని, ప్రజలదూర భారాన్ని, ప్రయాణ బత్యాల్ని, సమయాభావాన్ని తగ్గించడం కోసమే ఈ ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రేగోడు ప్రజావాణిలో ప్రజల నుండి వివిధ సమస్యలపై 47 దరఖాస్తుల స్వీకరించినట్లు తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని సమస్యలు పరిష్కరించి, పరిష్కారం కాని వాటిని రాతపూర్వకంగా ఫిర్యాదుదారులకు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. భూ సమస్యలన్నీ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కోర్టు పరిధిలో, పోలీసు పరిధిలో ఉన్న వాటిని సంబంధిత శాఖలకు పంపించాలన్నారు. జిల్లాలోని ప్రతి మండల పరిధిలోని ప్రజలకు అందుబాటులో ఉన్న కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేయాలన్నారు.



వచ్చిన ప్రతి దరఖాస్తును ఆన్లైన్ చేసి, ఆయా దరఖాస్తులు ఏ అధికారి స్థాయిలో ఉన్నాయో తెలిపే సాంకేతికతను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. ప్రజలు జిల్లా కార్యాలయాల చుట్టూ తీరవలసిన అవసరం లేకుండా మండల స్థాయిలోనే వారి సమస్యలకు పరిష్కారం దొరికేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. గౌరవ ముఖ్యమంత్రి, వర్యులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తుందని, ముఖ్యమంత్రితో కలెక్టర్లకు జరిగిన ముఖ్య సమావేశంలో మండల స్థాయిలో ప్రజా సమస్యల కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని సూచించినట్లు తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలనుసారమే మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి దాని బలోపేతం కోసం చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ప్రజల సమర్పించే ఫిర్యాదుల్లో రెండు రకాల ఫిర్యాదులు ఉంటాయని అందులో సమస్యల కోసం ఫిర్యాదులు, సంక్షమ పథకాల కోసం దరఖాస్తులు వీటిని వేరువేరుగా పరిశీలించి శాశ్వతంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రేగోడు ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్య అధికంగా ఉన్నందువల్ల వాటిని వారం పది రోజుల్లో పరిష్కరిస్తామని పరిష్కరించని వాటిని రాతపూర్వక సమాధానం అందిస్తారని పేర్కొన్నారు. ప్రతి సోమవారం మండల స్థాయిలో ఉన్న అధికారులందరూ అది తూచా తప్పకుండా ప్రజావాణి కార్యక్రమంలో హాజర అవ్వాలని ఆదేశించారు. రేగోడు మండలాన్ని సంగారెడ్డి జిల్లాలో కలపాలని గ్రామస్తుల విన్నపాన్ని అబశ్రీశ్రీ ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దత్తారెడ్డి,ఎంపీడీవో పిసిసి మెంబర్ మున్నూరు కిషన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షడు దిగంబర్ రావ్, సర్పంచులు, మండల స్థాయి అధికారులు,రెవిన్యూ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి

● జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ బ్యూరో, జనవరి 5 (జనం సాక్షి) :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ మీటింగ్ హాల్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 90 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్‌లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్.పి సి.ఈ.ఓ వెంకట రెడ్డి,డి.ఆర్.డి.ఓ నర్సింహులు,ఆర్.డి.ఓ నవీన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 7వ చిన్న నీటి వనరుల గణన జనవరి 15 లోగా పూర్తి చేయాలి

● జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 5 (జనం సాక్షి) :** 7వ చిన్న నీటి వనరుల గణన ఈ నెల 15 లోగా పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి, తహశీల్దార్ లు, ఎం.పి.డి. ఓ లను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో ప్రజావాణి కార్య క్రమం అనంతరం జిల్లా అధికారుల సమన్వయ సమావేశం లో చిన్న నీటి వనరుల గణన పై కలెక్టర్ సూచనలు జారీ చేశారు. చిన్న నీటి వనరుల గణన లో మహబూబ్ నగర్ జిల్లా ప్రగతి ఆశించిన స్థాయిలో లేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కేవలం 20 శాతం గ్రామాల్లో మాత్రమే గణన జరిగిందని,జనవరి 15 లోగా నూరు శాతం సర్వేను ఆన్ లైన్‌లో క్షేత్ర స్థాయిలో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు,జి.పి. ఓ.లు,ఫీల్డ్ అసిస్టెంట్ లో గణన పూర్తి చేసేలా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి,ఎం.పి.డి. ఓ.లను,తహశీల్దార్ లను వెబెక్స్ ద్వారా ఆదేశించారు.మండలం లో సమావేశం నిర్వహించి గణన పై సమీక్షంచి తగు ఆదేశాలు జారీ చేయాలని ఆమె ఆదేశించారు.సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్,జడ్.పి. సి. ఈ.ఓ వెంకట రెడ్డి,డి.ఆర్.డి.ఓ నర్సింహులు, ఆర్.డి.ఓ నవీన్,తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగ్ ఆఫీసర్స్, కంటిజెంట్ వర్కర్స్ కాంట్రాక్ట్ పోస్టులు భర్తీ చేయండి

● కలెక్టర్ ప్రావీణ్యకు వినతి పత్రం

**సంగారెడ్డి, జనవరి 5 (జనం సాక్షి) :** జిల్లాలోని డిఎంహెచ్ పరిధిలో నర్సింగ్ ఆఫీసర్స్ మరియు కాంట్టింట్ వర్కర్స్ కాంట్రాక్ట్ పోస్టుల భర్తీ చేయాలని పబ్లిక్ హెల్త్, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్, ఐఎన్‌టియుసి -3194 అధ్యక్ష కార్యదర్శులు గండయ్య, ఈర్ల భాస్కర్ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్యకు ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. సంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో 2 సంవత్సరముల నుండి వివిధ విభాగాలలో పోస్టులు ఖాళీలు రాష్ట్ర కమీషనర్, ఫ్యామిలీవెల్ఫేర్ ఆదేశాలతో తేది ఫిబ్రవరి, 2024 నోటిఫికేషన్ ఇచ్చి అప్లికేషన్లు స్వీకరించడము జరిగిందన్నారు. భర్తీ కావడంలో జాప్యంతో అవే పోస్టులకు తిరిగి తేది ఏప్రిల్ 29 న 117 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి మెరిట్ లిస్ట్ కూడా తయారు చేయడము జరిగిందన్నారు.



తమరి ఆదేశాలతో పెండింగ్ లో ఉన్న 21 క్యాటగిరీలకు 19 క్యాటగిరీలు భర్తీ చేసి 2, క్యాటగిరీలు తప్ప అన్ని పోస్టులు భర్తీ చేసి ముఖ్యమయినటువంటి నర్సింగ్ ఆఫీసర్స్ మరియు కంటిజెంట్ వర్కర్స్ కాంట్రాక్ట్ పోస్టులు భర్తీ చేయలేదని, ముఖ్యమైన పోస్టులు భర్తీ చేయక పోవడంతో 24 ఇ 7, ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో 3 షిఫ్ట్ చొప్పున సర్సింగ్ ఆఫీసర్స్ విధులు నిర్వహించవలసి ఉంటుందన్నారు. కాని చాలా చోట్ల పోస్టులు ఖాళీగా ఉండటముతో ప్రసూతి సేవలు, గర్భిణీల చెకప్స్, ఓపి సేవలు నిర్వహించడములో ప్రజలు, సిబ్బంది చాలా ఇబ్బందులకు గురి కావలసి వస్తుందని కలెక్టర్‌కు వివరించారు. భర్తీకాని నర్సింగ్ ఆఫీసర్స్ , కాంటిజెంట్ వర్కర్స్ పోస్టులను భర్తీ చేసి జిల్లా ప్రజలకు, విధులు నిర్వహించు ఉద్యోగుల, నిరుద్యోగుల సమస్యను పరిష్కరిచాలని వినతి పత్రంలో కలెక్టర్ కు వివరించారు. కలెక్ట్ ను కలిసిన వారిలో అధ్యక్షులు గండయ్య, ప్రధాన కార్యదర్శి ఈర్ల భాస్కర్ ఉన్నారు.

## హ్యూమన్ పాపిలోమా వైరస్ వాక్సిన్‌పై అవగాహన కార్యక్రమం




**జోగులాంబ గద్వాల, జనవరి 5 (జనం సాక్షి) :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో వివిధ ప్రాథమిక కేంద్రం వైద్యాధికారులకు, సూపర్వైజర్లకు, ఏం ఎల్ హెచ్ పి లకు, ఫార్మసిస్టులకు,హ్యూమన్ పాపిలోమా వైరస్ వాక్సిన్ అవగాహన కార్యక్రమం ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారి డాక్టర్ జె. సంధ్యా కిరణ్మయి, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ఎస్..సిద్ధప్ప అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ హెచ్ పి వి కాంపెయిన్ ను మన జోగులాంబ గద్వాల జిల్లాలో త్వరలో ప్రారంభిస్తామని హెచ్ పి వి వాక్సిన్ ను ఆడపిల్లలకు గర్భాశ క్యాన్సర్, నోటి క్యాన్సర్, ఏ ఎన్ యు ఎస్ క్యాన్సర్, జననేంద్రియాల క్యాన్సర్ రాకుండా ఉండేందుకు వేస్తారని, ఈ వ్యాక్సిన్ 14 సంవత్సరం నిండిన బాలికల నుండి 15 సంవత్సరంలోపు వున్నా బాలికలకు ఈ వ్యాక్సిన్ 0.5 సింగల్ డోస్,ఇంట్రా మస్కులర్ ద్వారా వేస్తారని తెలిపారు. ఆశ వర్కర్లు,ఆరోగ్య కార్యకర్తలు వారి వారి, గ్రామాలు, సబ్ సెంటర్ పరిధిలోని జనాభాలో సర్వే చేసి 14 సంవత్సరంలు నిండి 15 సంవత్సరంలోపు మొత్తం బాలికలను సర్వే చేసి ఉంచుకోవాలని, అదేవిధంగా ఈ వ్యాక్సిన్ ని వేసుకున్నాక బాలికలకు ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్. మహమ్మద్ అస్గర్ అలీ, డాక్టర్ జి.రాజు,డాక్టర్ జి. ప్రసూనా రాణి, కార్యాలయ సిబ్బంది కోట్ల మధుసూదన్ రెడ్డి, నరేంద్రబాబు, జె. తిరుమలేష్ రెడ్డి, వరలక్ష్మ, శ్యాంసుందర్, జె. నరసయ్య రామాంజనేయులు, రాజ్యలక్ష్మ, పాల్గొన్నారు.

## పాలకవర్గాన్ని సన్మానించిన డ్వాక్రా మహిళా సంఘం



**సదాశివపేట, జనవరి 5 (జనం సాక్షి) :** సదాశివపేట మండలం వెంకటాపూర్ గ్రామంలో డ్వాక్రా మహిళా సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ ఒగ్గు శ్రీనివాస్, ఉప సర్పంచ్ మహేందర్, వార్డ్ మెంబర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ మండల అధ్యక్షుడు డి. కృష్ణ, డ్వాక్రా గ్రూప్ సి సి. లాల్ సింగ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గడ్డం రాణమ్మ, ప్రైమరీ స్కూల్ చైర్మన్ ప్యాట విజయలక్ష్మ, సి ఏ లు, గ్రామ శాఖ అధ్యక్షుడు అశోక్, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి సమస్యల సత్వర పరిష్కారానికి చొరవ చూపాలి



**సంగారెడ్డి టౌన్, జనవరి 5 (జనం సాక్షి) :** ప్రజావాణి లో వచ్చిన సమస్యల సత్వర పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులకు సూచించారు. కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలపై జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అడిషనల్ కలెక్టర్లుమాధురి,పాండు నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతిలతో కలిసి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జీదారులు భూ సమస్యలు, ఆసరా పింఛన్లు, ఉద్యోగ కల్పన,తదితర అంశాలతో పాటు పంచాయతి, వ్యవసాయ, డి డబ్ల్యు ఓ, హౌసింగ్, లేబర్, పిడబ్ల్యూ డి, డి ఆర్ డి ఓ, మున్సిపల్, రెవెన్యూ, బి సి డి ఓ, మైన్స్, డిఎస్‌సిఓ తదితర శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను కలెక్టర్ కు అందజేశారు. ఆయా వినతులను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకుఆదేశించారు.ప్రజావాణిలో 42 అర్జీలు అందాయని తెలిపారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమమని, ఆర్జి దారుల సమస్యలను వెంట వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, కలెక్టరేట్ ఏ ఓ, ప్రజలు పాల్గొన్నారు.

# సీపీఐ ఆధ్వర్యంలో ట్రంప్ దిష్టిబొమ్మ దహనం

**వనపర్తి బ్యూరో, జనవరి 5 (జనంసాక్షి) :** వెనుజుల అధ్యక్షడు మధురో దంపతులను అరెస్టు చేసి అమెరికాలో నిర్బంధించటంపై సిపిఐ వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి అంబేద్కర్ చౌక్ లో అమెరికా అధ్యక్షడు ట్రంప్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు.అమెరికా సామ్రాజ్యవాదం నశించాలని, మధుర దంపతులను వెంటనే విడుదల చేయాలని, ప్రపంచ దేశాలు ముక్తకంఠంతో ఖండించాలని సిపిఐ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కమిటీ అధ్యక్షడు రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీరామ్ మాట్లాడుతూ.. వెనిజులా దేశ అధ్యక్షడు మధుర దంపతులను అరెస్టు చేయటం అప్రజాస్థాయికమని సిపిఐ తీవ్రంగా ఖండిస్తోందన్నారు.ప్రపంచ దేశాలు డోనాల్డ్ ట్రంప్ చర్యను ఖండించాలని కోరారు. వెనిజులా చమురు నిక్షపాలను కొల్లగొట్టేందుకే వారిని అరెస్టు చేయటం నీచం హేయమన్నారు, ట్రంపు నిరంకుశ పోకడలను ఐక్యరాజ్యసమితి అదుపు చేయాలన్నారు.మధుర దంపతులను స్వచ్ఛందంగా విడుదల చేసి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అమెరికా సామ్రాజ్యవాదానికి ఎన్ని దేశాల ప్రజలు బలికావాలో అర్థం కావటం లేదన్నారు. అమెరికా దేశ ప్రజల నుంచి చిత్కారాలు ఎదుర్కొంటున్న ట్రంప్ దానిని కప్పిపెట్టేందుకు ఇలాంటి మూర?పు పోకడలు ఎంచుకున్నారని ప్రజల నుంచి తగిన గుణపాఠం తప్పదు అన్నారు.ఇప్పుడు వెనిజులా మరో మూడు దేశాలను ఆక్రమించేందుకు ట్రంప్ కుట్ర చేస్తున్నాడని వార్తలు వస్తున్నాయన్నారు. వెనిజులా తీరుకు గుణపాఠం చెబితేనే అతని దూకుడు తగ్గుతుందన్నారు. ప్రపంచ శాంతి బహుమతి కావాలని కలలు కంటున్న ట్రంప్, ప్రజాస్వామికంగా ఇతర దేశాలను ఆక్రమించి ప్రపంచ యుద్ధాలకు నాంది పలుకుతున్నాడని విమర్శించారు.సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మాజీ సర్పంచ్ కళావతమ్మ, శ్రీరామ్, చిన్న కుర్మయ్య, జయమ్మ, రమణ, కృష్ణ, జ్యోతి ,రూప, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.




# ఆదివాసుల హక్కుల సాధనకై పోరాడాలి




**సంగారెడ్డి టౌన్, జనవరి 5 (జనం సాక్షి) :** నేషనల్ ఆదివాసీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలోని పి ఎస్ ఆర్ గార్డెన్ లో మూడు రోజుల పాటు నిర్వహించిన ఉమ్మడి మెదక్ జిల్లా ఆదివాసి కార్యకర్తల, నాయకుల శిక్షణ శిబిరం సోమవారం తో ముగిసింది. ఈ శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ సురేష్ శెట్కార్, టిజిఐసి కార్పొరేషన్ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్మన్, నేషనల్ ఆదివాసీ కాంగ్రెస్ వైస్ చైర్మన్ బెల్లయ్య నాయక్ ఆధ్వర్యంలో ఈ శిక్షణా శిబిరంలో పాల్గొన్న కార్యకర్తలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా వారికి ప్రశంస పత్రాలు అందజేశారు. ఆదివాసీల హక్కులు, సంక్షమ పథకాలపై అవగాహన ప్రధాన ఎజెండా గా ఈ శిక్షణా కార్యక్రమానికి ఉమ్మడి మెదక్ జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో ఆదివాసీ నాయకులు, హాజరైనారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ శిక్షణా కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ సిన్సియర్‌గా చాలా ఇష్టంగా పాల్గొన్నారన్నారు.ఇలాంటి క్యాంపు సంగారెడ్డిలో జరగడం సంతోషంగా ఉందని తెలిపారు. నారాయణఖేడ్ ప్రాంత ప్రజల కోరిక మేరకు ఆ ప్రాంతంలో ఇండస్ట్రియల్ ఏర్పాటు చేసి స్థానికులకు ఉద్యోగ అవకాశం కలిపిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ కన్న తల్లి లాంటి దన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేయని వారు గాంధీ బొమ్మ ను తొలిగించాలని కుట్ర చేస్తున్నారని అందరం ఏకం అయ్యి అలాంటి కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఇతర పార్టీలు మాటలతో సరిపెట్టుకుంటారు. కానీ కాంగ్రెస్ పార్టీ ఆలా కాదు... ఇచ్చిన మాటను నిలబెట్టుకొని తీరుతుందని వివరించారు. అదివాసీ శిక్షణలో జరిగిన చర్చలు, విషయాలను బయట చెర్చించాలని కోరారు. అనంతరం ఎంపీ సురేష్ శెట్కార్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం నుండి గాంధీ పేరు ను తీసేసి కేంద్ర ప్రభుత్వం తప్పు చేసిందన్నారు. కేంద్రం చర్యలకు వ్యతిరేకం గా పార్లమెంట్ లో పోరాటం చేస్తామన్నారు. గరిబోళ్ల కు ఉపాధి కల్పించకుండా, గరిబోళ్లను పెంచే విదంగా కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఏకాగ్రతకు పెంచుకునే ఏకైక మార్గం మెడిటేషన్, యోగ



**కోహెడ, జనవరి 5 (జనం సాక్షి) :** మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఇంటర్మీడియట్ కమిషనర్ ఆదేశాల మేరకు విద్యార్థులకు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఆరోగ్యం మెరుగుపడుట కోసం మెడిటేషన్, యోగ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పరీక్షలు దగ్గరగా ఉండటంతో విద్యార్థుల్లో ఉన్నటువంటి ఆందోళన తగ్గించడానికి పరీక్షల భయం పోగొట్టడానికి యోగ అలాగే మెడిటేషన్ సరైన పరిష్కార మార్గం అని స్టూడెంట్ కౌన్సిలర్ వడ్డేపల్లి రాజమౌళి అన్నారు. విద్యార్థులకు యోగ, మెడిటేషన్ వల్ల కలిగే లాబాల గూర్చి చాలా బాగా వివరించారు. కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ కోతి యాదగిరి గారు అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మల్లంపల్లి బ్రిడ్జి పనుల పరిశీలన

- పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో పనుల పర్యవేక్షణ



**ములుగు/మల్లంపల్లి, జనవరి 5 (జనం సాక్షి) :** మేడారం సమ్మక్కఉసారలమ్మ జాతరను దృష్టిలో ఉంచుకొని మల్లంపల్లి బ్రిడ్జి నిర్మాణ పనులను ఎస్పి కేకాన్ సుధీర్ రామనాథ్ పరిశీలించారు.మేడారం జాతర సమయంలో భక్తులకు వాహన రాకపోకల్లో ఎలాంటి అంతరాయం కలగకుండా బ్రిడ్జి పనులను అత్యంత సమర్థవంతంగా తక్కువ కాలంలో పూర్తిచేయాలని సంబంధిత అధికారులలైన జాతీయ రహదారి డిఈ కిరణ్ కుమార్ మరియు ఏఈ చేతన్ కు ఆదేశించారు.బ్రిడ్జి పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షంచేందుకు తాను స్వయంగా మళ్ళీ వస్తానని అలాగే స్థానిక సీఐ, ఎస్ఐ తరచూ పనుల స్థితిగతులను పరిశీలిస్తారని అలాగె తనకు ఎప్పటికప్పుడు నివేదికను సమర్పించాలని తెలిపారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బ్రిడ్జి పనులను వేగంగా పూర్తిచేసేలా చూస్తూ, భక్తులకు సురక్షతంగా, సాఫీగా వాహన రాకపోకలు జరిగేలా అన్ని చర్యలు చేపడుతున్నట్టు ఎస్పీ తెలియచేసారు.ఈ కార్యక్రమం లో జాతీయ రహదారి శాఖ డీఈ కిరణ్ కుమార్,ఏఈ చేతన్, ములుగు సిఐ సురేష్, ప్రొబెషనరీ ఎస్ఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# గద్దెల ప్రాంతాల్లో గ్రిల్ పనుల పరిశీలన

- క్రమ పద్ధతిలో భక్తులను అనుమతించడంలో కీలక పాత్ర
- సురక్షతమైన,ప్రశాంతమైన, ఆధ్యాత్మిక అనుభూతిని కల్పించడమే లక్ష్యం
- జిల్లా ఎస్పీ కేకాన్ సుధీర్ రామనాథ్



**ములుగు బ్యూరో,జనవరి05(జనం సాక్షి):** మరి కొద్దీ రోజుల్లో మేడారం సమ్మక్కఉసారలమ్మ జాతర ప్రారంభం కానున్న నేపథ్యంలో సమ్మక్క సారలమ్మ పగిడిద్ద రాజు,గోవిందరాజు గద్దెల ప్రాంతాల్లో జరుగుతున్న గ్రిల్ పనుల పురోగతిని ఎస్పి పరిశీలించారు.గ్రిల్ పనులను అత్యంత త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా,ప్రశాంతంగా దర్శనం కల్పించేలా పనులు జరగాలని సూచించారు. క్యూలైన్ గ్రిల్ పనులను కూడా పరిశీలించి, పనుల నాణ్యతతో పాటు భక్తుల సౌకర్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు తెలిపారు.

## వరంగల్ జిల్లా బిజెపి సంస్థాగత జిల్లా కన్వీనర్‌గా రఘునారెడ్డి



**వరంగల్ ఈస్ట్, జనవరి 05 (జనం సాక్షి) :** బీజేపీ వరంగల్ జిల్లా పార్టీ సంస్థాగత జిల్లా కన్వీనర్ గా ఎరుకల రఘునారెడ్డి నియమించారు.ఈ సందర్బంగా రఘునారెడ్డి మాట్లాడుతూ నాపై నా మ్మకం తో పార్టీకి సేవ చేసే అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు రాష్ట్ర సంఘటన మంత్రి చంద్రశేఖర్ జీ కి, కేంద్రమంత్రివర్యులు జీ.కిషన్ రెడ్డి, బండి సంజయ్ ,వరంగల్ జిల్లా ఇంచార్జి కొండపల్లి శ్రీధర్ రెడ్డి నన్ను వెన్నుతట్టి ప్రోత్సహిస్తూ ముందుకు నడిపిస్తున్న యువ నాయకులు వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కుసుమ సతీష్,రత్నం సతీష్ షా, డా వి వెంకటరమణ జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు,సీనియర్ నాయకులు కార్యకర్తలు బీజేపీ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలుఅందరి సహకారంతో పార్టీని బూత్ స్థాయి నుండి పటిష్ట పరిచి,వరంగల్ జిల్లా లో కాషాయ జెండా ఎగిరేలా పార్టీ అభివృద్ధి కి కృషి చేస్తాను, పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఒక ప్రకటన లో తెలిపారు.

# రోడ్డు భద్రత, ప్రతి ఒక్కరి బాధ్యత

- వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి
- జిల్లా రవాణా శాఖ అధికారి మహమ్మద్ సంధాని



**చిట్యాల, జనవరి 05( జనంసాక్షి):** రోడ్డు రవాణా నియమ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా రవాణా శాఖ అధికారి మహమ్మద్ సంధాని అన్నారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో విద్యార్థులతో ర్యాలీగా వెళ్లి ,చౌరస్తాలో మానవహారం నిర్వహించారు. అనంతరం వారు ఈ సందర్భంగా మాట్లాడు తూ రోడ్డు ప్రమాదాలను తగ్గించి ,ప్రజల ప్రాణాలను కాపాడాలనే ముఖ్య లక్ష్యంతో రోడ్డు భద్రత మాసోత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగంతో పాటు మద్యం సేవించి వాహనాలు నడపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశాలలో నాలుగవ స్థానంలో ఉన్నప్పటికీ రోడ్డు ప్రమాదాలపరంగా దూరదృష్టవశాత్తు మొదటి స్థానంలో నిలిచిందన్నారు. జనవరి నెల మొత్తం విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఈ మాసోత్సవం ద్వారా రోడ్డు ప్రమాదం తగ్గించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా రహవీర్ పథకం అమలు చేసిందని ,ఇందులో భాగంగా రోడ్డు ప్రమాదం జరిగిన అనంతరం గాయపడిన క్షతగాత్రులను త్వరితగతిన ఆసుపత్రికి చేర్చి ప్రాణాలను కాపాడిన వారికి ప్రభుత్వం రూ 25000 నగదు ప్రోత్సాహం అందిస్తుందని, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ,వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ ఏఎంవిఐ సుందర్లాల్, శ్రీనివాస్, స్థానిక చిట్యాల ఎస్సై జి శ్రావణ్ కుమార్, కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా వైద్య సిబ్బంది క్వార్టర్లు



**భీమిని జనవరి 5 (జనంసాక్షి) :** భీమిని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది నివాసం కోసం నిర్మాణం చేసిన క్వార్టర్లు నిరుపయోగంగా మారాయి సిబ్బంది ఎవరు క్వార్టర్లలో నివాసం ఉండకపోవడంతో గత రెండు సంవత్సరాలుగా ఖాళీగా దర్శనమిస్తున్నాయి వైద్యాధికారి కోసం మరియు సిబ్బంది మరియు ఏఎన్ఎంలు బెల్లంపల్లి మరియు మంచిర్యాల ప్రాంతాల నుండి రాకపోకలు సాగిస్తుడటంతో నిర్మించిన క్వార్టర్లు నిరుపయోగంగా ఉంటున్నాయి ఉన్నతాధికారుల ఆదేశాలను సైతం పట్టించుకోకపోవడంలోని అంతర్యమేమిటో అర్థం కాని పరిస్థితి ఇక్కడ నెలకొంది నిత్యం రోగులకు అందుబాటులో ఉండాల్సిన సిబ్బంది ఆసుపత్రికి వచ్చామా వెళ్ళామా అని చూసుకుం టున్నారు తప్ప ఇక్కడ ఉండి సేవలందించాలనే తపన ఒకరిలో కనిపించడం లేదు 24 గంటలు సేవలు అందు బాటులో ఉంటాయని అధికారులు చెబు తున్నప్పటికీ రాత్రి వేళల్లో అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు సిబ్బంది అందుబాటులో ఉండకపోవడంతో ప్రైవేట్ డాక్టర్లను ఆశ్రయించక తప్పని పరిస్థితి ప్రజలకు తప్పడం లేదు వీటిని నిర్మించిన ఉద్దేశం సిబ్బంది అందుబాటులో ఉండాలననే దే ముఖ్య ఉద్దేశం కానీ సిబ్బంది పనితీరుతో ఈ పరిస్థితి ఇక్కడ నెలకొంది ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ వ్యవహారంపై దృష్టి సారించి వాటర్లలో వైద్య సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకొని ఆసుపత్రి సేవలను మరింత మెరుగుపరిచే విధంగా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు

# బయోమెట్రిక్ హాజరుపై నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

- అధికారులు ఆధార్ ఆధారిత హాజరు విధానం పాటించాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి) :** జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో పనిచేస్తున్న అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా ఆధార్ ఆధారిత హాజరు విధానంను పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో నిర్వహించిన ప్రజావాణి అనంతరం అధికారులు, సిబ్బంది బయోమెట్రిక్ హాజరు నమోదుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ఐడిఒసి కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది కార్యాలయానికి హాజరైన వెంటనే ఉదయం ఒకసారి, విధి నిర్వహణ పూర్తయ్యాక సాయంత్రం వెళ్లేటప్పుడు రెండోసారి బయోమెట్రిక్ యంత్రంలో హాజరును తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు. గతంలో జారీ చేసిన ఆదేశాలను కొందరు సిబ్బంది బేఖాతరు చేస్తున్నట్లు గమనించామని, ఇకపై ఆధార్ ఆధారిత హాజరు నమోదు చేయని పక్షంలో సీసీఏ నిబంధనల ప్రకారం కఠిన క్రమశిక్షణ చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ఉద్యోగుల పనిదినాలు, హాజరు వివరాలు పూర్తిగా ఆధార్ ఆధారిత హాజరు డేటా ఆధారంగానే పరిగణనలోకి తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఇకపై ఎలాంటి హాజరు విధానాలను ఆమోదించబోమని తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు తమ పరిధిలో పనిచేస్తున్న సిబ్బంది అందరూ ఈ నిబంధనలను కచ్చితంగా పాటించేలా బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. సమయ పాలన, క్రమశిక్షణ, పనితీరు మెరుగుదల కోసం ఈ హాజరు విధానం అమలు ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మ, ఆర్డిఓ హరికృష్ణ, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, ఈడీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**చిత్తడి నేలల వివరాలను క్షత్ర స్థాయిలో పరిశీలించాలి..**

జిల్లాలో ఉన్న చిత్తడి నేలల వివరాలను క్షత్ర స్థాయిలో పరిశీలించి సమగ్ర డేటాను సమర్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా అటవీశాఖ అధికారితో కలిసి జిల్లా వెట్ ల్యాండ్ (చిత్తడి నేలలు) కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిత్తడి నేలల ప్రాముఖ్యత, పర్యావరణ పరిరక్షణలో వాటి పాత్ర, చిత్తడి నేలల నోటిఫికేషన్ అవసరాన్ని వివరించారు. జిల్లాలో చిట్యాల మండలంలోని గోపాల పూర్ చెరువును పైలెట్ ప్రాజెక్టు గా తీసుకొనున్నట్లు తెలిపారు. ఈ చెరువు ద్వారా 4 గ్రామాలకు చెందిన 15 వందల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. కమిటీ సభ్యులు క్షత్ర స్థాయిలో పర్యటించి చిత్తడి నేలల స్థితిగతులు, విస్తీర్ణం, వినియోగం తదితర వివరాలను సేకరించి నివేదికగా సమర్పించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, భూపాలపల్లి డివిజన్ ఇరిగేషన్ ఈఈ బసవ ప్రసాద్, ఆర్డీఓ హరికృష్ణ, మత్స్య శాఖ అధికారి విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

**ఇండ్ల నిర్మాణ పనులలో వేగం పెంచాలి..**

పేదలకు సొంత గృహం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మంజూరైన ఇండ్ల నిర్మాణ పనులలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై మున్సిపల్, ఎంపిడిఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇండ్ల నిర్మాణంలో ఆలస్యం లేకుండా ప్రతి దశను క్రమబద్ధంగా పూర్తి చేయాలని, లబ్ధిదారులకు అన్ని సౌకర్యాలు అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. మిగిలిన ఇండ్లను కూడా త్వరితగతిన పూర్తి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మ, గృహ నిర్మాణశాఖ పిడిఎఫ్ మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, డీఈ శ్రీకాంత్, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

## పారిశుధ్య సిబ్బందికి కార్పొరేట్ వైద్య సేవలు అందించడమే లక్ష్యం

- పారిశుధ్య సిబ్బంది ఆరోగ్య పరిరక్షణ కోసం వైద్య శిబిరాల ఏర్పాటు...
- కమిషనర్ తో కలిసి హెల్త్ క్యాంప్ ను ప్రారంభించిన మేయర్....
- ఉద్యోగులు, పారిశుధ్య సిబ్బందికి మెడికవర్ ఆసుపత్రిలో ఉచిత పరీక్షల పోస్టర్ ఆవిష్కరణ...




**వరంగల్ ఎంజీఎం, జనవరి 5(జనంసాక్షి) :** పారిశుధ్య సిబ్బంది కి కార్పొరేట్ వైద్య సేవలు అందించడమే లక్ష్యం గా పని చేస్తున్నట్లు చేస్తున్నట్లు నగర మేయర్ గుండు సుధారాణి స్పష్టం చేశారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణ లో గల ఇండోర్ స్టేడియం వద్ద పారిశుధ్య సిబ్బంది ఆరోగ్య పరిరక్షణ లో భాగం గా ఆరోగ్యవంతమైన కార్మికులు శక్తివంతమైన నగరం లో భాగం గా బల్దియా పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణ కోసం జీ డబ్ల్యూ ఎం సి మెడికవర్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరాన్ని కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి మేయర్ ప్రారంభించి ప్రసంగించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయడం సంతోషదాయకం అని గతం లో ఏర్పాటు చేసిన క్యాంప్‌లకు భిన్నం అని పూర్తి స్థాయిలో పారిశుధ్య సిబ్బందికి కార్పొరేట్ తరహా వైద్య సేవలు అందించడానికి మెడికవర్ హాస్పిటల్ వారు ఉచితం గా పరీక్షలు నిర్వహించడానికి ముందుకు రావడం జరిగిందని బల్దియా ఉద్యోగులు, పారిశుధ్య సిబ్బంది కుటుంబసభ్యులకు రూ.8 వేలకు అందించే 14 రకాల పరీక్షలను రూ. వెయ్యి కే అందించడం జరుగుతుందని చెత్త లో పనిచేసే సిబ్బందికి ఊపిరితిత్తుల సమస్యలు ఉండే అవకాశం ఉంటుందని ముందస్తుగా పరీక్ష లు నిర్వహించుకోవాలని క్యాన్సర్ నిర్ధారణ కోసం స్క్రీనింగ్ చేసి ముందస్తు గా గుర్తించేలా ప్రతిమ హాస్పిటల్ యాజమాన్యం తో మాట్లాడి ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని నేటి నుండి ఫిబ్రవరి 28 వరకు దశల వారీగా సుమారు 4 వేల మంది ఉద్యోగులు సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహిస్తామని ఈ నిర్దేశిత కాలం లో ఉచితంగా పరీక్షలు నిర్వహించుకోవాలని అన్నారు. పోస్ట్ ఆఫీస్, బ్యాంక్ ద్వారా ఇన్సూరెన్స్ కల్పించేలా, లేబర్ కార్డులను అందించడానికి చర్యలు తీసుకొంటామని మేయర్ తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ పారిశుధ్య సిబ్బంది నిత్యం చెత్త లో డంప్ యార్డ్ లో పని చేస్తారని, వారి సేవలు చాలా గొప్పవని అన్నారు. అందువల్ల అనేక రకాల ఆరోగ్య సమస్యలు ఉత్పన్నం అయ్యే అవకాశం ఉంటుందని రెగ్యులర్ గా డి ఎం బి హెచ్ ఓ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి పంపించడం కాకుండా ప్రైవేట్ ఆసుపత్రిలో కార్పొరేట్ సేవలు అందించాలని మేయర్ ప్రతిపాదించారని, నిపుణులైన వైద్యులచే పరీక్షలు నిర్వహింపజేయాలని ఇందుకోసం హాస్పిటల్ యాజమాన్యం కార్డు అందజేస్తారని అన్నారు. సందర్భం గా కమిషనర్ మేయర్ లకు వైద్య పరీక్షలు నిర్వహించారు.పారిశుధ్య సిబ్బందికి అందిస్తున్న మందులను (ఫార్మసీ) నీ కమిషనర్ మేయర్ పరిశీలించారు.ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, అదనపు కమిషనర్ చంద్రశేఖర్, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, సి హెచ్ ఓ రమేష్, ఇంచార్జి డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, ఏం హెచ్ ఓ డా.రాజేష్, హెచ్ ఓ లక్ష్మరెడ్డి, వైద్యులు డా.నమ్రత .అసిస్టెంట్ జనరల్ మేనేజర్ హరినాథ్, డా.సంతోష్, మదాని డా.అబిజాన్, డా.సునీత, డా. అగస్త్య, డా.గౌతం తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి గణితం టాలెంట్ టెస్ట్‌కు చెన్నూరు విద్యార్థి ఎంపిక



**పాలకుర్తి, జనవరి 05 (జనంసాక్షి) :** సిద్ధిపేట జిల్లా గజ్వేల్లో మంగళవారం జరిగే రాష్ట్ర స్థాయి గణితం టాలెంట్ టెస్టుకు మండలంలోని చెన్నూరు జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి వి.దుర్గాప్రసాద్ ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పుస్కూరి రమేష్ రావు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ గత మూడు రోజుల క్రితం జనగాంలోని దర్శకంచలో జరిగిన జిల్లా స్థాయి గణితం టాలెంట్ టెస్ట్లో విద్యార్థి దుర్గాప్రసాద్ మంచి ప్రతిభ కనబరిచాడని తెలిపారు. రాష్ట్రస్థాయి గణితం టాలెంట్ టెస్కు ఎంపికైన విద్యార్థిని గ్రామ సర్పంచు కారుపోతుల శ్రీనివాస్, పిడి అశోక్ గణితం ఉపాధ్యాయులు శ్రీనివాస్ గుప్త, శోభారాణి అభినందించారు.

# రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుడుంబా

- అక్రమ లిక్కర్ విక్రయదారులపై చర్యలు
- ముగ్గురు బైండోవర్




**రామకృష్ణాపూర్, డిసెంబర్ 05(జనంసాక్షి) :** పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ గుడుంబా లిక్కర్ విక్రయాలను అరికట్టేందుకు పోలీసులు కఠిన చర్యలు చేపడుతున్నారు. ఈ క్రమంలో గుడుంబా, అక్రమ లిక్కర్ విక్రయాలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు గుర్తించి మందమర్రి తహసీల్దార్ (ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్) ఎదుట హాజరుపరిచి బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణాపూర్ ఎస్సై భూమేష్ మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో గుడుంబా, అక్రమ లిక్కర్ రహిత సమాజ నిర్మాణ లక్ష్యంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించి తిరిగి అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే, వారిపై కఠినమైన నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎవరైనా అక్రమ గుడుంబా తయారీ, రవాణా, విక్రయాల గురించి సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేసి సహకరించాలని ప్రజలను కోరారు.

# ప్రజావాణి వినతులను త్వరితగతిన పరిష్కరించాలి

- ప్రజావాణి అర్జీలు పెండింగ్‌లో ఉండొద్దు
- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ ప్రతినిధి డిసెంబర్ 5 (జనం సాక్షి) :** హనుమకొండ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన వినతులను త్వరితగతిన పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారుల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులను సత్వర చర్యలు చేపట్టాలన్నారు. దరఖాస్తుల పరిష్కార స్వభావాలను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. రిమార్కులు లేకుండా దరఖాస్తులను క్లోజ్ చేయరాదన్నారు. అర్జీలు అధికశాతం పెండింగ్‌లో ఉన్న తహశీల్దార్లు, గ్రేటర్‌వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డు శాఖలు పరిష్కానికి సత్వర చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ వసతి గృహాలు తనిఖీ సందర్భంగా అధికారులు ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతిని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించాలన్నారు. అదే విధంగా ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో అతి తక్కువ శాతంగా ఉందని మండల ప్రత్యేక అధికారులు ప్రత్యేక దృష్టిసారించి బిఎల్ఓలు, ఆర్పీలు డోర్‌టు డోర్ వెళ్లి ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంను వేగవంతంకు చర్యలు చేపట్టాలన్నారు. నలబై సంవత్సరముల పైబడిన, నలభై సంవత్సరముల లోపు వయస్సు కలిగిన వారి కుటుంబ సభ్యుల వివరాలతో 2002 ఓటర్ల జాబితా 2025 ఓటర్ల జాబితాతో మ్యాపింగ్ చేయాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 153 వినతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రవి, జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్, పరకాల, హనుమకొండ ఆర్డీవోలు డాక్టర్ కన్నం నారాయణ, రాథోడ్ రమేష్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మేన శ్రీను, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసుల దాడులు

- 900 వందల లీటర్ల చక్కెర పానకం ధ్వంసం
- ముగ్గురిపై కేసు నమోదు, ఇద్దరు అరెస్టు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఎక్సైజ్ పోలీసులు సోమవారం గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. 900 లీటర్ల చక్కెర పానకం ధ్వంసం చేసి, ముగ్గురు తయారీదారులపై కేసు నమోదు చేశారు. ఇద్దరిని అరెస్టు చేశారు. వివరాలిలా ఉన్నాయి. గుడుంబా నిర్మూలన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా, భూపాలపల్లి, కాటారం ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పోలీసులు సంయుక్తగా భూపాలపల్లి మండలంలోని గొల్లబుద్ధారం గ్రామంలో నాటు సారాయి తయారీ స్థావారాలపై దాడులు నిర్వహించారు. తయారీదారులైన ముగ్గురిపై కేసులు నమోదు చేసి, ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. ఈ దాడుల్లో 30 లీటర్ల నాటుసారాయి, 8 కిలోల చెక్కరను స్వాధీన పర్చుకొని, 900 లీటర్ల చ్కెర పానకంను ధ్వంసం చేశారు. అనంతరం నాటుసారాయి వల్ల ప్రజలకు జరుగు నష్టంపై, అవగాహన కార్యక్రమం చేపట్టారు. గ్రామంలో ఎవరైనా నాటు సారాయిని తయారు చేసినా, రవాణా చేసిన, వారి వద్ద కలిగి ఉన్నా, విక్రయాలు జరిపినా చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని భూపాలపల్లి ఎక్సైజ్ సీఐ రమ్య హెచ్చరించారు. ఈ దాడుల్లో కాటారం సీఐ బాదావత్ కిష్టయ్య, భూపాలపల్లి ఎక్సైజ్ ఎస్సై షేక్ రబ్బాని, సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం కప్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

మణుగూరు, జనవరి 5 (జనం సాక్షి) : సీఎం కప్ క్రీడా పోటీలను జిల్లాలో విజయవంతంగా, సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సీఎం కప్ క్రీడా పోటీల నిర్వహణపై క్లస్టర్ ఇన్చార్జిలు , ఎంఈఓలు , డీఈవో , డిపిఓ సంబంధిత శాఖల అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మారుమూల గ్రామాల్లో ఉన్న ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి అంతర్జాతీయ స్థాయి శిక్షణ అందించడమే సీఎం కప్ క్రీడా పోటీల ప్రధాన లక్ష్యమని తెలిపారు. సీఎం కప్ క్రీడా పోటీలు ఐదు దశలుగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు.



### పోటీలు ఎప్పుడు..

గ్రామ పంచాయతీ స్థాయి పోటీలు ఈ నెల 17 నుండి 22 వరకు, మండల స్థాయి పోటీలు ఈ నెల 28 నుండి 31 వరకు, నియోజకవర్గ స్థాయి పోటీలు ఫిబ్రవరి 3 నుండి 7 వరకు, జిల్లా స్థాయి పోటీలు ఫిబ్రవరి 10 నుండి 14 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నాలుగు దశల పోటీల్లో గెలుపొందిన విజేతలు రాష్ట్ర స్థాయి సీఎం కప్ క్రీడా పోటీల్లో పాల్గొనే అర్హత పొందుతారని చెప్పారు. రాష్ట్ర స్థాయి పోటీలు ఫిబ్రవరి 19 నుండి 26 వరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించనున్నట్లు వివరించారు.

### అధికారులు, ప్రజాప్రతినిధులు సహకారం

గ్రామాల్లో పోటీలు సక్రమంగా నిర్వహించేందుకు ఎంఈఓలు, సీఆర్పీలు, పంచాయతీ సెక్రటరీలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సర్పంచులు, ఉప సర్పంచులు, ప్రజాప్రతినిధులను భాగస్వాములుగా చేసుకుని క్రీడలను విజయవంతం చేయాలని సూచించారు.గ్రామస్థాయిలో సీఎం కప్ క్రీడా పోటీల నిర్వహణ కోసం జిల్లాను 77 క్లస్టర్లుగా విభజించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. గ్రామీణ స్థాయిలో కబడ్డీ, వాలీబాల్, ఖో-ఖో క్రీడలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

### 21 రకాల క్రీడా పోటీలు

నియోజకవర్గ స్థాయిలో వాలీబాల్, ఖో-ఖో, కబడ్డీ క్రీడలతో పాటు ఫుట్‌బాల్ పోటీలను కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే జిల్లా స్థాయిలో వివిధ రకాలైన మొత్తం 21 క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వివరించారు.గ్రామీణ ప్రాంతాలలో సీఎం కప్ క్రీడా పోటీలపై విస్తృత స్థాయిలో ప్రచారం కల్పించాలని, క్రీడల్లో పాల్గొనదలచిన వారు ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునేలా అవసరమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. క్రీడాకారులు తమ వివరాలను అధికారిక వెబ్‌సైట్ (satg.telangana.gov.in/cmcup) లేదా 'జవీ జబజూ' మొబైల్ యాప్ ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. పాల్గొనే ప్రతి క్రీడాకారుడికి ప్రభుత్వం సర్టిఫికేట్లు అందజేస్తుందని అన్నారు.పోటీల నిర్వహణకు అవసరమైన మైదానాలను సిద్ధం చేయాలని, ప్రతి గ్రామంలో కనీసం రెండు మైదానాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఒక మైదానాన్ని బాలుర పోటీలకు, మరో మైదానాన్ని బాలికల పోటీలకు వినియోగించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

### క్రీడాకారులకు సదావకాశం

గ్రామ స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు మండల స్థాయికి, మండల స్థాయి నుంచి గెలుపొందిన వారు నియోజకవర్గ స్థాయికి, అక్కడి నుంచి జిల్లా స్థాయికి, అనంతరం రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ వివరించారు. సీఎం కప్ క్రీడా పోటీల్లో విద్యార్థులు, యువకులతో పాటు అన్ని వయసుల క్రీడాకారులకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని క్రీడాప్రియులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు.

## ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్



భువనగిరి, జనవరి 5 (జనం సాక్షి) : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని భువనగిరి పార్లమెంట్ సభ్యులు (ఎంపీ) చామల కిరణ్ కుమార్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బర్రె జహంగీర్ భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి యాదగిరి లక్ష్మ నరసింహ స్వామీ ప్రసాదం అందచేసి, ఘనంగా సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, 2026వ సంవత్సరం ఎంపీ నాయకత్వంలో జిల్లా అభివృద్ధికి మరింత దోహదపడాలని ఆకాంక్షించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎంపీ ఎల్లప్పుడూ ముందుంటూ సేవలందిస్తున్నారని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను జిల్లా ప్రజలకు మరింత చేరువ చేయడంలో ఎంపీ పాత్ర కీలకమని తెలిపారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, నూతన సంవత్సరంలో ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తామని తెలిపారు. జిల్లా అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, యువతకు ఉపాధి అవకాశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తల సహకారంతో కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో పెంచికల్ పహాడ్ సర్పంచ్ పన్నాల మల్లికార్జున్ రెడ్డి, హీరేకార్ శ్రీనివాస్, చామల యువసేన అధ్యక్షులు పిట్టల బాలరాజ్, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఎండి కరీం, యువజన కాంగ్రెస్ నాయకులు సుబ్బారు సిద్దేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ముసాయిదా ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీలతో సమావేశం



భూదాన్ పోచంపల్లి, జనవరి 5 (జనం సాక్షి) : పురపాలక సంఘ పరిధిలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ముసాయిదా ఓటర్ల జాబితాకు సంబంధించి అభ్యంతరాలు, సలహాలు సూచనలు స్వీకరించేందుకు సోమవారం మున్సిపల్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో కమిషనర్ అంజన్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీల నాయకులు, ప్రతి వార్డుకు సంబంధించిన ఓటర్లు ఆ వార్డులోనే ఉండేలా చూడాలని, అలాగే ఒకే కుటుంబానికి చెందిన సభ్యుల ఓట్లు ఒకే వార్డులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నిర్మల, సీ.అసిస్టెంట్ రాజేష్, రాజకీయ పార్టీల నాయకులు బాత్క లింగస్వామి, గునిగంటి మల్లేశం, కొండమడుగు మైసయ్య, డబ్బికార్ సాహేష్, ఏలే శ్రీనివాస్, కొండమడుగు రాజు, గుండ్ల రమేష్, మిరియాల కృష్ణమూర్తి, మహేష్ ముదిరాజ్, రుద్ర చంద్ర ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



మధిర, జనవరి 5 (జనం సాక్షి) : మధిర పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదవ డివిజన్లో డివిజన్ అధ్యక్షుడు దోర్నాల సునీల్ ఆధ్వర్యంలో నిర్వహించడం ఇంచార్జిలు అంబటి వెంకటేశ్వరరావు, నేతాజీ, మాజీ మున్సిపాలిటీ కౌన్సిలర్ లిమల్లాది వాసు పాల్గొన్నారు. రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పని చేయాలన్నారు. అనంతరం డివిజన్ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు తన్నీరు రామకృష్ణ, కర్నాటి అశోక్, శ్రీ కొండ శ్రీనివాసరాజు, బండి ప్రశాంతి, మునుగోటి ఆంజనేయులు మొదలగువారు పాల్గొన్నారు.

## జిల్లా పెన్షన్స్ సంఘ నాయకుల హౌస్ అరెస్ట్



చింతకాని, జనవరి 5 (జనం సాక్షి) : చింతకాని మండలపరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్యను,పాతర్లపాడు గ్రామానికి చెందినరిటైర్డ్ స్కూల్ అసిస్టెంట్ కంచుమర్తి పుల్లయ్యను వారి ఇళ్ల వద్ద నిద్రలోనే హౌస్ అరెస్టు చేసినారు. జిల్లా పెన్షనర్ సంఘ బాధ్యులైన వారిద్దరిని సోమవారం హైదరాబాదులో జరిగేచలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా ఉండేందుకు వారిని అరెస్టు చేయడం జరిగింది. చింతకాని ఎస్సై వీరేంద్ర నాయకత్వంలో చింతకాని పోలీసులు అరెస్టు చేసినారు. వీరి అరెస్టు పట్ల రాష్ట్ర పెన్షనర్ సంఘం కన్వీనర్ కోహెద్ చంద్రమౌళి, కో కన్వీనర్ జయరాం, జిల్లా కన్వీనర్ మారుతి రామారావు, పి. ఆర్. టి. యు, యు.టి.ఎఫ్, ఏ.పీ.టీఎఫ్ సంఘాలు, జిల్లా పెన్షనర్ సంఘాలు ఖండించాయి. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా 39 సంవత్సరాలు కష్టపడి పని చేసినారని ,వారు దాచుకున్నటువంటి గ్రాటివిటీ, కమిటీ షన్, జిపిఎఫ్ ,ఈ ఎల్ ఎన్కాష్ మెంట్ వంటివి ఇవ్వకుండా, దరిదాపురిటైర్మెంట్ 24 నెలలు అయినప్పటికీ ఇంతవరకు ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని వారు వివరించారు. రిటైర్మెంట్ అయిన మరుసటి రోజునే ఇవ్వవలసిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ 24 నెలలు గడిచిన ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. 63 సంవత్సరాల వయసులో చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటే పోలీసుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడకక్కడ అరెస్టు చేయటం మంచి పద్ధతి కాదని వారు తెలిపారు .ఇప్పటికై నా రాష్ట్ర ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే ఏకకాలంలో విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు

# యాసంగి సాగుకు అన్నదాతలకు అందుబాటులో యూరియా

- డీలర్లు ఎమ్మార్పీకి మించి విక్రయిస్తే కఠిన చర్యలు
- ఏడీఏ తాతారావు

బూర్గంపహాడ్, జనవరి 5 (జనంసాక్షి) : యాసంగి సాగు చేస్తున్న రైతులకు యూరియా అందుబాటులో ఉందని... రైతులు సాగు విషయంలో ఎలాంటి ఆందోళన చెందవద్దని మణుగూరు ఏడీఏ తాతారావు అన్నారు. సోమవారం బూర్గంపహాడ్ రైతువేదికలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బూర్గంపహాడ్ మండలవ్యాప్తంగా 12 వేల ఎకరాల్లో యాసంగి చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటికే 6200 ఎకరాల్లో రైతులు వరినాట్లు వేసుకున్నారని... 5800 ఎకరాల్లో నాట్లు వేయాల్సి ఉందని జనవరి చివరినాటికి లక్ష్యన్ని పూర్తిచేస్తామన్నారు. రైతులు యాసంగి సాగుకు అవసరమైన యూరియా నిల్వలు మండలంలో పుష్కలంగా ఉన్నాయని, రైతులు ఎవరూ యూరియా కోసం ఆందోళన చెందాల్సిన పనిలేదని, యూరియా పంపిణీ నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. మండలానికి 20వేల యూరియా బస్తాలు అవసరం ఉండగా 5వేల బస్తాలు అందుబాటులో ఉంచడంతో దశలవారీగా రైతులకు అందించడం జరుగుతుందని ప్రస్తుతం 2148 యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మండలంలో బూర్గంపహాడ్, ఇరవెండి, నాగినేనిప్రోలు రెడ్డిపాలెం, మోరంపల్లిబంజర్ పీఏసీఎస్ గోడౌన్లలో యూరియా బస్తాలు నిల్వచేసినట్లు తెలిపారు. యూరియా అవసరమైన రైతులు సంబంధిత వ్యవసాయశాఖ అధికారులకు పట్టాదారు పాస్పుస్తకం, ఆధార్ తదితర పత్రాలను జిరాక్సు సమర్పించి వాటిని పొందవచ్చన్నారు. యూరియాను ప్రయివేటు, ప్రభుత్వ దుకాణాల్లో ఎమ్మార్పీ ధరకే విక్రయించడం జరుగుతుందని, ఎవరైనా డీలర్లు వాటిని ఎమ్మార్పీ కంటే ఎక్కువగా విక్రయించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు కూడా విత్తనాలు కొనుగోలు చేస్తే బిల్లులు దగ్గర ఉంచుకుని వ్యవసాయ అధికారులకు చూపించాలన్నారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయాధికారి శంకర్, ఏఈవో పవన్, సొసైటీ సిబ్బంది శ్రీకాంత్, మాజీ ఎంపీపీ కైపు రోశిరెడ్డి, మాజీ సొసైటీ డైరెక్టర్ బొల్లు రవి తదితరులు పాల్గొన్నారు.



## లైంగిక వేధింపుల నిరోధక చట్టం కట్టుదిట్టంగా అమలు



ఖమ్మం టౌన్, జనవరి 5 (జనం సాక్షి) : లైంగిక వేధింపుల నిరోధక చట్టం కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో పోష్ యాక్ట్ 2013 పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పిఅబశ్రీశ్రీ. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2013 క్రింద పని ప్రదేశాలలో మహిళలను వేధింపులకు గురి చేయడం నేరం క్రింద పరిగణించాలని తెలిపారు. 10 మంది కంటే ఎక్కువ సిబ్బంది పని చేసే కార్యాలయాల్లో అంతర్గత ఫిర్యాదుల కమిటీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. అంతర్గత ఫిర్యాదుల కమిటీలో 50 శాతం మహిళలు ఉండాలని అన్నారు. 10 మంది కంటే తక్కువ సిబ్బంది ఉన్న కార్యాలయాల్లో ఏదైనా ఇబ్బందులు ఎదురైతే కలెక్టరేట్ ఆధ్వర్యంలోని కమీటీకి ఫిర్యాదు చేయాలని అన్నారు. అనంతరం జిల్లా అధికారులతో కలిసి లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2013 కు సంబంధించిన గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్ష రైనా, డీఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా సంక్షేమ అధికారిణి వి. విజేత, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ. శ్రీనివాసరావు, డి.హెచ్.ఈ.డబ్ల్యూ సమీన్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితాలో అభ్యంతరాలు ఉంటే స్వీకరిస్తాం



మిర్యాలగూడ, జనవరి 5 (జనం సాక్షి) : ఓటర్ జాబితాపై అభ్యంతరాలు ఉంటే స్వీకరించి ఎన్నికల కమిషన్ సూచనల మేరకు సవరించడం జరుగుతుందని మునిసిపల్ కమిషనర్ ఘన వేణి శ్రీనివాస్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికల ముసాయిదా ఓటర్ల జాబితాపై వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సోమవారం మున్సిపల్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఆయా పార్టీల నాయకులు ముసాయిదా జాబితాలో ఉన్న పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ఆదివారం సాయంత్రానికి 108 అభ్యంతరాలు వచ్చాయన్నారు. వాటిని రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనల మేరకు సవరిస్తామన్నారు. ఇప్పటికే 20 సమస్యలు పరిష్కరించడం జరిగిందని చెప్పారు. జీవో 367 ప్రకారం వార్డుల సరిహద్దులను పరిగణంలోకి తీసుకుంటామని, ఓటర్లను ఆయా వార్డులలో సర్దుబాటు చేస్తామని తెలిపారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన మాస్టర్ డేటా ప్రకారం ముసాయిదా ఓటరు జాబితా ప్రకటించడం జరిగిందన్నారు. ఓటర్లు ఎటువంటి అపోహలకు గురి కావొద్దని, ఎవరి మాటలు నమ్మవద్దని సూచించారు. రెవిన్యూ, మున్సిపల్ సిబ్బందితో ఒక కమిటీని ఏర్పాటు చేసి ఫిర్యాదులను సమగ్రంగా పరిశీలించి, సవరణ చర్యలు చేపడతామన్నారు. అక్టోబర్ 2025 నాటికి ఎన్నికల సంఘం నిర్దేశించిన తేదీ ప్రకారం కొత్త ఓటర్లను చేర్చుకునే అవకాశం లేదన్నారు. 48 వార్డుల్లో 144 పోలింగ్ బూతులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 800 మంది ఓటర్లు ఒక బూతు ఉండేలా చూస్తామన్నారు. ముఖ్యంగా 39 వార్డు. ఓట్లు 24 వార్డులో వచ్చాయని దరఖాస్తులు వచ్చాయన్నారు. వాటిని పరిశీలించి మార్పులు చేపడతామన్నారు. సమావేశంలో మేనేజర్ జ్ఞానేశ్వరి. టిపిబిఓ అంజయ్య. రిసోర్స్ పర్సన్స్ బాలు నాయక్. గుడిపాటి కోటయ్య. శంకర్. బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## జీరామ్ జీ పథకంపై ప్రతిపక్షల దుష్ప్రచారం ప్రజలు నమ్మొద్దు

- ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి



చేవెళ్ల, జనవరి 5 (జనం సాక్షి) : జీరామ్ జీ పథకంపై ప్రతిపక్షల దుష్ప్రచారం ప్రజలు నమ్మవద్దని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. చేవెళ్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన జీరామ్ జీ పథకానికి చట్టబద్ధత కల్పించిన నేపథ్యంలో ఈ పథకంపై ప్రతిపక్ష పార్టీలు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నాయని భాజపా చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే_.ఎస్.రత్నం, భాజపా చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అతెల్లి అనంతరెడ్డి, పార్టీ నాయకులు ఆంజనేయులు గౌడ్, కుంచం శ్రీనివాస్, గుండన్నగారి వెంకటరెడ్డి, సామ మాణిక్య రెడ్డి, శర్వలింగం, వెంకట్రామ్ రెడ్డి, కృష్ణ గౌడ్, అశోక్, పత్తి సత్యనారాయణ, జయశంకర్ గౌడ్, గాజులగూడెం శ్రీనివాస్ రెడ్డి, _.శ్రీనివాస్, కరుణాకర్ రెడ్డి, గణేష్, చందు, శ్రీకాంత్ రెడ్డి, పాగా వెంకటేష్, రవీందర్, త్రినేత్ర, రామకృష్ణ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల రగడ..

- చైర్మన్ పీఠం ఎవరికి..?

చండూరు, జనవరి 5 (జనంసాక్షి) : చండూరు మున్సిపాలిటీలో ఎన్నికల సందడి మొదలవడంతో అందరి దృష్టి ఇప్పుడు రిజర్వేషన్లపైనే పడింది. మున్సిపల్ ఓటర్ల తుది జాబితా సిద్ధమవుతున్న తరుణంలో, వార్డుల వారీగా మరియు చైర్మన్ పదవికి రిజర్వేషన్లు ఎలా ఖరారవుతాయనే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది.




### పాతవా..? కొత్తవా..?

గతంలో నిర్ణయించిన రిజర్వేషన్లనే రెండు పర్యాయాలు కొనసాగించాలని చట్టం చెబుతోంది. ఈ చట్టాన్ని సవరిస్తూ ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఒకవేళ పాత విధానాన్నే కొనసాగిస్తే పెద్దగా మార్పులు ఉండకపోవచ్చు. కానీ, మున్సిపాలిటీల చైర్మన్ రిజర్వేషన్లలో మార్పులు అనివార్యంగా కనిపిస్తున్నాయి.

### వార్డుల వారీగా అంచనాలు ఇవే..

చండూరు మున్సిపాలిటీలోని మొత్తం 10 వార్డులకు గాను, రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండా కేటాయింపులు జరగాల్సి ఉంది. ఓటర్ల గణాంకాలను బట్టి చూస్తే అంచనాలు ఇలా : ఎస్సీ (SC) స్థానం: 2వ వార్డు లేదా 4వ వార్డు ఎస్సీలకు కేటాయించే అవకాశం ఉంది.ఎస్టీ (ST) స్థానం: 5వ వార్డు లేదా 6వ వార్డు ఎస్టీ రిజర్వ్‌డ్ అయ్యే సూచనలు ఉన్నాయి.రొటేషన్ పద్ధతిలో గత ఎన్నికల్లో మహిళలకు కేటాయించిన స్థానాలు ఈసారి జనరల్ లేదా బీసీ జనరల్‌కు, గతంలో జనరల్‌గా ఉన్నవి ఇప్పుడు మహిళలకు మారే అవకాశం ఉంది.

### చైర్మన్ సీటు ..బీసీకేనా..

అత్యంత కీలకమైన చండూరు మున్సిపల్ చైర్మన్ పదవి రిజర్వేషన్‌పై స్పష్టమైన సంకేతాలు వెలువడుతున్నాయి. తాజా సమీకరణాల ప్రకారం ఈసారి చైర్మన్ పీఠం ఃబీసీ జనరల్ః కు దక్కే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. దీంతో ఆశావహులు తమ వార్డుల రిజర్వేషన్లపై స్పష్టత కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## ప్రజల గోడు పట్టని మున్సిపల్ కమిషనర్

- యు-టర్న్ లేక నరకయాతన..

చండూరు, జనవరి 5 (జనంసాక్షి) : చండూరు మున్సిపాలిటీలోని సమస్యలు పరిష్కరించడంలో మున్సిపల్ అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని చండూరు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చండూరు మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో నెలకొన్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని కోరుతూ... స్థానికులు సోమవారం మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు.

### అసలు సమస్య..

10వ వార్డులోని హె.చ్‌పీ పెట్రోల్ బంక్ వద్ద మూడు రోడ్లు కలిసే ప్రధాన కూడలి ఉంది. అయితే, ఇక్కడ 'యు-టర్న్ సౌకర్యం లేకపోవడంతో స్థానికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు దాటాలంటే చుట్టూ తిరిగి రావాల్సి వస్తోందని, దీనివల్ల సమయం వృధా అవ్వడమే కాకుండా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వార్డు వాసులు వాపోతున్నారు.

### అధికారుల నిర్లక్ష్యంపై మండిపాటు..

సాధారణ ప్రజలకు సౌకర్యాలు కల్పించాల్సిన మున్సిపల్ కమిషనర్, ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. మాటిమాటికి విన్నవించుకుంటున్నా, క్షేత్ర స్థాయి సమస్యలను గాలికి వదిలేస్తున్నారని విమర్శించారు. ƈకనీసం ఇప్పుడైనా మున్సిపల్ కమిషనర్ స్పందించి, మాకు యు-టర్న్ ఏర్పాటు చేసి మా ఇబ్బందులను తొలగించాలి అని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో 10వ వార్డు వాసులు సరికొండ రమేశ్, తోకల రవీందర్, కోయిగుర వెంకన్న, బోడ శ్రీనివాసులు, గుంటి మల్లేశం తదితరులు పాల్గొని కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించారు.



# విపణి



## హైదరాబాద్‌లో రివర్ మొబిలిటీ కొత్త స్టోర్స్

**హైదరాబాద్:**ఎలక్ట్రిక్ స్కూటర్ తయారీదారు 'రివర్ మొబిలిటీ' హైదరాబాద్‌లో అత్తాపూర్, ఆర్‌సీ పురం, హైటెక్ సిటీ (మాధపూర్)లలో మూడు కొత్త స్టోర్‌లను ప్రారంభించడంతో తెలంగాణలో తన ఉనికిని విస్తరించింది.సన్‌రైజ్ మోటోహైవ్ ఎల్ఎల్‌పీ.. భాగస్వామ్యంతో ప్రారంభించిన ఈ మూడు స్టోర్‌లు వినియోగదారులకు ఎలక్ట్రిక్ స్కూటర్లను విక్రయించడంతో పాటు.. యాక్ససరీస్ కూడా అందిస్తాయి.ఈ కొత్త స్టోర్స్ ద్వారా.. ఆఫ్టర్ మార్కెట్ సర్వీస్ కూడా పొందవచ్చు. రివర్ మొబిలిటీ ఇప్పుడు భారతదేశం అంతటా 45 స్టోర్లను కలిగి ఉంది. జాబితాలో కర్ణాటక, మహారాష్ట్ర, రాజస్థాన్, ఢిల్లీ, మధ్యప్రదేశ్, కేరళ, తమిళనాడు, బీహార్ మొదలైన రాష్ట్రాలు ఉన్నాయి. ఇప్పుడు తాజాగా తన ఉనికిని తెలంగాణాలో విస్తరిస్తోంది.రివర్ ఇండీ ఎలక్ట్రిక్ స్కూటర్ ఇప్పుడు హైదరాబాద్ మార్కెట్లో కూడా అందుబాటులో ఉంది. దీని ధర ధర రూ. 1,44,999 (ఎక్స్–షోరూమ్). హైదరాబాద్ కొత్త స్టోర్లలో టెస్ట్ రైడ్స్ కోసం బుక్ చేసుకోవచ్చు. ఈవీల కోసం బుక్ చేసుకోవచ్చు కూడా.

### అలా లాంచ్ అయింది.. ఇలా కొనేశారు

**కవాసకి జి1100 విశేష ఆదరణ**




**న్యూఢిల్లీ:**కవాసకి నవంబర్ 2025లో రూ. 12.79 లక్షల ఎక్స్–షోరూమ్ ధరతో లాంచ్ చేసిన.. జి1100 బైకు మంచి ఆదరణ పొందింది. 2026 సంవత్సరానికి కేటాయించిన 20 యూనిట్లు లేదా 20 బైకులు బుక్ అయిపోయాయి.దీంతో కంపెనీ కూడా ఈ బైక్ కోసం బుకింగ్స్ నిలిపివేసింది. తరువాత బ్యాచ్ బుకింగ్స్ ఎప్పుడు ప్రారంభమవుతాయనే విషయాన్ని సంస్థ వెల్లడించలేదు.కవాసకి జి1100 బైక్ 1,099సిసి, ఇన్‌లైన్ ఫోర్ సిలిండర్, లిక్విడ్ కూల్డ్ ఇంజిన్‌తో పనిచేస్తుంది. ఇది 6 స్పీడ్ గేర్‌బాక్స్‌తో జతచేయబడి 134 ఎచ్‌పీ ు 113 ఎన్ఎం టార్క్ అందిస్తుంది. ఈ మోటార్‌సైకిల్ రెండు చివర్లలో అడ్జస్టబుల్ సస్పెన్షన్.. ప్రీమియం బ్రేకింగ్ హార్డ్‌వేర్ పొందుతుంది.

# కొద్దిరోజులకే ఐతే కొనొద్దు

## తరచూ ప్రాంతాలు మారే వారికోసం రెంటల్ విధానం

- ఇళ్లు మారేవారికి.. ఇదో మంచి మార్గం!
- ఫర్నిచర్ నుంచి ఎలక్ట్రానిక్ వస్తువుల వరకూ అద్దెకు కొనటంతో పోలిస్తే గణనీయంగా ఆదా
- గిగ్ వర్కర్లు, ఐటీ, స్టార్టప్ ఉద్యోగుల్లో కొత్త ట్రెండ్
- సామగ్రిని కొని... ప్రతిసారీ తరలించాలంటే సమస్యే
- విక్రయిద్దామన్నా 30-50 శాతం వరకూ నష్టపోయే చాన్స్
- శాశ్వతంగా ఒకేచోట ఉండేవారికి మాత్రం కొనుగోలే బెటర్




**జనంసాక్షి:**రవి ఏడాది కిందటే బెంగళూరు నుంచి హైదరాబాద్ వచ్చాడు. మళ్లీ ఇపుడు రవి కంపెనీ బెంగళూరుకు వెళ్లమంటోంది. మరి ఇలా మారినపుడల్లా ఇల్లు మారాలి సరే...! ఇంటితో పాటు మొత్తం సామగ్రిని తరలించుకోవాలా? ఇలా ఫర్నిచర్‌ను, ఎలక్ట్రానిక్ వస్తువుల్ని తీసుకెళ్లటం తలకుమించిన పని. పైపెచ్చు కొన్ని పాడవుతాయి. పోనీ ఇక్కడే కొన్నింటిని విక్రయించేద్దామంటే... కొన్న ధరలో కనీసం 50 శాతం కూడా రాదాయె!. పైపెచ్చు అక్కడ మళ్లీ కొత్తవి కొనుక్కోవాలి. మరి దీనికి పరిష్కారమేంటి?అందుకేనేమో! రవి బెంగళూరు మాదిరిగానే హైదరాబాద్‌కు వచ్చాక కూడా పెద్దగా సామగ్రి తెచ్చుకోలేదు. కావాల్సిన ముఖ్యమైన వస్తువుల్ని నెలవారీ అద్దెకు తీసుకున్నాడు. ఇంటద్దెతో పాటే వాటికీ ప్రతినెలా కొంత చెల్లిస్తున్నాడు. ఇపుడు మారేటపుడు వాటిని ఇక్కడే ఇచ్చేసి... మళ్లీ బెంగళూరులో వేరే వస్తువులు అద్దెకు తీసుకోవచ్చనని అనుకున్నాడు. అందుకే తనకు ఇలా మారటం పెద్దగా ఇబ్బంది అనిపించటం లేదు. మరి ఈ పద్ధతి ఎవరికి మంచిది? నానాటికీ ప్రాచుర్యం పొందుతున్న 'రెంటింగ్ ఫర్నిచర్' విధానం ఎవరికి అనుకూలం? ఇదంతా వివరించేదే ఈ 'వెల్త్ స్టోరీ' నవతరం ఉద్యోగాల్లో విపరీతంగా మార్పులొస్తున్నాయి. కొన్నాళ్లు ఓ చోట ఇంకొన్నాళ్లు మరో చోట పనిచేయాల్సి వస్తోంది. ఐటీ, స్టార్టప్‌లలో పని చేసేవారు, గిగ్ వర్కర్లు ప్రతి 18- 30 నెలలకు వేరే నగరాలకు మారుతున్నారు. ఇలా మారినప్పుడల్లా పాత ఫర్నిచరును విక్రయిద్దామంటే 30–50% నష్టపోవాల్సి వస్తోంది. కొత్త ఊళ్లో సాధారణంగా ఓ డబుల్ బెడ్రూమ్ ఇంటి కోసం ఫర్నిచర్ వగైరా కొనుక్కోవాలంటే సుమారు రూ.2- 3 లక్షల వరకు అవు తోంది. అదే అద్దెకు తీసుకుంటే నెలకు రూ. 4,000 నుంచి రూ. 6,000 వరకు కడితే సరిపోతోంది. ఇక సెక్యూరిటీగా డిపాజిట్ చేయాల్సి న మొత్తం పెద్దగా ఉండటం లేదు. ఉన్నా..



చాలా తక్కువ. పైపెచ్చు గడువు తీరాక వెనక్కి తిరిగి వస్తుంది. దీనివల్ల ముందస్తుగా పడే భారం గణనీయంగా తగ్గుతుంది.సొంతంగా కొనుక్కున్న ఫర్నిచరుకు, ఉపకరణాలకు సమస్యలేవైనా వస్తే రిపేర్లు చేయించేందుకు కంపెనీలు, టెక్నీషియన్ల వెంట పడాల్సి వస్తుంది. వాళ్లు వచ్చే దాకా నమ్మకం ఉండదు. వారు తీరా వచ్చి, ఎస్టిమేషన్ చెబితే, రిపేరు కోసం పెట్టే ఖర్చుతో పోలిస్తే పాత దాన్ని ఎంతో కొంతకు ఎక్స్ఛేంజికి పెట్టేసి, కొత్తదే కొనుక్కోవచ్చు కదా అనే ఫీలింగూ కలుగుతుంది. అంటే ఒక రకంగా వేలు పోసి కొనుక్కున్న వస్తువుకు రిపేరు వస్తే మనశ్శాంతి లేకుండా పోవడంతో పాటు పర్సుకూ ఫ్రెష్‌గా చిల్లుపడే పరిస్థితి ఉంటోంది. ఇలా కొనుక్కునే బదులుగా అద్దెకే తీసుకుంటే.. ఈ రిపేర్లు గట్రా వచ్చినప్పుడు, సమాచారం ఇస్తే, బాదరబందీ అంతా సదరు కంపెనీయే చూసుకుంటుంది. ఏసీ బ్రేక్‌డౌన్ అయ్యిందా. కంపెనీయే మారుస్తుంది. వాషింగ్ మెషీన్ సమస్య వచ్చిందా. ఉచితంగా సర్వీస్ అందిస్తుంది. మరమ్మత్తుల తలనొప్పి గానీ రీసేల్ గురించి ఆందోళన గానీ చెందనక్కర్లేదు.ఫర్నిచర్, గృహోపకరణాలను అద్దెకు తీసుకోవాలా లేదా కొనుక్కుంటే మంచిదా అనేది పరిస్థితిని బట్టి ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు 24- 30 నెలలకు మించి మారే అవసరం లేకపోతే అద్దెకు తీసుకోవడం కన్నా కొనుక్కోవడమే మంచిది. ఎందుకంటే అంత సుదీర్ఘ వ్యవధిలో కొనుగోలు కోసం ఖర్చు పెట్టే దానికన్నా అద్దె రూపంలోనే ఎక్కువగా కట్టాల్సి వస్తుంది. పైగా రీసేల్ చేసే అవకాశం గానీ సొంతం చేసుకునే పరిస్థితి గానీ ఉండదు. సొంతిల్లు ఉండి, ఒకే చోట చోటే ఉద్యోగం చేస్తూ స్థిరపడిన వారికైతే అద్దెకన్నా కొనుక్కోవటమే శ్రేయస్కరం.అద్దెకు తీసుకునేటప్పుడు చూసుకోవాల్సిన విషయాలు కొన్ని ఉంటాయి. ముఖ్యంగా బయటకు చెప్పని రహస్య చార్జీలేమైనా ఉన్నాయేమో తెలుసుకోవాలి. అలాగే గడువుకన్నా ముందుగానే తిరిగి ఇచ్చేస్తే భారీగా పెనాల్టీలేవైనా ఉంటాయేమో కనుక్కోవాలి. సాధారణంగా వాడకం వల్ల పాడవడం కాకుండా ఇతరత్రా ఏవైనా కారణాలతో పాడైతే విధించే డ్యామేజీ చార్జీలు ఏ స్థాయిలో ఉంటాయనేది కూడా చూసుకోవాలి. అలాగే మొదటి విడత తర్వాత రెంటు ఎంత మేర పెరుగుతుందో తెలుసుకోవాలి. షరతులు మొదలైనవన్నీ క్షుణ్ణంగా తెలుసుకుని స్మార్ట్‌గా నిర్ణయం తీసుకోవాలి.

## స్టార్‌లింక్ సేవలు ఫ్రీ.. మస్క్ కీలక ప్రకటన



**వాషింగ్టన్:**అమెరికా, వెనిజులాకు మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సమయంలో.. ప్రపంచ కుబేరుడు, టెస్లా బాస్ 'ఎలాన్ మస్క్' కీలక ప్రకటన చేశారు. స్టార్‌లింక్ శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను వెనిజులా ప్రజలకు ఉచితంగానే అందిస్తున్నట్లు వెల్లడించారు. దీనికి సంబంధించిన ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.'స్టార్‌లింక్ ఫిబ్రవరి 3 వరకు వెనిజులా ప్రజలకు ఉచిత బ్రాడ్‌బ్యాండ్ సేవలను అందిస్తుంది, ఇది నిరంతర కనెక్టివిటీని నిర్ధారిస్తుంది' అని స్టార్‌లింక్ తన ఎక్స్ ఖాతాలో వెల్లడించగా.. మస్క్ 'వెనిజులా ప్రజలకు మద్దతుగా' అని పేర్కొన్నారు. వెనెజుఎలా అధ్యక్షుడు నికోలస్ మదురోపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సైనిక చర్యకు ఆదేశాలు జారీ చేయడంతో.. అమెరికా సైన్యం మదురోను, ఆయన సతీమణి సిలియా ఫ్లోరెస్‌ను ఎత్తుకొచ్చింది. ఈ పరిణామం తరువాత మస్క్ ఫ్రీ స్టార్‌లింక్ సర్వీస్ అందిస్తున్నట్లు చేసిన చర్చనీయాంశంగా మారింది.వెనిజులా దేశంలో ప్రస్తుతం సంక్షోభ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో ప్రజలకు కనెక్టివిటీని పెంచేందుకు మస్క్ స్టార్‌లింక్ సేవలను ఉచితంగా అందించాలని నిర్ణయం తీసుకున్నారు. ఇంటర్నెట్ సౌకర్యానికి అంతరాయం ఏర్పడకుండా ఉండేందుకు, మారుమూల గ్రామాల్లో మొబైల్ టవర్లు పనిచేయనప్పుడు స్టార్‌లింక్ సేవలను ఉపయోగించుకోవచ్చు.

### గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
| --- | --- |
| ₹ 6.00 | ₹ 6.02 |

### బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| ₹ 1,26,700 (22 క్యారెట్లు) | ₹ 1,38,220 (24 క్యారెట్లు) |
| --- | --- |

### వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹ 2,65,000

# వరి ఉత్పత్తిలో మనమే కింగ్!

## సరికొత్త రికార్డ్.. చైనాను అధిగమించిన భారత్!



**న్యూఢిల్లీ:**

వరి ఉత్పత్తిలో అగ్రగామిగా ఉన్న చైనాను.. భారత్ అధిగమించింది. దీంతో ఇండియా ప్రపంచంలోనే అతిపెద్ద వరి ఉత్పత్తిదారుగా అవతరించిందని కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వెల్లడించారు.భారతదేశంలో వరి ఉత్పత్తి 150.18 మిలియన్ టన్నులు కాగా.. చైనా ఉత్పత్తి 145.28 మిలియన్ మెట్రిక్ టన్నులుగా ఉంది. ఈ విషయాన్ని కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆదివారం 25 పంటలకు చెందిన 184 కొత్త రకాలను విడుదల చేస్తూ వెల్లడించారు. అంతే కాకుండా అధిక దిగుబడినిచ్చే విత్తన రకాలు పంట ఉత్పత్తిని రైతుల ఆదాయాన్ని పెంచుతాయని, ఈ కొత్త రకాలు రైతులకు త్వరగా చేరేలా చూడాలని మంత్రిత్వ శాఖ అధికారులను ఆయన ఆదేశించారు.దేశ రాజధానిలో జరిగిన ఒక కార్యక్రమంలో చౌహాన్ మాట్లాడుతూ.. అధిక దిగుబడినిచ్చే విత్తనాల అభివృద్ధిలో దేశం గొప్ప విజయాన్ని సాధించిందని అన్నారు. 1969లో గెజిట్ నోటిఫికేషన్ ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి.. వరి, గోధుమ, జొన్న, మొక్కజొన్న, పప్పుధాన్యాలు, నూనెగింజలు, ఫైబర్ పంటలు వంటి మొత్తం 7,205 పంట రకాలు నోటిఫై చేసినట్లు పేర్కొన్నారు.

**2014 తర్వాత పెరుగుదల..**

1969, 2014 మధ్య నోటిఫై చేసిన 3,969 రకాలతో పోలిస్తే.. నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం 3,236 అధిక దిగుబడినిచ్చే రకాలను ఆమోదించిందని చౌహాన్ తెలియజేశారు. భారత్ ఆహార కొరత ఉన్న దేశం నుంచి ప్రపంచ ఆహార ప్రదాతగా మారిందని, ఇప్పుడు విదేశీ మార్కెట్లకు బియ్యాన్ని సరఫరా చేస్తోందని అన్నారు.దేశంలో ఆహార ధాన్యాల నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, తద్వారా భారతదేశ ఆహార భద్రతకు భరోసా లభిస్తుందని చౌహాన్ అన్నారు. అంతే కాకుండా.. భారతదేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చడానికి పప్పుధాన్యాలు ు నూనెగింజల ఉత్పత్తిని పెంచడంపై దృష్టి పెట్టాలని మంత్రి వ్యవసాయ శాస్త్రవేత్తలను కోరారు.

**సమిష్టి కృషి ఫలితం**

అధిక దిగుబడినిచ్చే.. విభిన్న వాతావరణ పరిస్థితులను తట్టుకునే విత్తనాల అభివృద్ధి బలంతో దేశం వ్యవసాయ విప్లవం యొక్క కొత్త యుగంలోకి ప్రవేశించిందని చౌహాన్ అన్నారు. ఈ విజయం ఐసిఎఆర్ యొక్క పంటలపై అఖిల భారత సమన్వయ ప్రాజెక్టులు, రాష్ట్ర మరియు కేంద్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాలు మరియు ప్రైవేట్ విత్తన కంపెనీల సమిష్టి కృషి ఫలితమని కేంద్ర మంత్రి అన్నారు.ఇటీవల విడుదల చేసిన మొత్తం 184 రకాల్లో.. 122 తృణధాన్యాలు, 6 పప్పు ధాన్యాలు, 13 నూనె గింజలు, 11 పశుగ్రాస పంటలు, 6 చెరకు, 24 పత్తి (22 బిటి పత్తితో సహా), 1 జనపనార, 1 పొగాకు ఉన్నాయి.



## గాయని చిత్ర అయ్యర్ సోదరి దుర్మరణం

న్యూఢిల్లీ:మలయాళ నేపథ్య గాయని చిత్ర అయ్యర్ సోదరి 52 ఏళ్ల శారదా అయ్యర్ ఒమన్‌లో దుర్మరణం పాలయ్యారు. ఒమన్‌లో ట్రెక్కింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తూ చనిపోయినట్టు తెలుస్తోంది.ఆమె మరణానికి కచ్చితమైన కారణం ఇంకా అధికారికంగా వెల్లడి కాలేదు.గల్ఫ్ న్యూస్ నివేదిక ప్రకారం, కేరళలోని తాజవాకు చెందిన శారదా అయ్యర్ ఒమన్ ఎయిర్‌లో మేనేజర్‌గా పనిచేసేవారు. ప్రస్తుతం మస్కట్‌లో నివసిస్తున్నారు. ఒమన్‌లోని అల్ దఖిలియా గవర్నరేట్‌లోని జెబెల్ షామ్స్ ప్రాంతంలోని కఠినమైన వాడి ఘుల్ గుర్తింపు పొందిన మార్గాలలో ట్రెక్కింగ్ చేస్తున్న బృందంలోటీంలో ఆమె కూడా ఒకరని అధికారులు తెలిపారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, అయ్యర్ మృతదేహాన్ని ఒమన్ నుండి కేరళకు తీసుకువస్తున్నారు. జనవరి 7న తాజవాలోని వారి పూర్వీకుల ఇంట్లో అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాటు జరుగుతున్నాయి.దివంగత వ్యవసాయ శాస్త్రవేత్తలు ఆర్.డి. అయ్యర్, రోహిణికుమార్తె శారదా అయ్యర్. డిసెంబర్ 11న తన తండ్రి అంత్యక్రియలకు హాజరయ్యేందుకు భారతదేశానికి వచ్చారు. డిసెంబర్ 24న తిరిగి ఒమన్‌కు వచ్చినట్లు సమాచారం. తన సోదరి మరణంపై చిత్ర భావోద్వేగానికి లోనయ్యారు. అందమైన నా సోదరీ, నువ్వు వెళ్లిపోయావు.. ఫోన్‌లో నాన్‌స్టాప్‌గా మాట్లాడే నీగొంతు వినకుండా, పక్కగదిలో నిరంతరం వినిపించే నీ అరుపులు లేకుండా నేను ఎలా జీవించాలి.. తొందరగా వెళ్లిపోయావు.. నేను కూడా నీతో పాటే" చాలా ఆవేదనతో కూడిన ఆమె ఇన్‌స్టా పోస్ట్ పలువురి కంట కన్నీరు పెట్టిస్తోంది. చాలా తక్కువ వ్యవధిలోనే అటు తండ్రిని, ఇటు సోదరిని కోల్పోయిన చిత్రకు అభిమానులు, సన్నిహితులు సానుభూతి ప్రకటించారు.


## రెండేళ్ల నిరీక్షణ.. రూ.24 లక్షలు గెల్చుకున్నాడు

**దుబాయ్‌లో డ్రైవర్‌గా పనిచేస్తున్న భారతీయుడికి జాక్ పాట్**

జనంసాక్షి:దుబాయ్‌లో డ్రైవర్‌గా పనిచేస్తున్న భారతీయుడికి జాక్ పాట్ తగిలింది. లాటరీలో ఒకటీ రెండూ కాదు ఏకంగా పాతిక లక్షల రూపాయలను గెల్చుకున్నాడు. గత రెండేళ్లుగా లాటరీ టికెట్లను కొనుగోలు చేస్తున్న 57 ఏళ్ల బషీర్‌ను ఎట్టకేలకు అదృష్టదేవతవరించింది.కేరళకు చెందిన బషీర్ కైపురత్ గత పాతికేళ్లుగా యూఏఈలో నివసిస్తున్నాడు. అతని వృత్తి డ్రైవర్. ఏదో ఒక రోజు ఫలితం దక్కక పోతుందా అనే ఆశతో ప్రతీ నెలా క్రమం తప్పకుండా బిగ్ టికెట్ టిక్కెట్లను కొనుగోలు చేయడం అతనికి అలవాటు. చివరికి రెండేళ్లకు పైగా తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్న అతని కల ఫలించింది. బిగ్ టికెట్ ఈ–డ్రాలో 276640 నంబర్ టిక్కెట్‌తో ఆప్ర100,000 (సుమారు రూ. 24 లక్షలు) గెలుచుకున్నాడు.ఆసక్తికర విషయం ఏమిటంటే.. 'రెండు కొంటే మూడు ఉచితం అనే పరిమిత కాల ఆఫర్ కింద దీన్ని కొనుగోలు చేశాడు. ఈ నిర్ణయం అతని జీవితాన్ని మార్చేసింది. ఈ డ్రా గెల్చుకున్నట్టు ఫోన్ రాగానే తొలుత తాను అస్సలు నమ్మలేదని ఆ గెలుపును ఇంకా జీర్ణించుకోలేకపోతున్నా అంటూ పట్టరాని సంతోషాన్ని ప్రకటించాడు. ఈ డబ్బులో కొంత భాగాన్ని భారతదేశంలోని తన కుటుంబానికి ఇవ్వాలని భావిస్తున్నాడు. ఓపిక, పట్టుదల తప్పకుండా గెలుస్తాయంటున్నాడు.

# అప్పు తీర్చమన్నందుకు అంతమొందించాడు

## నిఖిత గోడిశాల హత్య కేసులో బిగ్‌ట్విస్ట్





హైదరాబాద్: అమెరికాలోతెలుగు యువతి గోడిశాల నిఖిత హత్యకేసులో బిగ్ ట్విస్ట్ చోటు చేసుకుంది. ఉన్నత చదువుల కోసం అమెరికాకు వెళ్లిన నిఖిత దారుణ హత్యకు గురైంది.ఈ హత్యకు ప్రేమ వ్యవహారం కారణమై ఉంటుందని తొలుత వార్తలు వచ్చాయి. కానీ ఆమె మృతికి ప్రేమ వ్యవహారం కాదని, ఆర్థిక లావాదేవీలేనని తెలుస్తోంది.అమెరికాలో ఉంటున్న నిఖిత, తమిళనాడుకు చెందిన అర్జున్ శర్మ స్నేహితులు. అయితే ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న అర్జున్ శర్మ.. నాలుగున్నర వేల డాలర్లు అప్పుగా ఇవ్వాలని, వాటిని త్వరలోనే తీరుస్తానంటూ నిఖితను కోరాడు. అందుకు ఒప్పుకున్ననిఖిత.. అర్జున్ శర్మ అడిగిన మొత్తం ఇచ్చింది. ఇచ్చిన తర్వాత రోజులు, నెలలు గడుస్తున్నా అర్జున్ శర్మ నుంచి ఎలాంటి స్పందన లేదు. ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయడు. డబ్బులు అడిగితే ఇవ్వడం లేదు.ఈ క్రమంలో తాను అప్పుగా ఇచ్చిన మొత్తం తిరిగి ఇవ్వాలంటూ అర్జున్‌పై నిఖిత ఒత్తిడి తెచ్చింది. నిఖిత ఒత్తిడి చేయడంతో అర్జున్ ముదున్నరవేల డాలర్లు ఇచ్చాడు. మిగిలిన వెయ్యి డాలర్లు ఇవ్వాలని కోరగా.. కోపోద్రిక్తుడైన అర్జున్ బలవంతంగా మూడున్నర వేయి డాలర్లు ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నాడు. అనంతరం, హత్య చేసి భారత్‌కు పరారై వచ్చాడు. నిఖిత హత్యపై సమాచారం అందుకున్న ఇంటర్ పోల్ పోలీసులు తమిళనాడులో అర్జున్ శర్మను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.ఇదిలా ఉంటే కుమార్తె మృతిపై నిఖిత తండ్రి ఆనంద్ కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నాడు. కుమార్తె మృతిపై తండ్రి ఆనంద్ మీడియాతో మాట్లాడుతూ.. నాలుగేళ్ల క్రితం నా కూతురు అమెరికా వెళ్ళింది. నా కూతురు నిఖితను అర్జున్ శర్మ అనే యువకుడు హత్య చేశాడు. అర్జున్ శర్మ గతంలో నా కూతురు రూమ్మేట్‌గా ఉన్నాడు. అందరినీ డబ్బులు అడిగి తీసుకునేవాడు.నా కూతురు దగ్గర నుండి కూడా డబ్బులు తీసుకున్నాడు అని అంటున్నారు. ఆ డబ్బులు విషయంలోనే అడగడానికి అర్జున్ దగ్గరికి నిఖిత వెళ్లినట్లు ఆమె స్నేహితులు చెప్తున్నారు. నిఖితను చంపేసిన తర్వాత ఏమీ ఎరగనట్టు.. ఆమె కనిపించడం లేదని పోలీసులకు సమాచారం ఇచ్చాడు. తర్వాత అమెరికా నుంచి పారిపోయి ఇండియాకి వచ్చాడు.నాలుగు సంవత్సరాల క్రితం అమెరికాకు నా కూతురు చదువుకోడానికి వెళ్ళింది. మేరిల్యాండ్‌లో డేటా అనలిస్ట్‌గా జాబ్ చేస్తుండేంది. చివరిగా డిసెంబర్ 31న ఫోన్ చేసి న్యూ ఇయర్ విషెస్ చెప్పింది... అదే చివరి మాట. నా కూతురికి జరిగినటువంటి అన్యాయం ఎవరికీ జరగకూడదు. అధికారులు నా కూతురు మృతదేహాన్ని ఇండియాకి తీసుకొచ్చే ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాను' అని విజ్ఞప్తి చేశారు.

## దేవుడిని కూడా వదలకపోవడం దారుణం

**శబరిమల బంగారం మాయం కేసులో సుప్రీం వ్యాఖ్య**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**శబరిమల బంగారం తాపడాల కేసులో సోమవారం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దేవుడినీ వదిలిపెట్టలేదంటూ ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డు మాజీ సభ్యుడు శంకర్‌దాస్ పిటిషన్‌ను కొట్టివేసింది. కనీసం దేవుడు, ఆలయం జోలికివెళ్లకుండా ఉండాల్సిందని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ కేసులో శంకర్‌దాస్ కూడా బాధ్యులేనని పేర్కొంది. ప్రముఖ శబరిమల ఆలయంలో బంగారం అదృశ్యం వ్యవహారంపై దర్యాప్తు జరుగుతోంది. 2019లో బంగారం పూత పూసిన రాగి రేకులను ఎలక్ట్రో ప్లేటింగ్ కోసం స్మార్ట్ క్రియేషన్స్ సంస్థకు అప్పగించారని కేరళ హైకోర్టుకు సిట్ వెల్లడించింది. ఆ ప్లేట్ల మొత్తం బరువు 42.100 కేజీలు కాగా ఎలక్ట్రోప్లేటింగ్ పక్రియ పూర్తయిన తర్వాత వాటిపై ఉండే బంగారంలో కొంత అదృశ్యమైంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు ఉన్నికృష్ణన్ పొట్టి దానిని ప్రైవేటుగా మళ్లించాడని ఆరోపించింది. ఎలక్ట్రోప్లేటింగ్ అనంతరం ఉన్నికృష్ణన్ తనకు 474.90 గ్రాముల బంగారం ఇచ్చాడని గోవర్ధన్ అనే మరో నిందితుడు తెలియజేసి ఆమేరకు సిట్‌కు ఇప్పటికే బంగారం అప్పగించాడు.ఈ కేసు విచారణలో భాగంగా గతంలో బోర్డు మాజీ సభ్యుడు శంకర్‌దాస్‌పై కేరళ హైకోర్టు తీవ్రవ్యాఖ్యలు చేసింది. నేరపూరిత కుట్ర ఆరోపణల నుంచి తప్పించుకోలేరని మండిపడింది.

# ప్రజావాణికి జిల్లా అధికారులు హాజరు కావాలి

### స్పష్టం చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నిజామాబాద్ బ్యూరో (జనంసాక్షి) :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ఈ కార్యక్రమానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తెరిగి జిల్లా అధికారులే స్వయంగా ప్రజావాణిలో పాల్గొనాలని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ లతో కలిసి కలెక్టర్ ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరించారు. 70 వినతులు అందగా, వాటి పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు అందించారు. ప్రజావాణి వినతుల స్వీకరణ పూర్తయిన అనంతరం అధికారులకు కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను వెంటవెంటనే పరిశీలించి, పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తక్షణమే పరిష్కరించాలని సూచించారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న తరహాలోనే జిల్లా ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం ప్రగతిని పర్యవేక్షించేందుకు ఆన్లైన్ విధానాన్ని అవలంభిస్తామని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అర్జీదారులు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరగకుండా సమస్యల సత్వర పరిష్కారానికి చొరవ చూపాలని హితవు పలికారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఆయా శాఖల జిల్లా అధికారులు ప్రజావాణికి గైర్హాజరు కాకూడదని, కార్యస్థానాల్లో అందుబాటులో ఉండాలని సూచించారు. తమ సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకంతో ప్రజలు తరలివచ్చి ప్రజావాణిలో వినతులు, ఫిర్యాదులు అందిస్తారని, జిల్లా అధికారులు అందుబాటులో ఉంటూ పరిష్కరించేందుకు అనువుగా ఉన్న వాటిని అప్పటికప్పుడే పరిష్కరించాలని ఆదేశించారు. ఆయా శాఖలకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా క్షేత్ర స్థాయిలో ఏమి జరుగుతోందనే విషయాలను తెలుసుకునేందుకు, శాఖా పరమైన అంశాలను గమనించేందుకు ప్రజావాణి కార్యక్రమం వేదికగా ఉపయోగపడుతుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని జిల్లా అధికారులు తప్పనిసరిగా ప్రజావాణిలో పాల్గొనాలని, ప్రజలు సమర్పించే అర్జీలను పరిష్కరించేందుకు అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, నిజామాబాద్ ఏసీపీ రాజావెంకట్ రెడ్డి తదితరులు ఫిర్యాదులు స్వీకరించగా, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. అనంతరం అధికారులు కలెక్టర్ ను ఆమె ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు అందించారు.



# కరడుగట్టిన నేరస్థులను అరెస్టు చేసిన ఆర్.సి పురం పోలీసులు

**శేరిలింగంపల్లి, జనవరి 05 (జనంసాక్షి) :** దశాబ్దాలుగా వందల కొలది దొంగతనం కేసులలో నిందితులుగా ఉంటూ కరడుగట్టిన నేరస్తులుగా ముద్రపడిన ఇద్దరు నిందితులను ఆర్.సి పురం పోలీసులు రెస్ట్ చేసిన సంఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. మియాపూర్ ఎసిపి శ్రీనివాస్ వెల్లడించిన వివరాల ప్రకారం... నగరంలోని పద్మావతి కాలేజీ సమీపంలోని సైదాబాద్ కాలనీలో నివాసముండే మహమ్మద్ ఆవేజ్ అహ్మద్(43), గోల్కొండ పరిధి ఝూన్సీ బజార్లో నివాసముండే మహమ్మద్ ఆయూబ్ అలియాస్ బడా ఆయూబ్(62). ఇరువురు వివిధ నేరాలలో అరెస్టై 2024 వ సంవత్సరంలో చెంచల్ గూడ జైల్లో పరిచయమయ్యారు. ఈ సందర్భంగా వారు ఒక ముఠాగా ఏర్పడి భవిష్యత్తులో దొంగతనాలను కలిసి చేసేందుకు పథక రచనచేసి జైలు నుండి బయటికి వచ్చిన తర్వాత దొంగతనాలకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో గత నెల 11వ తేదీన సోహెల్ అనే వ్యక్తి ఆర్ సి పురం పోలీసులకు నందన్ రతన్ ఫ్రైడ్ కాలనీలో నివాసముండే అతని బావమరిది మస్తాన్ నివాసం నుండి 21 తులాల బంగారు ఆభరణాలు, మూడు కిలోల వెండి ఆభరణాలు, కొంత నగదును గుర్తు



తెలియని దుండగులు దొంగిలించినట్లు ఫిర్యాదు చేశారు. దీంతో కేసును సవాలుగా తీసుకున్న పోలీసులు ఈ తరహా నేరాలకు పాల్పడిన వ్యక్తుల సమాచారాన్ని సేకరించి సాంకేతిక పరిజ్ఞానం సహకారంతో దర్యాప్తును కొనసాగించి విశ్వసనీయ సమాచారం మేరకు మహమ్మద్ ఆవేజ్ అహ్మద్, మహమ్మద్ ఆయూబ్ లను అదుపులోకి తీసుకొని విచారించగా తీగలాగితే డొంకంతా కదిలినట్లు వారి నేరచరిత్ర చిట్టాను విప్పడం జరిగింది. దీంతో వారి వద్ద నుండి 6 తులాల బంగారు ఆభరణాలు, కిలో వెండిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. అధికారులు వెల్లడించిన నేర చరిత్ర మేరకు మహమ్మద్ ఆవేజ్ అహ్మద్ 2006 నుండి నేరచరిత్రను కలిగి ఉన్నాడని, వివిధ పోలీస్ స్టేషన్లో పరిధిలో కనీసం ఇతడి పై వందకు పైగా నేరాలు నమోదయి ఉన్నాయని తేలినట్లు తెలిసింది. అలాగే మహమ్మద్ ఆయుబ్ 2007 నుండి దొంగతనాలను తన ప్రవృత్తిగా మార్చుకొని ఇప్పటివరకు 200 కేసులకు పైగా ఇతను పాల్గొన్నట్లు తెలిపారు. ఈ మేరకు ఇరువురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డిసిపి వివరించారు. ప్రజలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులు ఆయా ప్రాంతాలలో కనిపిస్తే తక్షణమే వారి వివరాలను సేకరించాలని, వారు చెప్పని పక్షంలో సంబంధిత పోలీస్ స్టేషన్లకు సమాచారం అందించి నిందితుల వివరాలను తెలియజేయాలని డిసిపి సూచించారు. నిందితులను అదుపులోకి తీసుకున్న వారిలో ఆర్సిపురం ఇన్స్పెక్టర్ జగన్నాథ్, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ శ్రీఖర్ బాబు, ఎస్సైలు రామకృష్ణ, యాదగిరి, ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. వారిని డిసిపి ప్రత్యేకంగా అభినందించారు.



# ఎప్పటికైనా కార్యకర్తనే పార్టీకి సుప్రీం..!

- తప్పు చేస్తే నిలదీసేది నికార్సైన కార్యకర్తనే
- కమాన్‌పూర్‌లో నాయకత్వం మరింత పటిష్టంగా పనిచేయాలి
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్




**మంథని, (జనంసాక్షి) :** ఎప్పటికైనా కార్యకర్తనే పార్టీకి సుప్రీం అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఒకప్పుడు కార్యకర్త లంటే నాయకులు భయపడేవారని, కానీ ఈనాడు కార్యకర్తలే భయపడే స్థాయికి వచ్చిందని, గెలిచే వరకు మాత్రమే ఆదరించి ఆ తర్వాత మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. వంద మందిలో పదిమంది తప్పు చేసే వారు ఉంటారని, అలాంటి వారిని మిగిలిన తొంబై మంది కంట్రోల్ చేయాలే కానీ అలా జరుగడం లేదన్నారు. కానీ నిక్కాస్పైన కార్యకర్త మాత్రం మా నాయకుడు నిలబడాలే మా పార్టీ నిలబడాలని ప్రశ్నిస్తాడని ఆయన అన్నారు. కమాన్‌పూర్ మండలం ఒకప్పుడు బీఆర్ఎస్‌కు కంచుకోటగా ఉండేదని, కానీ ఇప్పుడు అలాంటి పరిస్థితులు కనిపించకపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, మంథని ఎమ్మెల్యే రెండేళ్ల కాలం లో మండలానికి ఏం అభివృద్ధి చేశారని ఆలోచన చేయాల న్నారు. తాను పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అనేక అభివృద్ధి పనులు చేశామని, ఆదివరహస్వామి దేవాలయాన్ని ఎండోమెంట్‌లో చేర్చడం మొదలు చుట్టూ రహదారి నిర్మాణం చేశామని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇక్కడి నాయకత్వం మరింత పటిష్టంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో సమన్వయంతో కలిసి కట్టుగా మండల పార్టీ అధ్యక్షుడిగా పని చేసిన తాటికొండ శంకర్‌నే మళ్లీ మండల పార్టీ అధ్యక్షుడిగా కొనసాగిస్తామని తెలిపారు. ఇప్పటికైనా నాయకులు, కార్యకర్తలు ఎన్నికల్లో పైసలే పని చేస్తాయనే ఆలోచన చేయకుండా ప్రజల వెంట ఉండాలని, వారిలో మార్పు తీసుకురావాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# గణేష్‌కు నాణ్యమైన వైద్యం అందించాలి

### బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం,జనవరి5(జనంసాక్షి):** రాచులూరు గ్రామానికి చెందిన గణేష్(15) మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ పరిధిలోని ప్రశాంత్ నగర్ ఫేజ్ 1 లో తన మేనత్త ఇంటికి వచ్చి గాలిపటం ఎగరవేస్తుండగా గాలిపటం విద్యుత్ వైర్లకు చిక్కుకుం ది.గాలి పటాన్ని తీసే సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాట్ సర్క్యూట్ కావడంతో గణేష్ శరీరం పై తీవ్ర గాయాలైయ్యాయి. సోమవారం మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. గణేష్‌ను ప్రథమ చికిత్స కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ తో సబితా ఇంద్రారెడ్డి మాట్లాడారు.గణేష్ కు నాణ్యమైన వైద్యం అందించాలన్నారు.గణేష్ త్వరగా కోలుకో వాలన్నారు.ఈ పరామర్శించిన వారిలో మాజీ కార్పొరేటర్ విజయ్,దిండు భూపేష్ గౌడ్,కామేష్ రెడ్డి,రమేష్,బొక్క రాజేందర్ రెడ్డి, అవినాష్ తదితరులు ఉన్నారు.

# జనవరి 3 నుండి బ్రేక్ ఫాస్ట్ వితరణ

### లయన్స్ ఇంటర్నేషనల్ పిలుపు మేరకు



**కరీంనగర్, జనవరి 05 (జనంసాక్షి) :** లయన్స్ ఇంటర్నేషనల్ పిలుపు మేరకు జనవరి 3వ తేదీ నుండి 11వ తేదీ వరకు నిర్వహించనున్న హంగర్ రిలీఫ్ సర్వీస్ వీక్ సందర్భంగా మీ క్లబ్ మీ ప్రాతంలో, ఆకలి నివారణ సేవా కార్యక్రమాలు నిర్వహించవలసిందిగా కోరుతున్నామని జిల్లా కోర్డినేటర్ , గోల్డ్ మెడలిస్ట్ లయన్ ఇనుగుర్తి రమేష్ కొరినారు. ఇట్టి కార్యక్రమాలలో గవర్నమెంట్ అఫీషియల్, పొలిటికల్, బిజినెస్ లను అథితిలుగా ఆహ్వానించి మన లయనిజం ఇమేజ్ పెంచాలన్నారు. మన జిల్లా క్యాబినేట్ ఆఫీసర్స్ రిజియన్, జోన్ చైర్మన్లను కార్యక్రమంలో సమన్వయం చేయాలన్నారు. మీ పరిధిలోని క్లబ్ సభ్యులను సమన్వయం చేసుకుని, గరిష్ట స్థాయిలో పాల్గొనేలా ప్రోత్సహించాలని, నిర్వహించిన ప్రతి కార్యక్రమానికి సంబంధించిన వివరాలను డిస్ట్రిక్ట్ సెక్రటేరియట్‌కు అప్‌డేట్ చేయవలసిందిగా, అలాగే ఆ వివరాలను నాకు షేర్ చేయవలసిందిగా కోరుతున్నామన్నారు. ఈ సేవా వారం విజయవంతంగా నిర్వహించడంలో మీ సహకారం, నాయకత్వం ఎంతో కీలకమని లయన్ ఇనుగుర్తి రమేష్ , ప్రోగ్రాం – కన్వీనర్ లయన్ హనుమండ్ల రాజిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్.రాజిరెడ్డి, వి.జగదీశ్వర చారి, తిరుపతి రెడ్డి, చంద్ర శేఖర్, ఎన్. వేణుగోపాల్, కె. సత్యం, ఎం. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక లోడింగ్‌లో నిబంధనలు పాటించాలి

- తేడాలు వస్తే సహించేది లేదు .. అక్రమాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తాం
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం
- చల్లూరు లో ఇసుక క్వారీ తనిఖీ ... పచ్చనూరు, మామిడాలపల్లి లో ఇసుక చెక్ పోస్ట్ ల పరిశీలన



**కరీంనగర్ జిల్లా బ్యూరో, జనవరి 05(జనంసాక్షి):** టీజీ ఎండిసి సిబ్బంది ఇసుక క్వారీ వద్ద ఇసుక లోడింగ్ చేసే సమయంలో ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మాత్రం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం హెచ్చరించారు. ఇసుక రవాణా సందర్భంగా అక్రమాలకు తావు లేకుండా ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలని ఆదేశించారు. అక్రమాలకు పాల్పడితే మాత్రం ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. సోమవారం రాత్రి వీణవంక మండలం చల్లూరు లోని టీజీఎండిసి ఇసుక క్వారీ వేయింగ్ బ్రిడ్జి పనితీరును జిల్లా కలెక్టర్ , పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇసుక లారీ లోడింగ్ వేయిట్ ను స్వయంగా పరిశీలించారు. క్వారీ సిబ్బంది నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వే బిల్లులు డీడీలు, రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, సిపి సిబ్బందికి సూచనలు చేశారు. ప్రతి లారీ ఇసుక లోడింగ్ కు వచ్చే సమయంలో లారీలను వేయిట్ చేయాలని లోడింగ్ అయిన తర్వాత మళ్లీ ఒకసారి వేయిట్ చేయాలని సూచించారు. ఇసుక రవాణా చేసే ప్రతి లారీ ఎంట్రీ ఎగ్జిట్ వివరాలను సాండ్ ఆడిట్ యాప్ లో కచ్చితంగా నమోదు చేయాలన్నారు. రికార్డుల్లో ఎలాంటి తేడాలు ఉన్నా ఉపేక్షించేది లేదన్నారు. ఇసుకను తరలించే సమయంలో లారీ డ్రైవర్లు తప్పనిసరిగా ఇసుకపై టార్పాలిన్ కవర్లు కప్పి తీసుకెళ్లాలని సూచించారు. దీని వల్ల ఇసుక రోడ్డుపై పడకుండా ఉంటుందని వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తవన్నారు. కస్టమర్లు డిడి చెల్లించిన ప్రకారం ఇసుక లోడింగ్ చేయాలని ఎక్కడైనా తేడాలు వస్తే కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఈ విషయంలో క్వారీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా ఇసుక లారీల డ్రైవర్లు అన్ని జాగ్రత్తలు పాటించాలనీ సూచించారు. లోడింగ్ వెయిటింగ్ చేసే సమయంలో సిసి కెమెరాలో రికార్డు అయ్యేలా పర్యవేక్షించాలని ఆ మేరకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. లోడింగ్ లారీల వివరాల నమోదు చేసే గదిలో సీసీ కెమెరాలు అవసరమైన కంప్యూటర్లు అన్ని సక్రమంగా ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. ప్రతిదీ రికార్డు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎక్కడా ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని సూచించారు. లోడింగ్ విషయంలో ఎక్కడ నిబంధనలు అతిక్రమించవద్దని కలెక్టర్ సిపి సిబ్బందికి స్పష్టం చేశారు. అంతకుముందు వీణవంక మండలం మామిడాల పల్లి, మానకొండూరు మండలం పచ్చునూరు గ్రామాల్లో ఇసుక చెక్ పోస్టులను కలెక్టర్ సిపి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ రికార్డులను తనిఖీ చేశారు. ప్రతి ఇసుక లారీ కి సంబంధించిన వే బిల్లులు డీడీలు జాగ్రత్తగా పరిశీలించాలని ఆదేశించారు. తద్వారా అక్రమ రవాణా చేసే వాహనాలను నియంత్రించాలని పేర్కొన్నారు. అక్రమ ఇసుక రవాణా అక్రమ ఇసుక నిల్వలను అరికట్టేందుకు జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని ఈ మేరకు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్, సిపి సూచించారు. ట్రైనీ ఐపీఎస్ సోహం సునీల్, హుజురాబాద్ ఏసిపి మాధవి, వీణవంక, మానకొండూరు తహసీల్దార్లు అనుపమ, విజయ్, టీజీఎండిసి ప్రాజెక్ట్ ఆఫీసర్ వినయ్ కుమార్, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ సంస్కృతిని చాటిన పారమిత ముగ్గుల పోటీ

### రామకృష్ణాపూర్‌లో ఘనంగా నిర్వహణ




**కరీంనగర్, జనవరి 05 (జనంసాక్షి) :** స్థానిక అల్గునూర్ లోని పారమిత వరల్డ్ స్కూల్ ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మహిళల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమం గ్రామ ప్రజల సమక్షంలో ఘనంగా జరిగింది. గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని, తమ కళా ప్రతిభను, సంప్రదాయ విలువలను ముగ్గుల రూపంలో ఆవిష్కరించారు. రంగు రంగుల ముగ్గులతో రామకృష్ణాపూర్ గ్రామం కళకళలాడింది. ఈ సందర్భంగా పారమిత వరల్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎం. శ్రీకర్ మాట్లాడుతూ... విద్య అంటే కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, మన సంస్కృతి, సంప్రదాయాలు, గ్రామ జీవన విధానంతో మమేకమవ్వాలని అందుకే పారమిత విద్యాసంస్థలు గ్రామంతో కలిసి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలందరికీ నిర్వాహకులు అభినందనలు తెలిపారు. న్యాయనిర్ణేతలు ప్రతిభ ఆధారంగా విజేతలను ఎంపిక చేసి, మొదటి నుండి ఐదవ బహుమతుల వరకు గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ ముగ్గుల పోటీ కార్యక్రమం గ్రామంలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పి, సంస్కృతి, సంప్రదాయాల విలువను మరోసారి గుర్తుచేసింది. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల చైర్మెన్ డా. ఈ ప్రసాద రావు గెలుపొందిన మహిళలల్ని అభినందించారు. గ్రామ సంస్కృతిని కాపాడడంలో మహిళల పాత్ర ఎంతో గొప్పదని, ఇంటికి దీపం ఇల్లాలు అన్న సామెతకు అద్దం పట్టేలా ఈ కార్యక్రమం నిలిచిందన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ శ్వేత రెడ్డి, ఉపసర్పంచ్ మల్లేష్ , వార్డు మెంబర్లు , మహిళా సంఘ సి.ఏ లు రాదా, కవిత, గ్రామ పెద్దలు, పారమిత స్కూల్ డైరెక్టర్స్ ప్రసూన, వి. యు.ఎం ప్రసాద్, ప్రిన్సిపాల్ ఎం.శ్రీకర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహనతోనే ప్రమాదాలకు అడ్డుకట్ట

### పెద్దపల్లి జిల్లా ఎ.ఎం.వి.ఐ మధు



**సుల్తానాబాద్, జనవరి 05(జనంసాక్షి) :** రోడ్డు భద్రతపై అవగాహనతోనే ప్రమాదాలకు అడ్డుకట్ట వేయొచ్చని పెద్దపల్లి జిల్లా ఎ.ఎం.వి.ఐ మధు అన్నారు.జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా ఎ.ఎం.వి.ఐ మధు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు, పాఠశాల డ్రైవర్లు, ఉపాధ్యాయులకు రోడ్డు భద్రతకు సంబంధించిన కీలక అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు అయిన అధిక వేగం, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడంపై వివరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిన అవసరం, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ వినియోగం ఎంత ముఖ్యమో విద్యార్థులకు స్పష్టంగా వివరించారు. అలాగే ట్రాఫిక్ సంకేతాలు, జీబ్రా క్రాసింగ్ వినియోగం, పాదచారుల భద్రతపై అవగాహన కల్పించారు.విద్యార్థులు చిన్న వయసు నుంచే రోడ్డు భద్రత నియమాలను అలవాటు చేసుకుంటే భవిష్యత్తులో ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతకు సంబంధించిన బాధ్యతను తీసుకోవాలని ఆయన సూచించారు. డ్రైవర్లు మరింత అప్రమత్తంగా వాహనాలు నడపాలని, ఉపాధ్యాయులు విద్యార్థుల్లో భద్రతా నియమాలపై చైతన్యం తీసుకురావాలని కోరారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్డు భద్రతపై విలువైన సమాచారాన్ని పొందారు. పాఠశాల చైర్మన్ సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ ఈ అవగాహన కార్యక్రమం అందరిలోనూ రోడ్డు భద్రతపై బాధ్యతా యుతమైన దృక్పథాన్ని పెంపొందించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, డ్రైవర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణి సిఎస్ఆర్ నిధులు కేటాయించాలి

### కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన పెంచికల్ పేట సర్పంచ్ పల్లె నారాయణ



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, పెంచికల్‌పేట్ గ్రామానికి సంబంధించిన పలు మౌలిక సమస్యలు, సింగరేణి సంస్థ సిఎస్ఆర్ నిధుల వినియోగంపై గ్రామ సర్పంచ్ పల్లె నారాయణ సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో త్రాగునీటి సమస్య, అంతర్గత రహదారులు, డ్రైనేజీ, విద్యుత్, పాఠశాల వసతులు, ఆరోగ్య సేవలు వంటి మౌలిక అవసరాలపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే, సింగరేణి సంస్థ ద్వారా సిఎస్ఆర్ నిధులు పెంచికల్‌పేట్ గ్రామ అభివృద్ధికి కేటాయించేలా తగిన చర్యలు తీసుకోవాలని పల్లె నారాయణ కోరారు. గ్రామాభివృద్ధిపై సానుకూల స్పందన చూపిన జిల్లా కలెక్టర్ సమస్యలు పరిశీలించి, సం బంధిత అధికారులతో సమన్వయం చేసి పరిష్కారం దిశగా చర్యలు తీసు కుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెంచికల్ పేట్ గ్రామ మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, నాయకులు భూతపల్లి సాయి క్రిష్ణ పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సరి చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు వినతి



**కరీంనగర్, జనవరి 05 (జనంసాక్షి) :** ఓటరు జాబితా సరిచేయాలని నూతనంగా ఏర్పడ్డ 66 డివిజన్ల లో ఒక డివిజన్ నుండి మరొక డివిజన్ కు మారిన ఓటర్లను సరి చేయాలని కరీంనగర్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ... కొన్ని డివిజన్ల లోని దొంగ ఓట్లను తీసివేయాలని, 18 సంవత్సరాల నూతన ఓటర్లకు అవకాశం ఇవ్వాలని ఒక డివిజన్ నుంచి ఇంకో డివిజన్ల లో ఉన్నటువంటి ఓట్లను ఒకే డివిజన్ పరిధిలోకి తీసుకురావాలని పోలింగ్ బూత్ స్టేషన్లను డివిజన్ పరిధిలో ఉండేటట్టు 66 డివిజన్లను సరిచేయాలని కోరుతూ సోమవారం రోజు కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, డీసీసీ ఉపాధ్యక్షులు మడుపు మోహన్, కాంగ్రెస్ నాయకులు వీర దేవేందర్, మొహమ్మద్ అమీర్, శేఖర్, ఇమ్రాన్ ఆసిఫ్, పలువురు మాజీ కార్పొరేటర్లతో కలిసి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు.

# జాతీయ కరాటే పోటీల్లో

### మంథని విద్యార్థుల ప్రతిభ



**మంథని (జనంసాక్షి) :** జపాన్ షిటోరియు ఆదివారం హనుమకొండ జిల్లా పరకాలలో మయూరి గార్డెన్ లో నిర్వహించిన జాతీయ కరాటే పోటీల్లో కరాటే శిక్షకులు కావేటి సమ్మయ్య ఆధ్వర్యంలో జపాన్ షిటోరియు సికో కాయ్ కరాటే ఇంటర్నేషనల్ సంస్థకు చెందిన మంథని, దర్యాపూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సబ్ జూనియర్స్, క్యాడేట్స్ కథ, కుమితే విభాగాలలో అత్యంత ప్రతిప కనపరిచి బంగారు పథకాలు తొమ్మిది , వెండి పథకాలు 21 పథకాలు సాధించారు. బంగారు పథకాలు సాధించిన వారు జోగుల అభిరామ్ మాచర్ల శివ వాసంశెట్టి ఉదయ్ కుమార్ ఎలివేణి నిషిత్ జడగాల మనస్వి శాన్వి అరణ్య సహస్ర అక్షిత వెండి పతకాలు సాధించిన వారు కేసరి సహస్ర అంజలి వైష్ణవి బి సహస్ర పథకాలు సాధించిన వారిని శిటోరియు షికో కాయి కరాటే, కియో ఇండియా అధ్యక్షులు పి భరత్ శర్మ తెలంగాణ ప్రతినిధి పాలకుర్తి పాపయ్య కార్యనిర్వాహణ అధ్యక్షులు గుంటుపల్లి సమ్మయ్య చీఫ్ ఆర్గనైజర్ మాడ సంపత్ తెలంగాణ స్పోర్ట్స్ కరాటే అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రధాన కార్యదర్శి మల్యాల రామస్వామి కోశాధికారి మల్లికార్జున గౌడ్ దర్యా పూర్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కేసరి సంతోష్ శిక్షకులు జడగల శివాని ఇన్స్ట్రక్టర్స్ రామ్ శెట్టి జయకృష్ణ నాగెల్లి రాకేష్ కావేటి గణేష్లు అభినందించారు.

# భూత్పూర్ మున్సిపల్ పీఠంపై 'ఐదు ఇండ్ల' గురి

**రానున్న రోజుల్లో జరగను న్న భూత్పూర్ మున్సిపాలిటీ ఎన్నికలు ఉత్కంఠగా మారాయి. గత ఎన్నికల్లో స్వల్ప తేడాతో చైర్మన్ పీఠాన్ని కోల్పోయిన బీజేపీ ఈసారి ప్రతీకారం తీర్చుకోవాలని పట్టుదలతో ఉంది. భూత్పూర్ మున్సిపల్ ఎన్నికల నగారా మోగకముందే రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఈసారి మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని ఎలాగైనా దక్కిం చుకోవాలని బీజేపీ వ్యూహరచన చేస్తోంది**

- మున్సిపాలిటిలో అమిస్తాపూర్ ఓటర్లే కీలకం
- గత ఎన్నికల అనుభవంతో ఈసారి ప్రక్క ప్యూహంతో ముందుకు
- మున్సిపాలిటీలో ఐదు ఇండ్ల శ్రీనివాస్ అధ్యక్షతన బీజేపీ కీలక సమావేశాలు




**మహబూబ్ నగర్ బ్యూరో (జనంసాక్షి):** ఈ క్రమంలో బీజేపీ బలమైన అభ్యర్థిగా ఐదు ఇండ్ల శ్రీనివాస్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఇప్పటికే మున్సిపాలిటీ ఆయన చేసిన సామాజిక కార్యక్రమాలు అన్ని కూడా ఈసారి బీజేపి పార్టీకి కలిసి వచ్చే అవకాశంగా కనిపిస్తుంది.

**గత ఎన్నికల అనుభవం.. ఈసారి పక్కా వ్యూహాలు**

గత మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ చైర్మన్ పీఠానికి చేరువగా వచ్చి, చివరి నిమిషంలో చేజార్చుకుంది. ఈ అనుభవం నుంచి పాఠాలు నేర్చుకున్న బీజేపి పార్టీ, ఈసారి మరింత పక్కా వ్యూహాలతో బరిలోకి దిగుతోంది. భూత్పూర్ మున్సిపాలిటికి సంభంధించి 10 వార్డులు ఉన్న అందులో బీజేపీ గెలుపు అవకాశాలు ఉన్న వార్డుల ను గుర్తించి, బలమైన అభ్యర్థులను రంగంలోకి దించుతోంది. స్థానికంగా ప్రజల్లో మంచి పేరున్న, క్రియాశీలక నాయకులకు టికెట్లు కేటాయించేందుకు కసరత్తు జరుగుతోంది. గతంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడుతూ కేంద్ర ప్రభుత్వం భూత్పూర్ ప్రాంత అభి వృద్ధికి కేంద్రం అందించిన నిధుల వివరాలను ప్రజల్లోకి తీసువేళ్లే విధం గా బీజేపి పార్టీ ప్రక్క ప్రణాళికలు రచిస్తు ముందుకు వెళ్తుంది.

**ఐదు ఇండ్ల శ్రీనివాస్ నాయకత్వంలో బలపడుతున్న బీజేపీ**

భూత్పూర్ మున్సిపాలిటిలో ఐదుఇండ్ల శ్రీనివాస్‌కు బలమైన పట్టు ఉంది. ఆయన సుదీర్ఘకాలంగా ప్రజలతో మమేకమై అనేక కార్యక్రమాలు నిర్వహించారు. స్థానికంగా బలమైన ప్రజాధరణ, పార్టీ శ్రేణులతో సత్సంబంధాలు కలిగి ఉండటం బీజేపీకి కలిసొచ్చే అంశం తెలుస్తుంది. భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలో అమిస్తా పూర్ ఓటర్లు అత్యంత కీలకం. ఇక్కడి ఓట్లు ఎటు మొగ్గితే మున్సి పల్ చైర్మన్ పీఠం అటు వెళ్లే అవకాశం ఉంటుంది. శ్రీనివాస్ సొం త ప్రాంతం కావడం స్థానికంగా పార్టీ పట్ల పెరుగుతున్న సాను కూలత వంటి అంశాలతో భూత్పూర్ మున్సిపాలిటీలో బీజేపీ అనేక స్థానాల్లో విజయం సాధించి, చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకునే దిశగా అడుగులు వేస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- పదేళ్ల క్రితం సమస్య పది నిమిషాల్లో పరిష్కారం




**వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 5 (జనంసాక్షి):** ప్రజావాణిలో చేసుకు న్న దరఖాస్తులను జిల్లా అధికారులు త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహి ంచిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, జెడ్పి సీఈవో రామ్ రెడ్డి, డిఆర్ఓ విజయలక్ష్మి, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, డీఎంహెచ్వో సాంబశి వరావు, డిడబ్ల్యు ఓ రాజమణి, వరంగల్ ఆర్డిఓ ఏవో ఫణికుమార్ లు హాజరై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను వినతి పత్రాల రూపంలో కలెక్టర్‌కు అందజేశారు. ఈరోజు స్వీకరించిన మొత్తం దరఖాస్తులు 151 కాగా అందులో రెవెన్యూ శాఖకు సంబం ధించి 59 దరఖాస్తులు జి డబ్ల్యూ ఎంసికి 20, డిఆర్డిఓ, డిపిఓలకు 11 చొప్పున దరఖాస్తు రాగా వివిధ శాఖలకు సంబంధించిన దరఖాస్తులు 50 వచ్చాయని, వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖకు ఎండార్స్ చేస్తూ ఎందుకు పరిష్కారం అవలేదు అనే అంశం పై సంబంధిత శాఖ అధికారులతో నేరుగా దరఖాస్తు దారిని సమక్షంలో మాట్లాడించి సమస్యను త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను ఓర్పుగా విన్న జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులకు తక్షణమే పరిష్కరించదగిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించి పరిష్కరించలేని దరఖాస్తులను ఎందుకు పరిష్కరిం చబడవు అనే అంశాన్ని దరఖాస్తుదారునికి తెలియచేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ముఖ్యంగా భూ సమస్యలు, పింఛన్లు, గృహాలు, ఉపాధి, సంక్షేమ పథకాలపై వచ్చిన వినతులను పరిశీలించి అర్హతమేరకు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గత పది సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉండి పరిష్కారం కాని సమస్యను, నేటి ప్రజావాణిలో కేవలం పది నిమిషాల వ్యవధిలో పరిష్కరించినందుకు దరకాస్తు దారుడు ఏనుగు సుదర్శన్ రెడ్డి,జిల్లా కలెక్టర్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.సమస్యపై తక్షణ స్పందనతో పాటు, బాధితుడి పరిస్థితిని అర్థం చేసుకొని, మానవీయ దృక్పథంతో నిర్ణయం తీసుకు న్న కలెక్టర్ కార్యదక్షత, ప్రజల పట్ల ఉన్న బాధ్యతాభావం ప్రశం సనీయం. ప్రజావాణి వంటి ప్రజాసంబంధ కార్యక్రమానికి నిజమైన అర్థాన్ని కల్పిస్తూ, ప్రజల నమ్మకాన్ని బలపరిచి చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమస్య ఏదైనా ప్రశాంతంగా పరిష్కారం అవుతుందని దరఖాసుదారులకు భరోసా ఇచ్చారు.ప్రజా వాణి కార్యక్రమంలో ప్రజల సమస్యలకు పరిష్కారం ఒక ముఖ్య వేదికగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఖబ్రస్తాన్‌లో మౌలిక సదుపాయాలు కల్పించరూ

**డిప్యూటీ మేయర్‌కు ఉస్మానియా యూనివర్సిటీ ముస్లిం ఖబ్రస్తాన్ కమిటీ వినతి**



**హైదరాబాద్, జనవరి 05 (జనంసాక్షి):** ఉస్మానియా యూనివర్సిటీ పరిధి లోని పీఅండ్ టీ కాలనీలో ఉన్న ముస్లిం ఖబ్రస్తాన్‌కు సంబంధించిన సమస్యలపై డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డిని ఉస్మానియా యూనివర్సిటీ ముస్లిం ఖబ్రస్తాన్ కమిటీ సభ్యులు ఆమె నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. జనవరి 16న జరగనున్న పవిత్ర షబే మెరాజ్ సందర్భంగా ఖబ్రస్తాన్‌లో మౌలిక సదుపాయాలను తక్షణమే మెరుగుపరచాలని కమిటీ కోరింది. ఈ సందర్భంగా ఖబ్రస్తాన్‌లో లైటింగ్ ఏర్పాటు, అడవి పెరిగిన మొక్కలు తొలగింపు, చెట్ల కొమ్మల కత్తిరింపు, పారిశుద్ధ్య పనులు, రంగుల పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అలాగే 40 స్ట్రీట్ లైట్లు, మూడు సెంటర్ పోల్‌లపై హాలోజన్ లైట్లు ఏర్పాటు చేయడం, సిమెంట్ కుర్చీల ఏర్పాటు, శౌచాలయాల పునరుద్ధరణతో పాటు నిర్వహణ, ఓవర్‌హెడ్ మూడు సింటెక్స్ ట్యాంకుల ఏర్పాటు అవసరమని తెలిపారు. షబే మెరాజ్‌కు ముందు ఈ పనులన్నీ పూర్తి చేస్తే భక్తులకు సౌకర్యంగా ఉంటుందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి ఈ వినతిపై సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత అధికారులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# శేరిలింగంపల్లి అభివృద్ధికి అధికారులు జవాబుదారీతనంతో పని చేయాలి

బల్దియా అడిషనల్ కమిషనర్ సృజన




**శేరిలింగంపల్లి, జనవరి 05 (జనంసాక్షి) :** హైదరాబాద్ నగరంలో విశిష్టత కలిగిన ప్రాంతాలలో శేరిలింగంపల్లి ప్రాంతం ఒకటని, ఈ ప్రాంత అభివృద్ధి కోసం ప్రతి బల్దియ అధికారి ఎంతో చిత్తశుద్ధితో పనిచేయాలని, జవాబుదారీతనంతో కూడిన పాలనను కొనసాగించాలని జిహెచ్ఎంసి అడిషనల్ కమిషనర్ సృజన పేర్కొన్నారు. ఈ మేరకు శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమీక్షా సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖదేతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలో విశిష్ట ప్రాంతాలలో శేరిలింగంపల్లి ముందు వరసలో ఉంటుందని, ఇలాంటి ప్రాంతాన్ని మున్ముందు మరింతగా అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శేరిలింగం పల్లి జోన్ పరిధిలోని వివిధ సర్కిల్లో ఉప కమిషనర్లు, జోనల్ అధికారులు, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి శేర్లింగంపల్లి ప్రాంత ప్రజలకు మెరుగైన పరిపాలనను అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి అధికారి చురుకైన పాత్ర, సమిష్టి కృషితోనే శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఆయా రంగాలలో అభివృద్ధిపరిచేందుకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన అభివృద్ధి పనులపై ఈ సందర్భంగా ఆమె అధికారుల నుండి వివరాలు రాబట్టారు. పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తి చేయడానికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, ఉన్నతాధికారులుగా తమ వద్ద నుండి వారికి సంపూర్ణ సహకారం అందుతుందని భరోసా ను ఇచ్చారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుం డా అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖదేకు అడిషనల్ కమిషనర్ సృజన సూచించారు.

## కుటుంబ కలహాలతో భార్యాభర్తల ఆత్మహత్య



**అమీన్పూర్ జనవరి 5, (జనంసాక్షి) :** కుటుంబ కలహాలతో భార్య భర్తలు వేరువేరుగా ఆత్మహత్య చేసుకున్న సంఘటన అమీన్పూర్ పోలీ స్ స్టేషన్ పరిధిలోని ఐలాపూర్ తాండలో చోటుచేసుకుంది. అమీ న్పూర్ ఇన్స్పెక్టర్ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం లాల్ శేఖర్ (32) భార్య అనూష (26) తో కలిసి ఐలాపూర్ తండాలో నివాసం ఉం టు న్నాడు. దోబీ పని చేసుకుంటూ జీవన ం కొనసాగిస్తున్నారు. భార్యా భర్తల మధ్య తరచూ గొడవలు జరిగేవి. ఆదివారం గొడవ జరగడంతో అనూష అక్కడే ఉండే తల్లి గారి ఇంటికి వెళ్లిపోయింది. అక్కడ తల్లి గారి ఇంట్లో సోమవారం ఎవరు లేని సమయంలో ఫ్యానుకు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న లాల్ శేఖర్ అక్కడికి వెళ్లి తలుపులు పగలగొట్టి చూడగా భార్య అనూష ఉరివేసుకొని చనిపోయి ఉంది. దాంతో భయాందోళనకు గురైన లాల్ శేఖర్ తన ఇంటికి వెళ్లి ఇంట్లోని ఫ్యాన్ కు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. బంధువుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఏటిఎంలో చోరీకి యత్నిస్తున్న నిందితుడి అరెస్ట్



**శేరిలింగంపల్లి, జనవరి 05 (జనంసాక్షి) :** రాత్రివేళ ఏటిఎం సెంటర్ వద్ద చోరీకి యత్నిస్తున్న ఓ నిందితుడిని మియాపూర్ పోలీసులు అదుపులోకి తీసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మియాపూర్ ఏసిపి సిహెచ్ వై శ్రీనివాస్ వెల్లడించిన వివరాల ప్రకారం... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపురం జిల్లా అక్కంపల్లి మండలం జార్జ్ పేట గ్రామానికి చెందిన కాటమయ్య(24) ఈనెల 4వ తేదీన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధి ఆఫీస్ పెట్ ప్రాంతం మార్కండేయ నగర్ లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటిఎం వద్ద రాత్రి సమయంలో అనుమానాస్పదంగా తచ్చాడుతూ దొంగతనానికి యత్నిస్తున్న విషయాన్ని గమనించిన స్థానికులు డయల్ 100 కు కాల్ చేసి సమాచారం అందించారు. దీంతో హుటాహుటిన సంఘటన స్థలానికి తరలివచ్చిన మొబైల్ వ్యాన్ పోలీసులు సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా ఏటిఎం సెంటర్ లో దొంగతనానికి యత్నించినట్లు తేలిందన్నారు. దీంతో కాటమయ్యను అదుపులోకి తీసుకొని అరెస్టు చేయడం జరిగిందని, కేసును దర్యాప్తు చేస్తున్నామని ఏసిపి మీడియాకు తెలియజేశారు.

## గొల్ల చెరువుని అభివృద్ది చేసి మినీ ట్యాంక్ బండ్ గా మార్చాలి

**ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**



**తాండూరు, జనవరి 5 (జనంసాక్షి):** పట్టణంలో సుమారు లక్ష మంది వరకు ప్రజలు ఉన్నారని గొల్ల చెరువుని అభివృద్ధి చేసి మినీ ట్యాంక్ బండ్ గా మార్చాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రస్తావించారు. సోమవారం నిర్వహించిన అసెంబ్లీలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ అధ్యక్షా కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో శివ సాగర్ ప్రాజెక్టు నేటికి పూర్తి కాలేదని శివసాగర్ ప్రాజెక్టుని పూర్తి చేయాలని సభ దృష్టికి తీసుకొచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో ఐరన్ పోల్స్ ఎక్కువ ఉండడంతో వర్షాకాలంలో షాక్ సర్క్యూట్ ఏర్పడి ప్రాణాలు పోయే పరిస్థితి ఉంది. వాటిని మార్చి నూతన స్తంభాలు ఏర్పాటు చేయాలని అసెంబ్లీలో కోరారు .నియోజకవర్గంలో చిన్నపాటి పారిశ్రామిక పాలిష్ యూనిట్లకు వెసులు బాటు కల్పించాలని వివరించారు.

# అబద్దాల పాలన వద్దు

**రాబోయే తరం బీజేపీ దే**

**ఎమ్మెల్సీ అంజిరెడ్డి**




**జహీరాబాద్ , జనవరి 05 (జనంసాక్షి):** తెలంగాణాలోని కాంగ్రెస్ అబద్ద పాల న వద్దని,రాబోయే తరం బీజేపీ పార్టీదే అని ఎమ్మెల్సీ అంజిరెడ్డి అన్నారు. కాంగ్రెస్ పాలన వైఫల్యాలను ప్రజల ముందుకు తీసుకెళ్లి, జహీరాబాద్ మున్సిపాలిటీలో బీజేపీ అధికారాన్ని సాధించడమే లక్ష్యంగా సోమవారం నాడు పట్టణం లోని స్వస్తిక్ హోటల్ లో బీజేపీ కీలక సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ అంజి రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు అబద్ధాల పాలన వద్దు ,అభివృద్ధి పాలనే కావాలన్నారు .జహీరాబాద్‌లో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ విజయాన్ని ఎవరూ ఆపలేరని ఆయన స్పష్టం చేశారు.అసెంబ్లీ ఎన్నికల్లో చేతకాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీ గెలుపొందిందన్నారు .కాంగ్రెస్ చేసిన 5 గ్యారంటీలు ఎప్పుడు అమలు చేస్తారని ప్రాంశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోదావరి అంజి రెడ్డి మాట్లాడుతూ రాబోయే మున్సిఫల్ ఎన్నికలు బీజేపీ శ్రేణులు కష్టపడి పనిచేసి బీజేపీ కాన్సెలర్ లను గెలిపించాలన్నారు .కేంద్రపథకాలను ,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మోడీ చేసిన అభివృద్ధిని గడప గడపకు తెలియజెప్పి ప్రజలను చైతన్య పర్చాలన్నారు .గొల్ల భాస్కర్ ,నౌబడ జగన్నాథ్ ,శ్రీనివాస్ గౌడ్ ,పట్టణ అధ్యక్షులు రమేష్ రెడ్డి బసంతాపూర్ , పూల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే అతిపెద్ద ఫిషరీస్ ఫామ్ ఏర్పాటు







- కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ గ్రీన్ ఆక్వా కల్చర్ ను ప్రోత్సహిస్తుంది
- చిత్తశుద్ధితో పనిచేస్తే గొప్ప మంచి ఫలితాలు వస్తాయి
- గూడూరులో ఫిషరీస్ యూనిట్ ను ప్రారంభించిన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, రాజీవ్ రంజన్ సింగ్

**మహేశ్వరం, జనవరి 5 (జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ గ్రీన్ ఆక్వా కల్చర్ ను మత్స్య,పాడి పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తుందన్నారు.మత్స్య,పాడి రంగాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందాన్ని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర పంచాయతీ రాజ్,పశు సంవర్ధక శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం గూడూరు గేట్ వద్ద నర్రా రవి కుమార్, ఆదిత్య ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్మార్ట్ గ్రీన్ ఆక్వా ఫిషరీస్ సెక్టార్ యూనిట్ ఫామ్ ను కేంద్ర మంత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, రాజీవ్ రంజన్ సింగ్ మాట్లాడుతూ.. భారతదేశం ఫిషరీస్ రంగంలో గ్లోబల్ మార్కెట్ ను లక్ష్యంగా చేసుకొని ముందుకు వెళు తుందన్నారు. రంగారెడ్డి జిల్లా గూడూరులో ఏర్పాటు చేసిన స్మార్ట్ గ్రీన్ ఆక్వా ఫిషరీస్ యూనిట్ దేశంలోనే అతిపెద్ద ఫిషరీస్ యూనిట్ అన్నారు. ఫిషరీస్ సెక్టార్‌లో చిత్తశుద్ధితో పనిచేస్తే గొప్ప ఫలితాలు సాధించవచ్చున్నారు. ఆక్వా కల్చర్ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానంతో చేపల పెంపకంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయన్నారు. హైదరాబాద్ పరిసర ప్రాంతంలో ఇలాంటి అత్యాధునిక సాంకేతిక నిపుణులతో ఫిష్ ఫార్మింగ్ యూనిట్ ఏర్పాటు కావడం గొప్ప విషయమన్నారు. ముఖ్యంగా కోల్డ్ వాటర్ సౌకర్యం లేని ప్రాంతంలోనూ చేపల పెంపకం చేపట్టడం అభినందనీయమన్నారు. దేశవ్యాప్తంగా 500 ఆక్వా యూనిట్ల ఏర్పాటు లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. 7500 కోట్లతో ఫిషరీస్ వెంచర్ ఫండ్‌ను ఏర్పాటు చేసేలా కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి జార్జ్ కురియన్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, పలువురు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పలు శాఖల అధికారులు, ఆక్వారంగ నిపుణులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు అన్నలా తోడుంటా

- అంధత్వాన్ని అవకాశంగా మార్చిన మహనీయుడు బ్రెయిలీ
- బ్రెయిలీ లిపి క్యాలెండర్ ఆవిష్కరణలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్





**హైదరాబాద్, జనవరి 05 (జనంసాక్షి):** దివ్యాంగులకు అన్నలతోడు ఉంటానని ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. లూయిస్ బ్రెయిలీ జయంతి సందర్భంగా రాష్ట్ర దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యాలయంలో బ్రెయిలీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ అందులకు మాత్రమే కాదు, సమాజానికే వెలుగు చూపిన మహనీయుడని పేర్కొన్నారు. అంధత్వాన్ని శాపంగా కాకుండా అవకాశంగా మార్చిన వ్యక్తి బ్రెయిలీ అని, ఆయన ఒక వ్యక్తి కాదని? ఒక ఆలోచన, ఒక ఉద్యమమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుందని మంత్రి తెలిపారు. తాను శాఖ బాధ్యతలు స్వీకరించి ఆరు నెలలు అవుతోందని, ఈ కాలంలో దివ్యాంగుల సమస్యలపై నిరంతర దృష్టి పెట్టి పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నానని చెప్పారు. తాను ఒక మంత్రి మాత్రమే కాదని, దివ్యాంగులకు అన్నలా తోడుగా నిలుస్తానని భరోసా ఇచ్చారు. ప్రస్తుతం పదవ తరగతి వరకే బ్రెయిలీ పుస్తకాలు అందుబాటులో ఉండటంతో అనేక మంది దివ్యాంగ విద్యార్థులు చదువు మధ్యలోనే మానేస్తున్నారని అన్నారు . ఈ సమస్యపై ఇప్పటికే అధికారులతో చర్చలు జరిపామని, రానున్న రోజుల్లో ఇంటర్మీడియట్‌తో పాటు డిగ్రీ స్థాయి వరకు బ్రెయిలీ పుస్తకాలు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ దిశగా త్వరలోనే జీవో జారీ చేసి, దివ్యాంగ విద్యార్థులకు పూర్తి స్థాయి విద్యా అవకాశాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. దివ్యాంగులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను తన పరిధిలో ఉన్న మేరకు వెంటనే పరిష్కరిస్తానని, తన పరిధిలో లేని అంశాలను సి. ఎం రేవంత్ రెడ్డితో చర్చించి నూటికి నూరు శాతం కృషి చేసి పరిష్కారానికి తీసుకెళ్తానని మంత్రి అన్నారు. ఉద్యోగాలు, రిజర్వేషన్లు, ఉద్యోగ భద్రత వంటి అంశాలపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని, దివ్యాంగులే గౌరవంతో జీవించే శక్తివంతమైన పౌరులని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా దివ్యాం గుల బస్సు ప్రయాణ సమస్యపై వేదికపైనుండే రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. దివ్యాంగులకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం కల్పించే అంశంపై త్వరలోనే ముఖ్య మంత్రి స్థాయిలో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకల్లో కరీంనగర్ జిల్లాకు చెందిన అంధ విద్యార్థులు ఆలపించిన పాటలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రొఫెషనల్ గాయకుల స్థాయిలో విద్యార్థులు పాటలు పాడటం అభినందనీయమని మంత్రి పేర్కొంటూ, ఇందుకు కీలకంగా కృషి చేసిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. దివ్యాంగులకు సేవ చేయడం దేవుడు ఇచ్చిన గొప్ప వరమని, ఈ సేవ ద్వారా సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని మంత్రి అన్నారు. టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్‌కు సంబంధించిన సమస్యలు, ఉద్యోగ భద్రత, క్యాడర్ స్ట్రెంత్ అంశాలపై బోర్డు మీటింగ్‌లో చర్చించి త్వరలోనే పరిష్కారం చూపుతామని తెలిపారు. దివ్యాంగుల హక్కుల కోసం పోరాడుతున్న వివిధ సంఘాలతో అధికారుల సమక్షంలో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరిస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో తొలిసారిగా బ్రెయిలీ లిపిలో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఆవిష్కరించారు. అలాగే అంధ పాఠశాల విద్యార్థులకు సంగీత పరికరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సహకార సంస్థ చైర్మన్ ముత్తినేని వీరయ్య, మహిళా, శిశు,దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, దివ్యాంగుల, వయోవృద్ధుల, ట్రాంజెండర్ల సాధికారత శాఖ డైరెక్టర్ శైలజ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో వివిధ అందుల సంఘాల ప్రతినిధులు, దివ్యాంగ అసోసియేషన్ నాయకులు, వివిధ అందుల పాఠశాల నుంచి వచ్చిన విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# బంగ్లా ఘటనలతో క్రికెట్‌కు ముడిపెట్టవద్దు

- అలా అయినే హసీనాను వెనక్కి పంపండి
- ఎంఐఎం అధినేత ఓవైసీ డిమాండ్



**హైదరాబాద్, జనవరి5 (జనంసాక్షి) :** బంగ్లాదేశ్‌లో హిందువులపై మారణకాండలు జరుగుతున్న నేపథ్యంలో బీసీసీఐ ఓ కీలక నిర్ణయం తీసుకుంది. కోల్‌కతా నైట్ రైడర్స్ టీమ్ నుంచి ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను రిలీవ్ చేయాలని దాని సహ యజమాని బాలీవుడ్ స్టార్ షారుఖ్ ఖాన్‌కు ఆదేశాలు జారీ చేసింది. బీసీసీఐ తీసుకున్న ఈ నిర్ణయాన్ని కొంతమంది రాజకీయ నాయకులు తప్పుబడుతున్నారు. కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ రాజకీయాలను, క్రీడలను కలపొద్దని హితవు పలికారు. ఇప్పుడు ఎమ్ఐఎమ్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ.. రెహ్మాన్‌కు మద్దతుగా నిలిచారు. అసదుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ.. 'పహల్గామ్ దాడి తర్వాత మనం పాకిస్థాన్‌తో ఏషియా కప్ క్రికెట్ ఆడాము. మీరు బంగ్లాదేశ్ పేసర్‌ను వెనక్కు పంపించేశారు. ఓ బంగ్లాదేశీ మహిళ ఇండియాలో నివసిస్తోంది. ఆమెను కూడా వెనక్కు పంపండి. ఎందుకు ఆమెను ఇండియాలోనే నిలిపి వేశారు? బంగ్లాదేశ్‌లో స్థిరత్వం ఇండియాకు ముఖ్యం. చైనా, పాకిస్థాన్ బంగ్లాదేశ్‌లో యాక్టీవ్‌గా ఉన్నాయి. మనం దాని గురించి కూడా బాగా ఆలోచించాలి' అని అన్నారు. కాగా, బంగ్లాదేశ్‌లో 2024 జులై, ఆగస్టు నెలల్లో జరిగిన మారణహోమానికి కారణం అప్పటి ప్రధాని షేక్ హసీనానేనంటూ ఆమెను ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్-1 దోషిగా తేల్చింది. హసీనాకు మరణ శిక్ష విధించింది. హసీనాకు మరణ శిక్ష వేయడాన్ని ఆమె కుటుంబసభ్యులు తీవ్రంగా తప్పుబట్టారు. రాజకీయ కుట్రలో భాగంగానే ఇంతకు తెగించారని మండిపడ్డారు. తన తల్లి ఇండియాలో క్షేమంగా ఉంటుందని ఆమె కుమారుడు సజీబ్ వాజెద్ జోయ్ స్పష్టం చేశాడు.

# మళ్లీ పెరిగిన బంగారం ధరలు

- వెండి కిలో మరో ఆరువేలు పెరుగుదల

**హైదరాబాద్, జనవరి 5 (జనంసాక్షి) :** గత నాలుగు, ఐదు రోజులుగా కాస్త స్థిరంగా కొనసాగుతున్న బంగారం, వెండి ధరలు సోమవారం మళ్లీ దూకుడు పెంచాయి. ఒక్కసారిగా భారీ పెరుగుదల నమోదు చేశాయి. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారం, వెండికి డిమాండ్ కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి క్షీణిస్తుండడం కూడా బంగారం, వెండి ధరల పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం పదకొండు గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 37, 400కి చేరింది. నిన్నటితో పోల్చుకుంటే 1,580 రూపాయలు పెరిగింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 25, 950కి చేరింది. నిన్నటితో పోల్చుకుంటే రూ. 1,450 పెరిగింది. ఇక, దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి రేటు రూ. 1, 37, 550కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ. 1, 26, 100కి చేరుకుంది. మరోవైపు వెండి కూడా జోరు చూపిస్తోంది. గతం రోజుతో పోల్చుకుంటే కిలోకు ఏకంగా రూ.6 వేలు పెరిగింది. హైదరాబాద్‌లో ప్రస్తుతం కిలో వెండి ధర రూ. 2.65 లక్షలకు చేరుకుంది. దేశ రాజధాని ఢిల్లీలో కిలో వెండి ధర రూ. 2.47 లక్షలకు చేరింది. బంగారం, వెండిలో లాభాల స్వీకరణ జరిగి ధరలు తగ్గొచ్చు అనే అంచనాలు వినిపించిన నేపథ్యంలో ఇలా పెరగడం చాలా మంది నిపుణులకు షాకిస్తోంది.

# కవిత వ్యాఖ్యల ఆధారంగా చర్యలు తీసుకోవాలి

- రేవంత్ రెడ్డికి బిజెపి అధ్యక్షుడి సూచన
- పార్టీ పెట్టాలనుకోవడం ఆమె వ్యక్తిగతం అని వ్యాఖ్య

**హైదరాబాద్, జనవరి5 (జనంసాక్షి) :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పార్టీ స్థాపించే అంశం ఆమె వ్యక్తిగతమని టీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లో బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు మాట్లాడుతూ.. రాజకీయ పార్టీ పెట్టే స్వేచ్ఛ అందరికీ ఉంటుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్, హరీష్‌రావు, కేటీఆర్‌పై కవిత ఆరోపణల ఆధారంగా ఎందుకు చర్యలు తీసుకోవట్లేదంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు. అందుకు సంబంధించిన ఆధారాలు ఇవ్వడానికి కవిత సిద్ధంగా ఉన్నా.. చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య అంతర్గత ఒప్పందం కుదిరిందని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్‌ను కాపాడుతోంది.. సీఎం రేవంత్‌రెడ్డేనని బీజేపీ చీఫ్ రాంచందర్ రావు ఆరోపించారు. బీఆ ర్ఎస్, బీజేపీలు రెండు ఒక్కటే అనడం ఎమ్మెల్సీ కవిత అవగాహనా లోపమని తెలిపారు. సోమవారం నాడు శాసన మండలికి కల్వకుంట్ల కవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. మండలిలో తనది ఇదే చివరి ప్రసంగమని కన్నీరు పెట్టుకున్నారు. ఒక వ్యక్తిగా బయటకు వెళ్తున్నానని.. బలమైన శక్తిగా తాను మళ్లీ చట్ట సభల్లోకి వస్తానంటూ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తన రాజకీయ భవిష్యత్‌తోపాటు తాను ఎదుర్కొన్న పరిస్థితులు, బీఆర్ఎస్ పార్టీపై కవిత హాట్ కామెంట్స్ చేశారు. తన రాజీనామాను ఆమోదించాలంటూ మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి ఈ సందర్భంగా కవిత విజ్ఞప్తి చేశారు.

# మాతృభాషే మన శ్వాస కావాలి

- అమ్మ భాషను మరచిపోవడం సరికాదు
- తెలుగు మహాసభల్లో వెంకయ్యనాయుడు




**గుంటూరు, జనవరి 5 (జనంసాక్షి) :** తెలుగు భాష సజీవంగా ఉంచేందుకు ఎంతో మంది కృషి చేశారని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు కొనియాడారు. మనమంతా తెలుగువారమై ఉండికూడా తెలుగు మాట్లాడక పోవడం సరికాదన్నారు. తెలుగు అమ్మ భాషని అన్నారు. గుంటూరులో మూడో తెలుగు మహాసభల్లో ఆయన పాల్గొన్నారు. గొప్పవారంతా తమ మాతృభాషలో చదువుకొనే ఉన్నత స్థానాలకు చేరుకున్నారని వెంకయ్యనాయుడు తెలిపారు. రామాయణ కాలంలోనూ తెలుగు భాష ఉందని ఇటీవల కొన్ని ఆధారాలను గుర్తించారని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. 'నన్నయ్య, తిక్కన్న, వేమన, కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, గిడుగు రామ్మూర్తి, ఉన్నవ లక్ష్మీనారాయణ, సురవరం ప్రతాపరెడ్డి, ఎన్టీ రామారావు, రామోజీరావు.. ఇలా చాలా మంది మహనీయులు తెలుగు భాష ఉన్నతి కోసం శ్రమించారు. తెలుగువారు అయ్యుండి తెలుగు మాట్లాడకపోతే ఏదో లోపం ఉన్నట్లే లెక్క. అమ్మ అంటే అంతరాళం నుంచి వస్తుంది. అదే మమ్మీ అంటే నోటి నుంచి మాత్రమే వస్తుంది. మాతృభూమిని, మాతృదేశాన్ని, మాతృమూర్తిని మరచినవారు పరిపూర్ణ మానవుడు కాదు. ఈతరంలో తెలుగు భాష నేర్చుకోవాల్సిన అవసరం లేదని తల్లిదండ్రులు భావిస్తున్నారు. గుడి, బడి, అమ్మ ఒడిలో మాతృభాషనే మాట్లాడాలన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ కూడా మాతృభాషలోనే చదువుకున్నారు. మాతృభాషను మరిచిపోతే శ్వాస పోయినట్టే. తెలుగు భాషను కాపాడుకోవాలంటే తెలుగులో మాట్లాడితే చాలు. తెలుగు భాషాభిమానులు, కవులు, రచయితలు, కళాకారులు చేసిన త్యాగాన్ని గుర్తించాలి. ఇతర దేశాల్లో సాంకేతిక విద్య, ఇతర విద్యా కోర్సులు వారి మాతృభాషలోనే ఉంటున్నాయి. మన దేశంలోనూ ప్రధాని మోదీ మాతృభాషలోనే సాంకేతిక కోర్సులు అందుబాటులోకి తీసుకురానున్నారు. స్థానిక ప్రభుత్వాలు కూడా మాతృభాషలోనే ఉత్తర్వులు ఇవ్వాలి. తెలుగు రాష్ట్రాల్లో పరిపాలనా భాషగా తెలుగు అమలు చేయాలి. న్యాయస్థానాల్లో తెలుగు భాషను అమలు చేస్తే చాలా బాగుంటుందని వెంకయ్య నాయుడు తెలిపారు.

# వ్యక్తిగా వెళుతున్నా.. శక్తిగా తిరిగి వస్తా

- బిఆర్ఎస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం లేదు
- ప్రశ్నిస్తే..కారణం లేకుండా బయటకు పంపారు
- హరీష్ రావు అవినీతికి అంతు లేదు
- సిద్దిపేట తదితర కలెక్టరేట్లు ఒక్క వానకే కూలాయి
- కింది నాయకులు దురాగతాలను పట్టించుకోని కెసిఆర్
- ఇదే నాచివరి ప్రసంగం అంటూ మండలిలో భావోద్వేగంతో కన్నీరు
- కొత్త రాజకీయ వేదిక రాబోతోందంటూ పార్టీపై కవిత వెల్లడి



**హైదరాబాద్, జనవరి5 (జనంసాక్షి) :** బిఆర్ఎస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్‌పై కక్షతో బిజెపి నన్ను జైలులో పెట్టించిందని ఆరోపించారు. శాసనమండలిలో ఇదే తన చివరి ప్రసంగం అంటూ మాట్లాడిన ఎమ్మెల్సీ కవిత.. సంచలన కామెంట్స్ చేశారు. ఒక వ్యక్తిగా బయటకు వెళ్తున్నానని.. బలమైన శక్తిగా మళ్లీ చట్ట సభల్లోకి వస్తానంటూ కవిత శపథం చేశారు. తన రాజీనామాను ఆమోదించాలంటూ మండలి ఛైర్మన్‌కు కవిత విజ్ఞప్తి చేశారు. సెప్టెంబర్ 3న ఛైర్మన్ ఫార్మాట్‌లో రాజీనామా చేశానని తెలిపారు. సోమవారం నాడు తెలంగాణ శాసనమండలి సమావేశాలకు కవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ఆమె.. ఇదే తన చివరి ప్రసంగం అంటూ కన్నీరు పెట్టుకున్నారు. ఇదే సమయంలో తన రాజకీయ భవిష్యత్‌పై, తాను ఎదుర్కొన్న పరిస్థితులపై, బీఆర్ఎస్ పార్టీపై హాట్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ పార్టీపై ఊహించని రీతిలో విరుచుకుపడ్డారు. తన కింద నాయకులు చేస్తోన్న దురాగతాలను కేసీఆర్ గమనించడం లేదన్నారు. టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్‌గా మార్చటాన్ని తాను అంగీకరించ లేదన్నారు. తెలంగాణలో ఏం సాధించిందని.. బీఆర్ఎస్ జాతీయ రాజకీయాలకు వెళ్లిందంటూ తీవ్ర వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు. బీజేపీ తనను జైలుకు పంపితే.. బీఆర్ఎస్ నాయకులు తనకు అండగా నిలవలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒంటరిగా మూడేళ్లు ఈడీతో తాను పోరాటం చేశానన్నారు. పార్టీ అధినేత కేసీఆర్‌ను విమర్శిస్తే పెద్ద నాయకులు ఎందుకు మాట్లాడటం లేదంటూ కవిత సూటిగా ప్రశ్నించారు. కనీసం సంజాయిషీ కూడా అడగకుండా తనను సస్పెండ్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.. 'నా ఇద్దరి కొడుకుల మీద ఒట్టు వేసి చెప్తోన్న.. బీఆర్ఎస్‌తో నాది ఆస్తుల పంచాయితీ కాదు.. ఆత్మగౌరవ పంచాయితీ' అని కవిత స్పష్టం చేశారు. 'ప్రశ్నిస్తే.. బీఆర్ఎస్ పార్టీలోని కొందరు నాపై కక్ష కట్టారు. బీఆర్ఎస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం లేదు. పదవుల కోసం బీఆర్ఎస్ పార్టీలోకి పోలేదు. పార్టీలో.. ప్రభుత్వంలో అవినీతిని ప్రశ్నించాను. సిద్దిపేట, సిరిసిల్లలో కట్టిన కలెక్టరేట్లు ఒక్క వర్షానికే మునిగిపోయాయి. ఉద్యమకారులకు ఆర్థికసాయం చేద్దామంటే నా మాట వినలేదు. ఇసుక దందాల కోసమే నేరెళ్ళ దురాగతం జరిగింది. తెలంగాణ వచ్చాక కూడా బోధన్ షుగర్ ఫ్యాక్టరీ తెరవకపోవటం అవమానకరం. సొంత సంస్థ జాగృతి ద్వారా తెలంగాణ ఉద్యమంలో పనిచేసి గుర్తింపు సంపాదించుకున్నాను. బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్‌లో విలీనం కావాల్సిన పరిస్థితి ఉంది. ఉద్యమకారులు మాటలు కేసీఆర్‌కు చేరనివ్వటం లేదు. నిజామాబాద్ ఎంపీ టికెట్ కోసం బీఆర్ఎస్‌ను అడుక్కోలేదు.

ఉద్యమంలో పార్టీలకు అతీతంగా కష్టపడ్డాను. తెలంగాణ జాగృతి సంస్థతో రాజకీయాల్లోకి వచ్చాను. బతుకమ్మ పండుగను ముందుకు తీసుకెళ్ళాను. నీళ్ళ విషంలో గత పాలకులు చేస్తోన్న తప్పునే.. ప్రస్తుత పాలకులు చేస్తున్నారు.' అంటూ సంచలన కామెంట్స్ చేశారు కవిత. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడిన తర్వాత 2014లో జాగృతి ఆధ్వర్యంలో బతుకమ్మ నిర్వహించామని.. ఆ తర్వాత నుంచి తనపై ఆంక్షలు మొదలయ్యాయని ఎమ్మెల్సీ కవితఅన్నారు. వ్యక్తి స్వేచ్ఛను ఎలా హరిస్తారనే బాధ, ఆవేదనతో ఈ మాటలు చెబుతున్నట్లు తెలిపారు. శాసన మండలిలో ఆమె మాట్లాడుతూ భావోద్వేగానికి గురై కంటతడి పెట్టుకున్నారు. పార్టీ, ప్రభుత్వంలో జరిగిన అవినీతిని ప్రశ్నించా. అమరువీరుల స్తూపం మొదలు కలెక్టరేట్ల వరకు అన్ని నిర్మాణాల్లోనూ అవినీతి జరిగింది. ఒక్క వర్షానికే సిద్దిపేటలో కలెక్టరేట్ కొట్టుకుపోయింది. తెలంగాణ ఉద్యమకారులకు పింఛను ఇవ్వాలని పార్టీలో కోరాను. అమరవీరులను బీఆర్ఎస్ ఎప్పుడూ గుర్తించలేదు. నీళ్లు, నిధులు, నియామకాలనూ పట్టించుకోలేదు. బోధన్ షుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలని ఎన్నోసార్లు అడిగాను. ఆ పరిశ్రమ తెరిపించలేకపోవడం నాకు అవమానకరం. కేసీఆర్‌ను అడిగే ధైర్యం నాకే ఉందని ఎన్నో విషయాలు అడిగా. కాళేశ్వరం విషయంలో ఆయనపై వచ్చిన ఆరోపణలపై పార్టీలో ఉన్న ఒక్క పెద్ద నాయకుడు కూడా మాట్లాడలేదు. అందుకే ప్రెస్‌మీట్ పెట్టి బలంగా మాట్లాడాను. అవినీతిపరుల పేరు చెప్పాను'అని కవిత అన్నారు. ఈ క్రమంలో కవిత కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో కొత్త రాజకీయ వేదిక రాబోతోందని చెప్పారు. రాజకీయ పార్టీగా తెలంగాణ జాగృతి మారుతుందని ఆమె ప్రకటించారు. 'ఉద్యమ ద్రోహులకు బీఆర్ఎస్ రాజకీయ పునరావాస కేంద్రంగా మారింది. రాష్ట్రంలో ఓ కొత్త రాజకీయ వేదిక రాబోతోంది. విద్యార్థులు, నిరుద్యోగులు, అన్నివర్గాల కోసం పనిచేస్తా. అవమానభారంతో పుట్టింటి నుంచి అన్ని బంధనాలు తెంచుకుని మీకోసం వస్తున్నా.. ఆశీర్వదించండి. తెలంగాణ జాగృతి.. రాజకీయ పార్టీగా మారుతుంది. వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తాం. కచ్చితంగా గొప్ప రాజకీయ శక్తిగా ఎదుగుతా. వ్యక్తిగా సభ నుంచి వెళ్తున్నా.. రాజకీయ శక్తిగా తిరిగివస్తా' అని కవిత వ్యాఖ్యానించారు.

# పెరూ షామన్ల జ్యోతిష్యం నిజమయ్యిందా!

- వెనెజువెలా దాడి గురించి ముందే చెప్పిన షామన్లు
- ఇప్పుడు సర్వత్రా ఇదే అంశంపై చర్చ




**పెరూ, జనవరి 5 (జనంసాక్షి) :** వెనెజువెలాపై అమెరికా మెరుపు దాడులు, ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురోని అదుపులోకి తీసుకున్న అంశం ప్రపంచాన్ని షేక్ చేస్తోంది. రాత్రికి రాత్రే జరిగిన ఈ పరిణామంతో యావత్ ప్రపంచం షాక్ అయ్యింది. అయితే, ఈ ఆపరేషన్ గురించి ముందుగానే చెప్పారు పెరూలోని షామన్లు. అవును, ప్రపంచాన్ని షాక్‌కు గురి చేసిన ఈ అంశాన్ని ఘటనకు కొన్ని రోజుల ముందే చెప్పారు. కానీ, ప్రపంచమే పెద్దగా పట్టించుకోలేదు. ఇప్పుడు అది నిజమవడంతో షామన్ల ప్రిడిక్షన్‌పై పెద్ద చర్చ నడుస్తోంది.డిసెంబర్ 29వ తేదీన షామన్ల బృందం పెరూ రాజధాని లిమాలోని సముద్రం ఒడ్డున ఒక వార్షిక ధార్మిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు రాబోయే సంవత్సరానికి సంబంధించి జోష్యం(ప్రిడిక్షన్) చెబుతారు. సాంప్రదాయ ఆండియన్ పోంచోలు, శిరస్త్రాణాలు ధరించి.. అంతర్జాతీయ సంబంధాల గమనం, కొనసాగుతున్న సంఘర్షణలు, ప్రపంచ దేశాల నాయకుల విధిని అంచనా వేస్తుంటారు. ఈ క్రమంలోనే.. వెనెజువెలా నాయకుడు మదురో భవిష్యత్‌ను కూడా షామన్లు చెప్పారు. మదురోను పదవి నుంచి తొలగిస్తారని.. ఆయనను తొలగించడంలో ట్రంప్ కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. 'అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. మదురోను పదవి నుంచి తొలగిస్తాడని ముందే గ్రహించాము. ఆయనను వెళ్లిపోవాలని.. పదవీ విరమణ చేయాలని కోరాము. వచ్చే ఏడాది ఇది జరుగుతుందని ముందే ఊహించాము.' అని షామన్ అణా మారియా సిమియన్ తెలిపారు. అయితే, వారి అంచనా పాక్షికంగానే నిజమైంది. వాస్తవానికి వారు మదురో పతనాన్ని మాత్రమే ఊహించారట. ట్రంప్ ఆయన్ను పదవి నుంచి తొలగించినప్పటికీ.. మదురో వారికి చిక్కకుండా పారిపోతాడని భావించారట. కానీ, మదురోను యూఎస్ భద్రతా బలగాలు బందీగా తీసుకున్నాయి. 'నికోలస్ మదురో పతనాన్ని మేము చూస్తాము. వెనెజువెలా నుంచి ఆయన పారిపోతారు. అమెరికాకు పట్టుబడరు.' అని షామన్ జువాన్ డి డియోస్ గార్సియా డిసెంబర్ 29న ప్రకటించారు. కానీ.. మదురోను, ఆయన భార్యను యూఎస్ భద్రతా బలగాలు అదుపులోకి తీసుకున్నాయి. శనివారం నాడు వెనెజువెలా రాజధాని కారకాస్‌లోని సైనిక స్థావరంపై దాడి చేసిన అమెరికన్ భద్రతా బలగాలు.. అక్కడ ఉన్న మదురో ఆయన భార్య సిలియా ఫ్లోర్స్‌ని అదుపులోకి తీసుకున్నారు. ఈ దంపతులిద్దరిపై నార్కో టెర్రరిజం కుట్రలో పాల్గొన్నారనే అభియోగాలు మోపింది ట్రంప్ ప్రభుత్వం. అయితే, యూఎస్ చర్య యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ చర్యను పలు దేశాలు సమర్థిస్తుండగా.. మరికొన్ని దేశాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. సామ్రాజ్యవాద చర్యగా అభివర్ణిస్తున్నాయి. యూఎస్-వెనెజువెలా ఇష్యూనే కాదు.. ఉక్రెయిన్-రష్యా వార్ గురించి కూడా షామన్లు ప్రిడిక్షన్ చెప్పారు. ఉక్రెయిన్-రష్యా యుద్ధం కూడా ముగిసిపోతుందన్నారు. ఇరు దేశాలు శాంతి జెండాను ఎగురవేస్తాయని షామన్ గార్సియా చెప్పారు. షామన్లు ప్రిడిక్షన్ ప్రతి ఏటా డిసెంబర్ చివరిలో నిర్వహిస్తారు. షామన్లు చెప్పే వార్షిక ప్రిడిక్షన్స్‌లో కొన్ని నిజమవడం, మరికొన్ని కాకుండా ఉన్నాయి. వాస్తవానికి 2023లోనే ఉక్రెయిన్-రష్యా యుద్ధం ముగిసిపోతుందని షామన్లు అంచనా వేశారు. కానీ, అది జరగలేదు. మానహ హక్కుల ఉల్లంఘనకు జైలు శిక్షణ అనుభవించిన పెరివియన్ మాజీ అధ్యక్షుడు ఆల్బర్టో ఫుజిమోరి 12 నెలల్లోపు చనిపోతారని షామన్లు అంచనా వేశారు. వారి అంచనా నిజమైంది. ఫుజిమోరి సెప్టెంబర్ 2024లో 86 సంవత్సరాల వయసులో చనిపోయారు. ఇవేకాదు.. భూకంపాలు, వాతావరణ దృగ్విషయాలు వంటి ప్రకృతి వైపరిత్యాలను కూడా షామన్లు ఊహించి చెబుతుంటారు. మొత్తానికి వెనెజువెలా అధ్యక్షుడి విషయంలో వారు చెప్పింది నిజమవడంతో.. షామన్ల ప్రిడిక్షన్‌పై చర్చ మొదలైంది.

# చెన్నైలో అర్జున్ శర్మను అరెస్ట్ చేసిన పోలీసులు

- అమెరికాలో హైదరాబాద్ యువతి గోడిశాల నిఖిత హత్య కేసులో చర్య



**హైదరాబాద్, జనవరి 5 (జనంసాక్షి) :** అమెరికాలో హైదరాబాద్ యువతి గోడిశాల నిఖిత హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో అనుమానితుడిగా ఉన్న ఆమె మాజీ బాయ్‌ఫ్రెండ్ అర్జున్ శర్మను ఇంటర్‌పోల్ పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే అతడిపై అమెరికా పోలీసులు అరెస్టు వారెంట్ జారీ చేసిన సంగతి తెలిసిందే.ఈ క్రమంలో నిఘా అధికారుల నుంచి అందిన కచ్చితమైన సమాచారంతో ఇంటర్‌పోల్ పోలీసులు తమిళనాడులో అనుమానితుడిని అరెస్ట్ చేశారు. అతడిని అమెరికాకు అప్పగించేందుకు అధికారిక పక్రియ ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. నిఖిత మృతి వార్త తెలియగానే ఆమె తండ్రి ఆనంద్ కన్నీరుమున్నీరయ్యారు. తన కుమార్తె మృతదేహాన్ని స్వదేశానికి తీసుకొచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాయం చేయాలని అభ్యర్థించారు. ఇక, మీడియాలో వస్తున్నట్లుగా అనుమానితుడు అర్జున్ శర్మ.. తన కుమార్తె మాజీ బాయ్‌ఫ్రెండ్ కాదని తెలిపారు. అతడు చాలా మంది నుంచి అప్పులు తీసుకున్నట్లు చెప్పారు. 27 ఏళ్ల నిఖిత మేరీల్యాండ్‌లో అనుమానాస్పద రీతిలో మృతిచెందిన సంగతి తెలిసిందే. డిసెంబరు 31 నుంచి కన్పించకుండా పోయిన ఆమె మృతదేహాన్ని జనవరి 3న అర్జున్ శర్మ అపార్ట్‌మెంట్‌లో గుర్తించారు. ఆమె శరీరంపై కత్తిపోట్లు ఉన్నట్లు అమెరికా పోలీసులు తెలిపారు. అర్జున్ శర్మనే ఆమెను హత్య చేసి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే, నిఖిత అదృశ్యంపై జనవరి 2న అర్జున్ స్వయంగా పోలీసులకు ఫిర్యాదు చేయడం గమనార్హం. అదే రోజున అతడు భారత్‌కు తిరిగి వచ్చినట్లు అమెరికా పోలీసులు గుర్తించారు. అతడిపై అరెస్ట్ వారెంట్ జారీ చేశారు. అర్జున్ శర్మ ఆచూకీ కోసం యూఎస్ ఫెడరల్ ఏజెన్సీలు భారత అధికారులతో సంప్రదింపులు జరిపాయి.

# నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ వద్ద సులభ్ కాంప్లెక్స్

**హైదరాబాద్, జనవరి 5 (జనంసాక్షి) :** హైదరాబాదు నాంపల్లి ఎగ్జిబిషన్ మెహబూబియా గేట్ వద్ద ఉద్యాన సంచాలకులు షేక్ యాస్మిన్ భాష, డీలక్స్ సులబ్ కాంప్లెక్స్‌ని ప్రారంభించారు. దీనిని సిఎస్ఆర్ పథకం ద్వారా 36 లక్షల నిధులతో ఆరేసి ఫౌండేషన్ లిమిటెడ్, హర్యానా మరియు ఉద్యానవన శాఖ వారు నిర్మించారు. దీనిని పురుషులు, మహిళలు, వికలాంగులందరూ కూడా వినియోగించు కొని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ ఐ.రామలక్ష్మి, జాయింట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ సంగీత లక్ష్మి, అదే విధంగా డిప్యూటీ డైరెక్టర్ హేమలత తదితరులు పాల్గొన్నారు.

# దేవుడినీ వదలకపోవడం దారుణం

### శబరిమల బంగారం మాయం కేసులో సుప్రీం వ్యాఖ్య

**న్యూఢిల్లీ, జనవరి 5 (జనంసాక్షి) :** శబరిమల బంగారం తాపడాల కేసులో సోమవారం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దేవుడినీ వదిలిపెట్టలేదంటూ ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డు మాజీ సభ్యుడు శంకర్‌దాస్ పిటిషన్‌ను కొట్టివేసింది. కనీసం దేవుడు, ఆలయం జోలికివెళ్లకుండా ఉండాల్సిందని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ కేసులో శంకర్‌దాస్ కూడా బాధ్యులేనని పేర్కొంది. ప్రముఖ శబరిమల ఆలయంలో బంగారం అదృశ్యం వ్యవహారంపై దర్యాప్తు జరుగుతోంది. 2019లో బంగారం పూత పూసిన రాగి రేకులను ఎలక్ట్రో ప్లేటింగ్ కోసం స్మార్ట్ క్రియేషన్స్ సంస్థకు అప్పగించారని కేరళ హైకోర్టుకు సిట్ వెల్లడించింది. ఆ ప్లేట్ల మొత్తం బరువు 42.100 కేజీలు కాగా ఎలక్ట్రోప్లేట్రింగ్ పక్రియ పూర్తయిన తర్వాత వాటిపై ఉండే బంగారంలో కొంత అదృశ్యమైంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు ఉన్నికృష్ణన్ పొట్టి దానిని ప్రైవేటుగా మళ్లించాడని ఆరోపించింది. ఎలక్ట్రోప్లేట్రింగ్ అనంతరం ఉన్నికృష్ణన్ తనకు 474.90 గ్రాముల బంగారం ఇచ్చాడని గోవర్ధన్ అనే మరో నిందితుడు తెలియజేసి ఆమేరకు సిట్‌కు ఇప్పటికే బంగారం అప్పగించాడు. ఈ కేసు విచారణలో భాగంగా గతంలో బోర్డు మాజీ సభ్యుడు శంకర్‌దాస్‌పై కేరళ హైకోర్టు తీవ్రవ్యాఖ్యలు చేసింది. నేరపూరిత కుట్ర ఆరోపణల నుంచి తప్పించుకోలేరని మండిపడింది. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల్లో తనకు వ్యతిరేకంగా ఉన్న తీవ్ర వ్యాఖ్యలను తొలగించాలని కోరుతూ తాజాగా అతడు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. అయితే న్యాయస్థానం ఆ పిటిషన్‌ను తోసిపుచ్చింది. ఇక ఈ కేసులో దర్యాప్తు పూర్తిచేయడానికి సిట్‌కు కేరళ హైకోర్టు మరో ఆరువారాల గడువు ఇచ్చింది. జనవరి 19న ప్రత్యేక దర్యాప్తు బృందం మధ్యంతర నివేదికను న్యాయస్థానానికి సమర్పించనుంది.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370